వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN



వరుసగా ఐదో ఏడాది రెండో విడతగా ఒక్కొక్కరికి రూ. 4,000 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 53.53 లక్షల మంది రైతన్నలకు రూ. 2,204.77 కోట్ల రైతుభరోసా సాయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నేడు బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN



ఇప్పుడు అందిస్తున్న రూ. 2,204.77 కోట్లతో కలిపి ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ రైతుభరోసా -PM KISAN సాయం మాత్రమే రూ. 33,209.81 కోట్లు..



విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 278, పేజీలు : 10+4 వెల : 6.50



## వ్యవసాయం దండగ అనే గత పరిస్థితులను సమూలంగా మార్చి

## వ్యవసాయాన్ని పండుగ చేసి రైతన్నలకు అడుగడుగునా వెన్నుదన్నుగా నిలుస్తూ ...

### ఇప్పటికే వరుసగా ఐదో ఏడాది.. ఈ ఏడాదికి రెండో విడతగా ..

# వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతన్నలతో పాటు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, కౌలు రైతులు, RoFR (అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా రూ. **13,500** రైతు భరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే..



వరుసగా ఐదో ఏడాది రెండో విడతగా ఒక్కొక్కరికి రూ. 4,000 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా **53.53** లక్షల మంది రైతన్నలకు రూ. **2,204.77** కోట్ల రైతు భరోసా -PM KISAN సాయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నేడు బటన్ నొక్కి నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..

నేడు అందిస్తున్న రూ. 4,000 సాయంతో కలిపి జగనన్న ప్రభుత్వం కేవలం ఒక్క రైతు భరోసా -PM KISAN పథకం ద్వారా మాత్రమే ఇప్పటి వరకు ఒక్కో రైతన్నకు అందించిన మొత్తం సాయం రూ. **65,500**

ఇప్పుడు అందిస్తున్న రూ. 2,204.77 కోట్లతో కలిపి ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ రైతుభరోసా-PM KISAN సాయం మాత్రమే రూ. **33,209.81** కోట్లు..

### ఏటా 3 విడతల్లో రూ. 13,500..

ఖరీఫ్ పంట వేసే ముందు మే నెలలో రూ. 7,500,

అక్టోబర్/నవంబర్ నెల ముగిసేలోపే ఖరీఫ్ పంట కోత సమయం, రబీ అవసరాల కోసం రూ. 4,000,

పంట ఇంటికి వచ్చే సమయాన, జనవరి/ఫిబ్రవరి నెలలో రూ. 2,000..

వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నంబర్ **155251** ను సంప్రదించండి

### చెప్పిన దాని కన్నా ముందుగా.. మాట ఇచ్చిన దానికన్నా మిన్నగా రైతన్నలకు సాయం..

మ్యానిఫెస్టోలో చెప్పింది - ఏటా రూ. 12,500 X 4సం॥ = రూ. 50,000

జగనన్న ప్రభుత్వం ఇస్తున్నది - ఏటా రూ. 13,500 X 5సం॥ = రూ. 67,500

మ్యానిఫెస్టోలో చెప్పినదానికన్నా రైతన్నకు అదనంగా అందిస్తున్న మొత్తం రూ.17,500

### ఇది జగనన్న ప్రభుత్వం, ఈ 53 నెలల్లో రైతన్నలకు అందించిన సాయం..

| పథకం | రైతుల సంఖ్య (లక్షల్లో) | ఆర్థిక సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 53.53 | 33,210 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.48 | 7,802 |
| ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం | 22.85 | 1,977 |
| ధాన్యం కొనుగోలు (నేటి వరకు) | 32.78 | 58,855 |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 6.19 | 7,751 |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు | | 960 |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 43,066 |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845 |
| పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుకు.. | | 1,700 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,250 |
| శనగ రైతులకు బోనస్ | | 300 |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 5.66 | 2,639 |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.37 | 172 |
| వైఎస్సార్ యంత్ర సేవా పథకం | | 1,052 |
| విత్తన సబ్సిడీ | 70.88 | 1,209 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలతో సహా ) | 73.88 | 1,835 |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384 |
| మొత్తం సాయం | | 1,75,007 కోట్లు |

| మన ప్రభుత్వం | గత ప్రభుత్వం |
|---|---|
| • రైతు భరోసా: ఏటా 3 విడతల్లో "రైతు భరోసా -PM KISAN" ద్వారా రూ.13,500 పెట్టుబడి సాయం.. ఈ నాలుగున్నరేళ్లలో 53,52,905 మంది రైతన్నలకు అందించిన రైతు భరోసా -PM KISAN సాయం రూ. 33,210 కోట్లు.. | • లేదు.. రైతన్నకు సకాలంలో సాయం అందించాలన్న ఆలోచనే లేదు.. రూ. 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని 2014లో మాటిచ్చి దిగిపోయే నాటికి 15 వేల కోట్లు మాత్రమే విదిలించిన వైనం.. |
| • రైతు భరోసా కేంద్రాలు : విత్తనం నుండి పంట అమ్మకం వరకు రైతన్నకు అన్ని సేవలు గడప వద్దనే అందించే వన్ స్టాప్ సెంటర్లుగా 10,778 ఆర్బీకేలు.. | • లేవు.. గ్రామ స్థాయిలో రైతులకు కనీస సేవలు అందుబాటులో లేని దుస్థితి.. ఏది కావాలన్నా మండల కేంద్రాల్లో చాంతాడంత క్యూల్లో రోజుల తరబడి నిరీక్షణ.. |
| • ఉచిత పంటల బీమా: రైతులపై భారం లేకుండా పూర్తి ప్రీమియం బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని బీమా రక్షణ.. ఒక సీజన్ పరిహారం మరుసటి ఏడాది అదే సీజన్ రాక ముందే.. | • బీమా క్లెయిమ్‌లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో, ఎంతమందికొస్తాయో కూడా తెలియని దుస్థితి..! ప్రీమియం సైతం రైతులే చెల్లించాల్సిన పరిస్థితి.. |
| • పంట నష్ట పరిహారం: ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా వేసి ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం.. | • అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు ఆఫీసులు, మధ్య దళారుల చుట్టూ తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. లంచాలు, వివక్ష.. |
| • సున్నా వడ్డీ పంట రుణాలు: ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకుని ఏడాది లోపు తిరిగి చెల్లించిన రైతన్నలకు పూర్తి వడ్డీ రాయితీ.. | • రైతులకు రూ.1180 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టి సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన దుస్థితి.. |
| • వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్.. సరఫరాలో నాణ్యత పెంచేందుకు రూ. 1700 కోట్లతో ఫీడర్లు, సబ్ స్టేషన్ల ఆధునీకరణ.. | • వేళాపాళా లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా.. పగటి పూట సంగతి దేవుడెరుగు, 24 గంటల్లో ఏరోజూ 9 గంటలు ఇచ్చిన పరిస్థితి లేదు.. నాణ్యత లోపం కారణంగా మీటర్లు కాలిపోయిన దయనీయ స్థితి.. ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తూ రూ. 8,845 కోట్లు బకాయి పెట్టిన పరిస్థితి.. |
| • ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ: యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే.. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు రూ. 452 కోట్లతో కలిపి ఇప్పటికే రూ. 3,250 కోట్ల చెల్లింపు.. | • ఎన్నికలకు 2 నెలల ముందు వరకు సబ్సిడీయే లేదు.. ఆ తర్వాత కూడా రూ. 2 లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి.. |
| • అమూల్ తో ఒప్పందం: పాడి రైతులకు మేలు చేస్తూ అమూల్ తో ఒప్పందం ద్వారా రైతన్నలకు ప్రతి లీటరుపై రూ. 10 నుండి రూ. 22 వరకు అదనపు ఆదాయం.. పశువులకు కూడా అంబులెన్స్ సేవలు, బీమా.. మహిళా పాడి రైతు సంఘాల బలోపేతం.. | • పాడి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు.. తమ వర్గానికి చెందిన ప్రైవేట్ డెయిరీలకు మాత్రమే మేలు కలిగేలా చర్యలు.. పశువులకు అంబులెన్స్ వ్యవస్థ, ఉచిత బీమా లేవు.. |

**శ్రీ. కాకాణి గోవర్ధన్ రెడ్డి,** వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా సాయాన్ని 07 నవంబర్, 2023 ఉదయం 10 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

07-11Pg2exHMNWJQE:Layout 1 6/11/23 6:53 AM Page 1





కొత్త ప్రధాన సమాచారకమిషనర్ హీరాలాల్ సమారియా ప్రమాణం సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ

# 'పుష్ప'ల ఆటకట్టు

≫గాడు సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సూళ్లూరుపేట సిఐ మధుబాబు, తడ, సూళ్లూరుపేట ఎస్ఐలు జెపి శ్రీనివాసరెడ్డి, బ్రహ్మనాయుడు, సిబ్బందితో వెళ్లి ఈ అక్రమ రవాణాపై దాడులు జరిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు చేశారు. సోమవారం తమిళనాడు వైపు వేగంగా వెళుతున్న వాహనాలను గమనించి పోలీసులు అప్రమత్తమైఉన్నతాధి కారులు చెప్పారు. తిరుపతి నుంచి తమిళనాడు వైపు ఈ వాహనాలు రావడాన్ని గమనించి ఇది అక్రమ రవాణా చేస్తున్న వాహనాలుగా ఈ వేగాన్ని బట్టి అనుమానించి పోలీసులు వెంబడించారు. చివరికి తడ, చెన్నై మధ్యలో రాష్ట్ర సరిహద్దుల్లోని వన్నంగాడు వద్ద రెండు వాహనాలను పట్టుకు న్నారు. మొత్తంలో 4 కోట్ల 31 లక్షల 7,200 విలువైన 275 ఎర్రచందనం దుంగలు, ముక్కలు, పొడి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 18 లక్షల రూపాయలు విలువైన రెండు కార్లు, 3,200 నగదు, ఆరు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ 4 కోట్ల 49 లక్ష 7వేల 200 రూపాయలుగా తేల్చారు.

**పట్టుబడిన వారంతా తమిళనాడు వారే**

ఎర్రచందనం కేసులో పట్టుబడిన వారంతా తమిళ నాడు రాష్ట్రానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఎర్ర చందనం సేకరించి తమిళనాడు రాష్ట్రంలోని పెద్ద స్మగ్లర్ల గోడౌన్లను భద్రపరిచి, అనంతరం అట్టపెట్టెల్లో ప్యాకింగ్ చేసి దుంగలను పసుపు పొడి రవాణా ముసుగులో ఎవరికీ అనుమానం కలగ కుండా పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి తరలిస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఈ ముఠా వెనుక ఉన్న బడా స్మగ్లర్ల కోసం గాలింపు చేపడుతు న్నామని, తిరుపతి పరిసర ప్రాంతాల్లో వీరికి సహాయ సహకారాలు అందిస్తున్న వారిని కూడా గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేకమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు.


పట్టుబడిన వారిలో తమిళనాడులోని చెన్నై వెళ్ళ వరకు చెందిన మురుగన్ అలియాస్ మురుగా నంద్, చెన్నై పల్లవరకు చెందిన హేమంత్‌కుమార్ అలియాస్ రాజా, చెన్నై మనిపాక్కం చెందిన రవి, చెన్నై పోళవరకు చెందిన విమల్, అదే ప్రాంతానికి చెందిన సురేందర్ ఉన్నారు. వీరిలో చెన్నైకి పాత కేసులు, ముఖ్యంగా ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు ఉన్నాయని, మురుగన్ జైలుశిక్ష అనుభవించి గత జూన్‌లోనే విడుదలయ్యారని తెలిపారు. వీరిపై ఉన్న మరిన్ని కేసుల విషయాలు కూడా శోధిస్తున్నట్టు చెప్పారు. నాయుడుపేట డీఎస్పీ, సూళ్లూరు పేట సర్కిల్ పరిధిలోని సిఐ, ఎస్ఐలతో పాటు సిబ్బంది ఎఎస్ఐ రాఘవయ్య, హెచ్‌సిలు శీనయ్య, సురేష్, పిసిలు సుహేల్‌బాబు, శివకుమార్, శంకర్, వెంకటేశ్వర్లు, నాగార్జున, ఎ.వెంకటేశ్వర్లు, చంద్ర శేఖర్, హోంగార్డులు శీను, చంద్రశేఖర్, చంద్రలను జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు ఎస్పీ కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి 'సంక్షేమం'

≫ ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన, కాపు నేస్తం ,గోరుముద్ద,30లక్షల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్ వాడీలు, ఆస్పత్రుల్లోను 'నాడు,నేడు' ఏ ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నదే తమ సంకల్పం అన్నారు. బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విడివిడిగా కమిషన్లు ఏర్పాటు, మాల, మాదిగ, రెల్లికులాలకు విడి.విడిగా కార్పొ రేషన్లు ఏర్పాటు చేసామన్నారు.రైటిలు ఎడ్యుకేషన్ మాత్రమే కాదు, రైతు ఇంగ్లీషు ఎడ్యుకేషన్ కోరు కుంటున్నామన్నారు.రాష్ట్ర స్థాయిలో పరిపాలనా వికేంద్రీకరణ చేపడతామంటూ మూడు రాజధానుల విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్యారంగంలో కృత్రిమ మేధస్సుకు ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు.పాలనా సంస్కర ణలు తెచ్చామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ఇంటి వద్దకే తెచ్చామన్నారు. వైద్య,విద్య,అంతర్గాల వ్యవస్థల నూతనమైన అడుగులు వ్యవధిలో ఉండేవిధంగా పల్లెల్లో అందు బాటులోకి తీసుకొని వచ్చామన్నారు. పోరాడేసేల్లో అనేక మార్పులు తెచ్చామన్నారు.ప్రతి నెల ఒకటో తేదిన ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు తీసుకుని వచ్చామన్నారు. తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన,ఆర్థిక స్వాలంబన,సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు.తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మనపాలన సాగిందన్నారు.పాక్షులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా మన్నారు. పాకలు,వాటి అమలు మధ్య తేడాను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు.రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు.మన రైతులు వారి రెక్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నారన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారు మంచి భవి ష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపా లని కోరుకున్నారన్నారు. నామినేటెడ్ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు కేటాయిం చామన్నారు. సమానత్వం అనే పదాన్ని పుస్తకాలకే పరిమితం చేయకూడ దన్నారు.రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. కులం, మతం,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. వైద్యరంగంలోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రూ.ఐదు లక్షల వరకు ఆదాయం వున్న అంద రికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు. నిత్యావసర వస్తువులు సెప్టెంబరునుంచి పోర్టిఫైడ్ బియ్యం రాష్ట్ర మంతటా డోర్‌డెలివరీ చేస్తామన్నారు.మనం మంచి చేసామన్నారు.ఇంకా మంచిచేస్తామని, అందుకు అండగానిలవాలని ప్రజలను కోరుతున్నా మన్నారు.

# ప్రజలందరికి ఉచిత వైద్యం

≫ ఇవ్వాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.ఇప్పటి వరకు 8.7లక్షల మందికి కంటిపరీక్షలు చేసారన్నారు.వారిలో 5.22 లక్షల మందికి కంటి అద్దాలు ఇస్తున్నామన్నారు.73వేలమంది ఐవోఎల్ కంటి శస్త్ర చికిత్సలుచేస్తున్నామన్నారు.9,969 మంది లెప్రసీ అనుమానస్పద కేసులున్నాయన్నారు.వారికి వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి,తగిన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.442మందికి టీబీ ఉన్నట్లు గుర్తించామన్నారరు.1239మంది పిల్లలు 4-డి సమస్యతో బాధపడుతున్నారన్నారు.తిరుఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు,బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా,మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.ముఖ్యంగా శిశువులు,బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు,మహిళలు,గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని సీఎం జగన్ ఆదేశించారు..అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి,వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.



మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం సింగ్రౌలి జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన చిత్రం

# నేడు సిఎం జగన్ పుట్టపర్తి రాక

## రైతన్నలకు రైతుభరోసా పంపిణీ

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి రానున్నారు. ఈ యేడాది రెండవ విడత రైతుభరోసా, పిఎం కిసాన్‌మొత్తాలను సిఎం బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నేరుగా జమచేయను న్నారు. ఉదయం 09:30 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో బయలుదేరి 10:15 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయానికి చేరుకోనున్నారు. 10:25 గంటలకు ప్రజల వినతులు స్వీకరించి 10:40కి సభాప్రాంగణానికి చేరుకోనున్నారు. 11:20 నుండి 12:05 వరకు ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. తదనంతరం రాష్ట్రంలోని 52.57 లక్షలమంది రైతులకు సంబం ధించి 3,942.95 కోట్ల రూపాయల రైతుభరోసా కిసాన్ మెగా చెక్‌ను పంపిణీ చేయడం జరుగు తుంది. తరువాత విమానాశ్రయ ప్రాంగణంలో స్థానిక లీడర్లతోకొద్దిసేపు ముచ్చటించనున్నారు. మధ్యాహ్నం 01:00 గంటకు శ్రీసత్యసాయి విమానాశ్రయానికి బయలుదేరి 1:45కి గన్నవరం విమానాశ్రయం చేరుకోనున్నారు.

సిఎం సభకు భారీ జనసమీకరణకై స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది వాహనాల్లో సభకు తరలించేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నారు. సిఎం రాక సందర్భంగా పుట్టపర్తిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

# బస్సు బీభత్సం

≫ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.బాధితులను ఆదుకోవాలని ఆదేశించారు.ఈ ప్రమాద ఘటనపట్ల సిఎం జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియోను ప్రకటించారు. సంఘటనపై విచారణకు ఆదేశిం చారు, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు ఘటన పట్ల విచారణ వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబానికి ఆర్టీసీ తరపున రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటిం చారు. సోమవారం ఉదయం సమయంలో విజయవాడ ఆటోనగర్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు గుంటూరు వెళ్ళాల్సి వుంది.ఈ బస్సు అక్కడి నుంచి ప్రధాన బస్‌స్టేషన్‌లోని నిర్దేశిత ప్లాట్ ఫామ్‌కు రావాల్సి వుంది.ఆ క్రమంలో బస్సు డ్రైవర్ రివర్స్ గేర్‌కుబదులు ఫస్ట్‌గేర్ వేయడంతో ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు అదుపు తప్పి 11,12 ప్లాట్‌ఫామ్‌ల మధ్యకు దూసుకుని వచ్చింది. దీంతో అక్కడి దిమ్మెలు విరిగి ఫెన్సింగ్,కుర్చీలు ధ్వంసం అయ్యాయి.బస్సు బుకింగ్ పాయింట్‌ను ఢీకొట్టి ఆగింది.ఈ ఘటనలో వీరాలకు చెందిన కుమారి (50)అనే మహిళా ప్రయాణికురాలు, ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న బుకింగ్ క్లార్క్ వీరయ్య అక్కడిక్కడే మరణించారు.కుమారి కోడలు(22), ఆమె కుమారుడు అయాన్(18) తీవ్రంగా గాయ పడ్డారు. వారి పరిస్థితి ఆందోళన కరంగా ఉండటం వెంటనే విజయవాడ జిజివాచ్ తరలించారు. చికిత్స అందుతుండగానే అయాన్ మరణించాడు ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమల రావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడి యాతో ఆయన మాట్లాడుతూ బస్సులో ప్రమాద సమయానికి 24 మంది ప్రయాణికులు న్నారని ,బస్సు గుంటూరు బయలుదేరే సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. ఈ ఘటనపై 24గంటల్లో పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యు లపై చర్యలు తీసుకుంటామన్నారు.15 ఏళ్ల దాటిన 232 బస్సులు తొలిగించామన్నారు. ప్రమాదానికి గురైన బస్సు కండీషన్‌లో ఉందన్నారు. డ్రైవర్‌కు 62 ఏళ్ల అని తెలిపారు,.ఆయన అనారోగ్యంతో సెలవుపై వెళ్లి,ఆరోగ్యం చక్కబడిన తరువాత డ్యూటీకి వచ్చారన్నారు.

# సిఐడి పిటిషన్

≫ఆస్తులు అటాచ్‌మెంట్‌కు అనుమతి కోరుతూ ఎసిబి కోర్టులో ఎపి సిఐడి పిటిషన్ దాఖలు చేసింది.

చంద్రబాబు సన్నిహితులకు చెందిన 7 ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతి కోరుతూ ఎసిబి కోర్టులో పిటిషన్ వేసిన సీఐడీ ఇప్పటికే సంబంధిత అనుమతిని కోరుతూ రాష్ట్ర హోంశాఖ లేఖను రాసింది.ఇందుకు హోంశాఖ ఉత్తర్వులు మంజూరు చేసింది.సీఐడీ అటాచ్‌మెంట్ పిటిషన్‌ను విచారణకు తీసుకున్న ఏసీబీ కోర్టు దీనిపై నిర్ణయాన్ని ప్రకటిం చలేదు. ఎసీబీ కోర్టు అనుమతిస్తే అటాచ్‌మెంట్ ప్రక్రియను చేపట్టే దిశలో సీఐడీ అడుగులు వేస్తోంది.

# రాష్ట్రంలో సామాజిక విప్లవం

≫ అన్నారు. గజదొంగ చంద్రబాబు, పవన్ కల్యాణ్, బిజెపి జతగట్టినా 2019 ఎన్నికల్లో ఓ సువర్ణ అధ్యాయం లిఖించబడేలా రాష్ట్ర ప్రజలు వైఎస్సార్సీ తీర్పునివ్వడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఆదరించడం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు మరింత మేలు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభివృద్ధిని విస్మరించి ఆ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే టిడిపి ఉపయోగించుకుందని అన్నారు. టిడిపి హయాంలో ఏ వర్గం కూడా అభివృద్ధి చెందలేదని, కేవలం సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే దోచిపెట్టారని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరుఅందించే బృహత్కర కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు పరిహారం ఇవ్వడంతో పాటు సొరంగం ద్వారా నల్లమల సాగర్‌కు నీరు సరఫరా చేయడం జరిగే బృహత్కర ప్రక్రియ డిసెంబర్‌లో జరగనుందన్నారు. వెనుకబడిన మార్కాపురం డివిజన్‌లో మెరుగైన వైద్య సేవలు అందిం చాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారన్నారు. కిడ్నీ వ్యాధిని నియంత్రించేందుకు ఆ మెడికల్ కాలేజీలో ఏర్పాటు కానున్న నెఫ్రాలజి విభాగాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు ప్రారంభం కానున్నాయన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా వైఎస్సార్సీ సన్నాహాలు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలుతో ఓ అభినయ అంబేద్కర్‌గా, ఓ జ్యోతిరావుపూలేగా చరిత్రపుటలో జగన్ నిలిచిపోతారన్నారు. గత టిడిపి హయాంలో ఏ వర్గానికి కూడా మేలు జరగలేదని, జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి వర్గం సంతోషంగా జీవనంసాగిస్తుందన్నారు. ఇంగ్లీష్ మీడియం అమలు, అమ్మ ఒడి, విద్యా దీవెన, గోరు ముద్ద, వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేశారన్నారు. మాజీమంత్రి కొలుసు పార్థసారది మాట్లాడుతూ బీసీ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన 75ఏళ్ల తరువాత ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభివృద్ధి ఒక సామాజిక విప్లవంగా సాగుతుందన్నారు. జనాభా నిష్పత్తిన గతంలో న్యాయం జరగలేదని, కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలోనే అది సాధ్యమైందన్నారు. ప్రతి పేదవానికి చదువు, వైద్యం అందించడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు.

మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. అర్హత కలిగిన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను అందిస్తూ ఇంటి వద్దకే పాలన తీసుకురావడం జరుగుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారని, ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి త్వరలోనే ఆ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేయనున్నారని అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో రూ.1700 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మార్కాపురంలో మెడికల్ కాలేజీ, పొదిలి పెద్ద చెరువు రిజార్వాయర్ నిర్మాణం వంటి కార్యక్రమాలు సహకారం ఓ చారిత్రాత్మకం అన్నారు. మార్కాపురం పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో చేపట్టిన సాగర్ మంచినీరు అందించడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన పైపు లైను నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.22కోట్లు మంజూరు చేశారని, ఆనిధులతో పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా ప్రతి పౌరుడి సమస్యను జవాబుదారి తనంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఆదరించి గెలిపించాలనిఅన్నారు. అంతకముందు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయ సాయిరెడ్డి, వైఎస్సార్ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైపీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షంషీర్ అలిబేగ్, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిలంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైసీపీ నాయకులు మురారి వెంకటేశ్వర్లు, ఉత్తమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వివిధ కార్పొరేషన్ల డైరక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజర య్యారు. అంతక ముందు ప్రముఖులందరిని ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 338285
2nd Prize Rs.7000/- 48746
3rd Prize Rs.3500/-
01677 06872 33677 63697 63761
67712 74730 76331 81934 93070
4th Prize Rs.200/-
1902 2268 2675 4430 5461 5822 6430
6432 6682 8282
5th Prize Rs.100/-
1121 2530 2829 3348 6283 7537 7560
7612 8843 9574
6th Prize Rs.50/-
0091 1856 3115 4595 6160 7927 9033
0246 1931 3217 4906 6178 8145 9084
0293 2034 3236 4918 6410 8359 9439
0301 2109 3314 5003 6557 8434 9480
0374 2121 3632 5129 6622 8644 9487
0600 2126 3640 5169 6805 8648 9704
0847 2157 3781 5211 6820 8704 9802
0867 2167 3841 5342 7026 8713 9838
0917 2188 3941 5673 7252 8718 9960
0953 2373 4110 5692 7272 8809 9978
1394 2598 4271 5707 7388 8900
1477 2758 4401 5879 7399 8955
1640 2789 4425 5934 7458 9014
1647 2945 4498 6023 7467 9015
1839 3091 4574 6042 7775 9029

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 198150
2nd Prize Rs.7000/- 74318
3rd Prize Rs.3500/-
04515 16653 24239 25849 36377
37082 54196 74561 80515 93133
4th Prize Rs.200/-
2516 2661 2991 3455 3982 4191 5708
8285 9646 9819
5th Prize Rs.100/-
0987 1367 1791 2579 2672 3686 4049
5208 5842 7627
6th Prize Rs.50/-
0107 0913 1969 3438 5523 6787 8815
0149 0916 2062 3457 5525 6935 8921
0247 0923 2249 3621 5668 7117 9014
0265 1001 2605 3746 5707 7417 9096
0318 1027 2656 4291 5749 7588 9158
0337 1202 2664 4311 5855 7657 9305
0465 1414 2756 4326 5862 7765 9340
0560 1478 2757 4405 6166 7767 9383
0697 1492 2888 4474 6184 7897 9677
0704 1663 2935 4686 6317 8025 9890
0782 1670 3040 4706 6323 8053
0787 1723 3063 4842 6347 8356
0821 1749 3145 5086 6524 8415
0827 1845 3196 5285 6667 8597
0829 1906 3379 5426 6778 8799

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 423832
2nd Prize Rs.7000/- 71881
3rd Prize Rs.3500/-
03345 18382 21439 45331 53581
62083 66878 80241 88648 96278
4th Prize Rs.200/-
0133 2493 3149 3590 6666 6814 7516
8983 9373 9767
5th Prize Rs.100/-
0514 1140 1361 2738 2822 3078 5043
8319 9367 9857
6th Prize Rs.50/-
0059 1438 2927 4246 5008 6626 8298
0098 1592 3066 4296 5041 6751 8574
0309 1862 3143 4343 5128 6932 8632
0491 1910 3244 4381 5211 6955 8718
0553 2123 3303 4483 5230 7183 8814
0605 2232 3423 4579 5350 7186 8832
0617 2245 3463 4596 5461 7232 8888
0708 2258 3514 4708 5502 7285 8946
0748 2272 3628 4767 5823 7386 8994
0831 2321 3773 4820 5908 7608 9224
0881 2371 3946 4830 6063 7647
0961 2437 4036 4858 6214 7676
1190 2473 4146 4865 6383 7775
1207 2812 4188 4907 6460 8240
1352 2925 4234 4947 6561 8263

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 561793
2nd Prize Rs.7000/- 75823
3rd Prize Rs.3500/-
05304 14301 35562 36551 54985
63905 65056 82130 88691 96279
4th Prize Rs.200/-
0957 2755 3223 3779 4011 4884 5744
7609 7961 8598
5th Prize Rs.100/-
0455 1774 1963 2922 3101 3159 6482
8274 9187 9425
6th Prize Rs.50/-
0488 1657 3212 5723 6916 8059 9385
0583 1789 3473 5966 6936 8069 9486
0637 1840 3539 6002 7077 8145 9545
0639 1899 3593 6006 7137 8224 9637
0738 2084 3732 6053 7192 8234 9741
0768 2121 4164 6131 7210 8393 9839
0887 2185 4216 6217 7240 8628 9883
0991 2229 4735 6245 7343 8995 9889
1149 2246 4758 6423 7370 9134 9927
1153 2321 4774 6483 7465 9168 9959
1166 2416 4928 6669 7525 9182
1167 2906 5075 6704 7636 9191
1481 3052 5222 6748 7718 9238
1488 3071 5459 6761 7846 9255
1494 3198 5546 6897 7927 9314

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 929500
2nd Prize Rs.7000/- 29427
3rd Prize Rs.3500/-
01235 11818 17794 35250 40525
55739 66647 76277 97475 98624
4th Prize Rs.200/-
0076 0182 1121 1855 3380 4401 5587
5657 6029 9323
5th Prize Rs.100/-
0843 0962 1596 1665 3876 4823 5003
5583 5745 6284
6th Prize Rs.50/-
0050 1594 2981 4002 5645 7117 8740
0342 1690 3047 4213 5656 7356 8849
0364 1743 3056 4234 5869 7414 8861
0374 1820 3062 4322 5883 7559 9260
0491 1847 3074 4538 6153 7972 9347
0572 1848 3309 4544 6294 8088 9393
0645 1957 3340 4556 6314 8101 9613
0740 2118 3383 4583 6385 8172 9627
0964 2148 3601 4588 6405 8245 9631
0986 2355 3670 4927 6502 8247 9911
1085 2461 3680 5095 6548 8314
1095 2535 3822 5206 6731 8444
1125 2642 3847 5280 6772 8519
1241 2792 3906 5392 7044 8703
1413 2937 3966 5515 7084 8716

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 836433
2nd Prize Rs.7000/- 06447
3rd Prize Rs.3500/-
23274 27298 40421 47972 49901
51314 52169 71230 86527 89977
4th Prize Rs.200/-
0773 0858 1053 2506 3963 4000 5519
5607 7091 8176
5th Prize Rs.100/-
0216 1197 1201 1839 2623 3000 4399
5337 7031 7626
6th Prize Rs.50/-
0125 1153 2625 4093 5905 7368 8742
0134 1180 2708 4473 5947 7369 8758
0159 1322 2769 4475 6077 7371 8866
0241 1512 2806 4891 6136 7534 8887
0256 1635 2844 4919 6360 7541 9120
0345 1668 3170 5099 6423 7615 9480
0364 1705 3387 5119 6434 7647 9512
0454 1956 3401 5294 6449 8016 9516
0477 1995 3475 5410 6776 8025 9815
0554 2093 3488 5425 6900 8026 9879
0628 2499 3589 5504 6999 8208
0900 2502 3701 5586 7155 8259
0931 2581 3716 5744 7178 8315
0972 2602 4028 5869 7197 8414
1022 2610 4064 5900 7219 8517

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 232977
2nd Prize Rs.7000/- 05069
3rd Prize Rs.3500/-
12412 19974 34208 44600 48904
56779 81126 83917 85602 94255
4th Prize Rs.200/-
0577 5062 5641 7752 8104 8350 8409
9065 9472 9894
5th Prize Rs.100/-
0836 1196 4054 4437 5179 5224 7007
7071 8700 8839
6th Prize Rs.50/-
0000 1438 3109 4141 5739 7416 8964
0063 1465 3327 4188 5845 7542 9002
0113 1671 3430 4202 5902 7682 9102
0169 1749 3449 4462 5961 7806 9434
0342 1873 3461 4525 5962 7863 9509
0361 1884 3544 4534 6122 7923 9529
0364 2093 3572 4634 6176 7951 9645
0419 2115 3693 4668 6297 7953 9666
0438 2146 3727 4821 6434 8000 9775
0514 2171 3730 4905 6445 8048 9919
0777 2391 3798 5319 6518 8136
1000 2593 3822 5465 7072 8378
1034 2836 3971 5477 7136 8472
1134 2887 4026 5478 7193 8476
1339 2970 4077 5536 7322 8881

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 893210
2nd Prize Rs.7000/- 22192
3rd Prize Rs.3500/-
02412 16642 23610 25140 54720
61507 64358 91661 95829 96337
4th Prize Rs.200/-
0516 1027 4079 4190 4637 4973 5645
6636 9587 9886
5th Prize Rs.100/-
1607 1748 3731 4308 5058 5255 6248
7806 9279 9353
6th Prize Rs.50/-
0081 1226 3282 4820 6257 7238 9139
0199 1298 3401 4851 6285 7516 9209
0204 1521 3487 4876 6290 7757 9226
0222 1573 3624 4949 6415 7939 9228
0280 1633 3691 4966 6566 8008 9284
0334 1643 4084 5099 6727 8114 9386
0410 1725 4208 5312 6737 8262 9451
0495 1934 4246 5389 6757 8356 9457
0688 2153 4441 5396 6824 8431 9815
0723 2159 4461 5523 6902 8433 9927
0744 2565 4522 5670 6944 8476
0773 2786 4605 6035 6950 8527
0814 2789 4651 6045 6955 8597
0906 2893 4807 6085 6963 8715
0930 3165 4810 6202 7127 8765

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 765444
2nd Prize Rs.7000/- 33888
3rd Prize Rs.3500/-
17627 36135 52470 54305 55562
59366 66157 76363 82520 91672
4th Prize Rs.200/-
0148 0650 1299 1577 5032 5087 6812
7966 8155 9958
5th Prize Rs.100/-
1726 2034 2626 2757 4920 5121 6223
8218 8785 9099
6th Prize Rs.50/-
0066 1290 2903 4518 6292 7223 8721
0067 1437 3015 4586 6385 7250 8803
0217 1501 3028 4588 6442 7264 8873
0330 1816 3175 4870 6470 7270 8954
0332 1877 3638 5240 6498 7343 9046
0340 1991 3786 5266 6591 7347 9303
0362 1996 3810 5304 6612 7424 9489
0476 2415 3866 5447 6642 7477 9558
0576 2457 4009 5549 6737 7817 9894
0616 2477 4155 5580 6805 7984 9966
0666 2499 4217 6012 6925 8117
0743 2636 4232 6052 7085 8354
0904 2672 4307 6107 7118 8413
1143 2692 4446 6120 7131 8670
1150 2805 4465 6200 7212 8696

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 785971
2nd Prize Rs.7000/- 57523
3rd Prize Rs.3500/-
09426 10102 10269 12185 25952
70215 79564 82956 92825 94323
4th Prize Rs.200/-
0190 1099 1287 2004 2266 3981 5884
6293 9177 9871
5th Prize Rs.100/-
0415 0809 4424 5870 6955 7547 8643
8662 8922 9042
6th Prize Rs.50/-
0082 1569 2939 4132 6021 7068 8566
0137 1599 2945 4145 6166 7098 8583
0150 1868 3097 4554 6255 7171 9270
0165 1876 3162 4584 6291 7210 9366
0322 1980 3201 4595 6331 7222 9680
0348 1998 3479 4672 6396 7428 9689
0407 2183 3493 4693 6401 7624 9746
0449 2502 3576 4946 6439 7773 9758
0508 2552 3707 5079 6544 7807 9886
0630 2645 3719 5119 6576 7928 9931
0740 2661 3803 5216 6599 7943
0932 2693 3892 5222 6899 8119
1076 2729 3911 5656 6913 8375
1257 2798 4045 5917 6960 8489
1547 2937 4058 5972 7003 8508

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 672918
2nd Prize Rs.7000/- 83622
3rd Prize Rs.3500/-
15521 26415 37319 37775 48491
59591 61245 61936 72692 94106
4th Prize Rs.200/-
2228 2988 3849 4078 7006 7061 7924
8139 9586 9725
5th Prize Rs.100/-
0238 2165 2194 4868 4877 5489 6651
6859 7382 7733
6th Prize Rs.50/-
0159 1174 2766 4596 5450 7100 9226
0341 1321 2782 4657 5602 7154 9242
0495 1327 3085 4781 5650 7301 9302
0509 1355 3177 4883 5858 7416 9326
0571 1577 3356 4906 5923 7541 9363
0626 1681 3448 4971 6033 7592 9612
0709 1782 3545 5000 6446 8018 9634
0871 1923 3756 5028 6512 8091 9749
0908 1955 3808 5033 6530 8370 9773
0950 2132 3825 5063 6544 8444 9848
0959 2335 4185 5164 6608 8554
1092 2365 4271 5220 6868 8730
1112 2459 4278 5231 6899 8811
1138 2538 4307 5360 6924 8840
1167 2574 4524 5380 7016 9060

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 214948
2nd Prize Rs.7000/- 58251
3rd Prize Rs.3500/-
14233 25595 36112 47932 58935
69435 69964 71439 82455 93633
4th Prize Rs.200/-
0543 0973 1364 3013 3039 6033 6419
7510 8449 8516
5th Prize Rs.100/-
0081 0582 1467 3925 4879 5473 6147
6968 7329 8058
6th Prize Rs.50/-
0544 2004 3661 4673 5772 7154 9337
0570 2220 3675 4735 5815 7170 9438
0709 2414 3723 4748 5877 7285 9448
0738 2436 3806 4766 6129 7489 9514
0793 2725 4002 4771 6363 7813 9641
0930 2803 4065 4877 6392 8017 9684
0986 2877 4224 5030 6410 8141 9703
1256 3049 4270 5209 6524 8152 9705
1291 3091 4280 5250 6694 8427 9802
1346 3318 4297 5274 6703 8504 9839
1669 3375 4418 5399 6834 8535
1719 3481 4510 5445 6944 8558
1779 3511 4512 5662 7017 8917
1855 3630 4525 5671 7085 8924
1909 3653 4626 5699 7101 8983

## వారం - వర్జ్యం

తేది : 07-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి పూర్తి, మఖ సా.4.23
వ.రా.1.22-3.10, దు.ఉ.8.25-9.11
2) రా.10.35-11.26
శుభసమయం ఉ.7.30-8.10
స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ప్రభుత్వపరమైన పనులు సానుకూల పడతాయి. మీ ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**వృషభం :** ఆర్థిక మార్గాలు మెరుగ్గా ఉంటాయి. రాజకీయపరమైన చర్చలు సాగిస్తారు. క్రయవిక్రయాలు.

**మిథునం :** గతంలో ఆత్మీయులతో ఏర్పడినటువంటి తగాదాలు నేడు సమసిపోతాయి.

**కర్కాటకం :** విలువైన ఆస్తుల పత్రాల భద్రతా విషయమై విశేషమైన జాగ్రత్తలు పాటించాలి.

**సింహం :** ఉన్నత స్థానంలోని వారు మీ నుండి సలహాలను స్వీకరిస్తారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**కన్య :** వ్యాపారస్తులకు అనుకూలం. ఆర్థిక విషయ వ్యవహారాలలో తగు జాగ్రత్తలు అవసరం.

**తుల :** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉపకరించే సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం :** రహస్య సంప్రదింపులు జరుపుతారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిచ్చి లాభపడతారు.

**ధనుస్సు :** చాలా వరకు మీ అంచనాలకు అనుగుణంగానే నేడు కాలం గడుస్తుంది. ధనలాభం.

**మకరం :** మీ మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకోగలుగుతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**కుంభం :** ఉల్లాసభరితంగా కాలం గడుపుతారు. కారణంలేని చికాకులు చోటు చేసుకుంటాయి.

**మీనం :** వాహనం కొనుగోలు చేసే సూచనలు గోచరిస్తున్నాయి. ఆత్మీయ వర్గానికి సహాయపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

మానుల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
7-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 278, పేజీలు : 16 వెల : 6.50

నేపాల్, ఢిల్లీలో మళ్లీ భూప్రకంపనలు 5లో

బిల్లులపై గవర్నర్లు చర్యలు తీసుకోవాలి : సుప్రీం

# ఇంటింటికి 'సంక్షేమం'

## ● సంక్షేమ పథకాలు అందలేదనే వారిని గుర్తించి ప్రయోజనం కలిగించాలి ● ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలు వివరించాలి ● 9 నుంచి 'వై ఏపి నీడ్స్ జగన్' కార్యక్రమం ● అధికారులతో సమీక్ష జరిపిన సిఎం జగన్



**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి విప్లవాత్మక మార్పు గురించి ప్రజలకు వివరించాలని ఏపీ సీఎం జగన్ ఆదేశించారు. సంక్షేమ పథకాలు అందని వాళ్ల విషయంలో వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నెల 9 నుంచి ప్రారంభంకాబోయే" వై ఏపీ నీడ్స్ జగన్"పై అధికారులతో సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షను సిఎం జగన్ నిర్వహించారు. సమీక్షలో ఆయన కీలకంగామాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మేలు గురించి ప్రధానంగా ప్రచారం చేయాలని అధికారుల్ని సిఎం జగన్ ఆదేశించారు. సిఎం జగన్ మాట్లాడుతూ గ్రామాల వారిగా ఎంత డిబిటి ఇచ్చాం. ఎంత మందికి ఏ విధంగా లబ్ది జరిగింది తెలియాలన్నారు. గ్రామాల వారిగా ఏయే పథకాలు ద్వారా లబ్దిపొందారో వివరించాలన్నారు. ఆర్థిక ప్రగతిలో గతంలో ఎలాఉండేవాళ్లం, ఇప్పుడు ఎలా ఉన్నామో అనే అంశాలపై ప్రజలకు తెలియ జేయాలన్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రజలకు జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. మనం తెలిసినంతలో ప్రతి కుటుంబానికి ఉపయోగపడ్డా మన్నారు. మనల్ని ద్వేషించిన వారికి ప్రయోజనం కలిగించామన్నారు. మన తీరు నచ్చితే వారే ప్రేమి స్తారని భావించామన్నారు. పేదలందరికి ఏ సామా జిక వర్గంలో ఉన్నారనే అంశాన్ని పక్కనపెట్టి సహాయం అందించామన్నారు. 18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు. దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు, ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని, నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. కేవలం 21 రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూ టర్లును ఏర్పాటు చేసామన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు. దిశ యాప్‌పై 1.35కోట్ల మంది అక్కచెల్లెమ్మలు డౌన్‌లోడ్ చేసుకున్నారు, లక్షకుపైగా కేసులు ఈ యాప్ ద్వారా పరిష్కారం అయ్యాయన్నారు. విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీయింబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా, పింఛనుకానుక, సున్నా వడ్డీ, లానేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ≫2



సోమవారం విజయవాడ ప్రధాన బస్‌స్టేషన్‌లో జరిగిన ప్రమాద దృశ్యం

# బస్సు బీభత్సం

## విజయవాడ ప్రధాన బస్‌స్టేషన్‌లో ప్లాట్‌ఫాంపైకి దూసుకొచ్చిన బస్సు

### ముగ్గురు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం

### గవర్నర్, సిఎం దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 లక్షలు ప్రకటించిన ఆర్టీసీ

**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పండిట్ నెహ్రూబస్‌స్టేషన్‌లో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. 12వ ప్లాట్‌ఫాంపై నిరీక్షిస్తున్న ప్రయాణికులపైకి బస్సు వేగంగా దూసుకుని వెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడిక్కడ మృతిచెందారు, మరొకరు ఆస్పత్రిలో మరణించారు. వారిలో ఆర్టీసీ బుకింగ్ క్లర్క్, ఓమహిళ, ఆరునెలల బాబు మృతి చెందారు. వీరుకాక మరోమహిళకి తీవ్ర గాయాల య్యాయి. ఈఘటనపై గవర్నర్ నజీర్ ≫2

# ప్రజలందరికి ఉచిత వైద్యం

## జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లకు మంచి ఆదరణ

## ఇంటి ముంగిటకే వైద్య సేవలు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యతని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారు తమ జేబుల్లోంచి వైద్యం కోసం ఒక్క పైసాకూడా ఖర్చు పెట్టకూడదన్నారు. వైద్యం ప్రజలకు ఉచితంగానే అందాలన్నారు. ఈ కీలకాంశాన్ని గుర్తించినందునే ప్రజల ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందిస్తున్నా మన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కింద నిర్వహిస్తున్న ఆరోగ్యశిబిరాలు అసాధారణమైనవన్నారు. రోగులకు జబ్బు నయం అయ్యే వరకు పూర్తి స్థాయిలో చేయూతను ఇవ్వడమే ఈ కార్యక్రమ కీలక ఉద్దేశమన్నారు.

సోమవారం సిఎం జగన్ తన కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి వైద్యాధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో ఇప్పటి దాకా మంచి పురోగతిని సాధించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష అత్యంత ముఖ్యమైన అంశంగా మనం భావిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నవారికి, క్యాన్సర్ ఇతర సంక్లిష్ట వ్యాధులున్న వారిని గుర్తించి వారికి అపరిమిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన గ్రామ/అర్బన్ వార్డు సచివాలయాల దగ్గర నిర్వహిస్తున్న ఆరోగ్యశిబిరాలు దాదాపుగా చివరి దశకు వచ్చాయన్నారు. 10,032 గ్రామ సచివాలయాల్లో ఇంచుమించు 98శాతం, వార్డు సచివాలయాల్లో 77శాతం శిబిరాల నిర్వహణ పూర్తయిందన్నారు. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లుకు చేయూతనివ్వడం చాలా ముఖ్యమన్నారు. ఇవి సాధారణ వైద్య శిబిరాలు కావన్నారు. శిబిరాల నిర్వహణ పూర్తయ్యాక అసలు పని మొదలవుతుందన్నారు. శిబిరాల్లో గుర్తించిన రోగులకు పూర్తి స్థాయిలో చేయూతను ఇవ్వడం అనేదే అత్యంత ముఖ్యమైందన్నారు.

ఒక కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వాళ్లకు పూర్తిగా నయం అయ్యేంత వరకు చేదోడుగా నిలవడమే, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అడుగుగా ప్రతి ఇంటికివెళ్లి జల్లెడ పడుతూ, అందరికి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆ రోగులను ఆరోగ్య శిబిరాలకు తీసుకుని రావడం, పరీక్షలు నిర్వహించడం, అక్కడ మందులు ఇవ్వడం జరుగుతొందన్నారు. అర్బన్ ఏరియాల్లో 91శాతం, గ్రామీణ ప్రాంతాల్ల 94శాతం స్క్రినింగ్ పూర్తయిందన్నారు. 1.44 కోట్లు కుటుంబాల్లోని వారికి ఇప్పటికే స్క్రీనింగ్ పూర్తి చేసారన్నారు. 6.4 కోట్ల ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు. ఇప్పుడు మనం జగనన్న సురక్ష కార్యక్రమం చివరి దశలో ఉన్నామన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఒక యాప్‌ను మనం వాడుతున్నామన్నారు. క్యాంపులకు వచ్చే ప్రతి ఒక్కరి వివరాలు తీసుకుంటున్నామన్నారు. వారి ఆరోగ్య పరిస్థితులను యాప్ ద్వారా నమోదు చేస్తున్నామన్నారు.

ఈ సమాచారం ఆధారంగా తదుపరి చికిత్సలు ఎక్కడ చేయించాలనే దానిపై మన దగ్గర డేటా ఉందన్నారు. జగనన్న సురక్ష క్యాంపుల్లో నవంబర్ 5 కల్లా 85 వేల మంది పేషెంట్లును తదుపరి చికిత్సల కోసం నెట:వర్క్ ఆస్పత్రి/ టీచింగ్ ఆస్పత్రులకుఉ మ్యాప్ చేయాలన్నారు. ఆ తరువాత విలేజ్ క్లినిక్‌కు, ఫ్యామిలీ డాక్టర్‌కు, గ్రామ సచివాలయంలోని వైద్య, ఆరోగ్య సిబ్బందితో అనుసంధానం చేయించాలన్నారు. వారి ద్వారా వీరికి నయం అయ్యేంత వరకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 13,850 కేసులను ఇప్పటి వరకు చేయూతను ఇచ్చి వారిని తదుపరి చికిత్సల కోసం ఆస్పత్రులకు పంపించడం జరిగిందన్నారు. మిగిలిన వారిని కూడా ఆస్పత్రులకు పంపించి వారికి మంచి చికిత్స అందించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారికి కావాల్సిన మందులు ఇచ్చి, వారిని నయం అయ్యేంత వరకు కుడా తగిన విధంగా చేయూతను ≫2



సోమవారం మార్కాపురంలో సామాజిక సాధికారత బస్సు యాత్ర సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున. చిత్రంలో మంత్రి ఆదిమూలపు తదితరులు

## ప్రతి పేదవాని ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

### 31 లక్షల పేదలకు నివేశన స్థలాల పంపిణి

### సామాజిక సాధికారత బస్సు యాత్రలో మంత్రి మేరుగ నాగార్జున

# రాష్ట్రంలో సామాజిక విప్లవం

**ఒంగోలు, నవంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సామాజిక విప్లవానికి తెరతీశారని రాష్ట్ర మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. సామాజిక సాధికారిత బస్సు యాత్రలో భాగంగా మార్కాపురం పట్టణంలోని గడియారస్తంభం వద్ద ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచన, జ్యోతిరావుపూలే స్పూర్తితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఓ చారిత్రాత్మక విప్లవానికి నాంది పలికారని అన్నారు. టిడిపిహయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు జరిగా యని, ఎస్సీ, బీసీ వర్గాలను చంద్రబాబు అవహేళన చేసి వారి సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు.

ప్రజాసంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ లన్నింటిని నెరవేర్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా రాజ్యాంగ హక్కులు కల్పిస్తూ సమాజంలో వెనుకబడిన కులాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని అన్నారు. పైసా అవినీతి లేకుండా సంక్షేమ పథకా లను పేదలకు అందిస్తూ వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేయడం ద్వారా అంబేద్కర్ కోరుకున్న వ్యవస్థ సాఫల్యమైందన్నారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. టిడిపి హయాంలో 600లకు పైగా హామీలను ఇచ్చిన చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారని ≫2



బస్సుయాత్ర బహిరంగ సభకు హాజరైన అశేష జనసందోహం

## దీపావళి సెలవు 13న

**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో దీపావళి పండుగ సెలవును 13గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. గతంలో ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితా ప్రకారం ఈ నెల 12వ తేది ఆదివారం అధికారికంగా దీపావళికి సెలవుగా ప్రకటించారు. ఈ క్రమంలో సాధారణ సెలవులు, ఆప్షనల్ సెలవుల జాబితాలో ఉద్యోగుల విజ్ఞప్తిని అనుసరించి సంప్రదాయక తిధులు ఇతరంశాలను పరిగణనలోకి తీసుకుని దీపావళి సెలవును 13న అధికారికంగా నిర్ణయించారు. గతంలో ప్రకటించిన సెలవుల క్యాలెండర్‌ను అనుసరించి 13వ తేది ఆప్షనల్ హాలీడే కాగా, ఇప్పుడు సాధారణ సెలవుగా నిర్ణయించారు. ఈ మార్పును వివరిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.

### ఫైబర్‌నెట్ కేసు

## ఆస్తుల జప్తునకు సిఐడి పిటిషన్

**విజయవాడ, నవంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల అటాచ్‌మెంట్ కోసం సిఐడి విజయవాడ ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. చంద్రబాబుపై ఇటీవల ఫైబర్‌నెట్ కేసుకు సంబంధించి ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ వేసింది. ఈ కేసులులో ముందస్తు బెయిల్‌కు చంద్రబాబు న్యాయవాదులు ఏపి హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఈ క్రమంలో చంద్రబాబుకు సన్నిహితులకు చెందిన 7 ≫2



సోమవారం తమిళనాడు సరిహద్దుల్లో పట్టుబడిన ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

# 'పుష్ప'ల ఆటకట్టు

### రూ.4.31 కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం

### ఐదుగురు అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్

### ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పోలీసుల దాడులు

### నిందితులపై పిడి యాక్ట్: ఎస్పీ పరమేశ్వరరెడ్డి

**తడ, నవంబరు 6 ప్రభాతవార్త:** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు దాడులు జరిపి పెద్దఎత్తున ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల పుష్ప సినిమా తరహాలో సరిహద్దుల నుంచి తమిళనాడుకు ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని అధికారులకు సమాచారం అందింది. తడ మండలం పన్నంగాడు జాతీయ రహదారి వద్ద పోలీసులు దాడులు జరిపి రెండు వాహనాల్లోని 5 వేల 388 కిలోల బరువు ఉన్న ఎర్రచందనం దుంగలను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి రెండు ఖరీదైన కార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఐదుగురు ముద్దాయిలను పట్టుకున్నారు. ఇంతపెద్దమొత్తంలో సరుకు నిందితులతో సహా పట్టుబడటం చాలారోజుల తర్వాత చోటుచేసుకుంది. సోమవారం తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈదాడులగురించి పూర్తి సమాచారం మీడియాకు వెల్లడించారు. పెద్దపన్నం ≫2



7-11Pg4 :Layout 1 6/11/23 6:06 AM Page 1



వార్త

రాజకీయాలు వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తాయి.

- బిస్మార్క్

# పొంచివున్న క్షీరసంక్షోభం!

వ్యవసాయరంగానికి అనుబంధ పరిశ్రమల్లో ఎంతోకీలకమైన పాడిపరిశ్రమ నేడు సంక్షోభంలో కూరుకుపోతున్నదేమోనని పిస్తున్నది. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు పాడిపశువులను అమ్ముకోవడంతో పాల ఉత్పత్తికి మంగళం పాడారు. చిన్నచిన్న డయిరీలు కొన్ని మూత పడగా, మరికొన్ని అదేబాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న ఏవో కొన్ని డయిరీలు తప్ప అధికశాతం నష్టాల ఊబిలోనే కూరుకుపోయాయనే చెప్పొచ్చు. ప్రైవేట్‌పరంగా నడుస్తున్న పెద్దపెద్ద డయిరీలకు అంతగా ఇబ్బంది లేకపోయినా ఆ నిర్వాహకులు కూడా గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నారు. కరోనా తర్వాత పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కార్మికుల కొరతతోపాటు దాణా ధరలు పెరగడం, కృత్రిమ గర్భధారణ సమస్యలతోపాటు పశువులకు ముద్దచర్మ వ్యాధి, పశుగ్రాసం కొరత లాంటివి చుట్టుముట్టడంతో అనేకమంది రైతులు తమ పశువులను అమ్ముకుంటున్నారు. ఫలితంగా దేశవ్యాప్తంగా పాలకొరత రానురాను పెరిగిపోతున్నది. ముఖ్యంగా వేసవిలో సమస్య మరింత జటిలమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఈ పాలకొరతను ఆసరాగా తీసుకొని కొందరు దళారులు కల్తీ పాలను తయారు చేస్తున్నారనే వార్తలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తున్నది. వినియోగానికి, ఉత్పత్తికి వ్యత్యాసం పెరిగే కొద్దీ దాన్ని రద్దు చేసేందుకు ఈ దళారులు కృత్రిమ రసాయనికాలతో సింథటిక్ పాలను తయారు చేస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు పట్టుబడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ సందర్భాల్లో కేసులను నమోదు చేసి శిక్షలు వేయించినా తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పాల కల్తీ దేశవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిందని గతంలో సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. దేశంలో ప్రజలకు విక్రయించే పాలల్లో 68శాతానికిపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి తనిఖీల్లో ఎన్నోసార్లు బయటపడింది. రాష్ట్రంలో కేంద్రపాలిత ప్రాంతాల్లో అధికశాతం కల్తీ జరుగుతున్నదని నివేదికలు స్పష్టం చేశాయి. స్వచ్ఛమైన పాల లభ్యత అటు ప్రపంచవ్యాప్తంగా కూడా సమస్యగా మారింది. ప్రపంచ పాలవ్యాపారాన్ని శాసించే న్యూజిలాండ్ వంటిదేశాలు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే ఆ దేశాల్లో ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ నివారించగలుగుతున్నారు. కానీ భారత్‌లో ఆ పరిస్థితి కన్పించడం లేదు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ వల్ల పాలు, పాల ఉత్పత్తులకు గిరాకీ ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. దానికి అనుగుణంగా పాల ఉత్పత్తులు పెరగడంలేదు. దీంతో పాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కానీ పాల రైతులకు మాత్రం అంతంత మాత్రంగానే అందుతున్నది. ఇటీవల కాలంలో వెలుగుచూసిన ముద్దచర్మవ్యాధి క్రమంగా అన్ని రాష్ట్రాలకు వ్యాపించింది. గత యేడాది చివరి నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 31లక్షల పశువులకు ఈ వ్యాధిసోకగా లక్షాడెబ్బైవేల పశువులు మృతిచెందాయి. ఈ వ్యాధి సోకిన పాడిపశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ (ఎఫ్ఏఓ) నివేదిక ప్రకారం 2021-22లో ఇండియాలో దాదాపు ఇరవైకోట్ల టన్నులకుపైగా పాలను ఉత్పత్తి చేసింది. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న భారత్ అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోతున్నదనే వాదనను తోసిపుచ్చలేం. ఏదిఏమైనా భారత్‌లో పాలకల్తీఅదుపు లేకుండాపోతున్నది. ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాల్లో పాలనమూనా తనిఖీల్లో కల్తీ జరిగినట్లు బయటపడింది. పాల నాణ్యత పెంపు విషయంలో అటు కేంద్రప్రభుత్వానికి కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ నిర్దిష్టమైన ప్రణాళిక లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వపరంగా పథకాలు ఉన్నప్పటికీ నిధులు కేటాయించడంలో అంతంత మాత్రంగానే ఉండడం పాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నది. దేశవ్యాప్తంగా ప్రమాణాల నిర్ధారణ సంస్థలు పనిచేస్తున్నా వాటికి నిర్ధారణ జరిపే తీరిక, సమయం లేకుండాపోతున్నది. మరికొన్ని సంస్థల్లో పాతుకుపోయిన అవినీతి కారణంగా సమగ్ర నిఘాకొరవడింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. కూలీల కొరత, పశుగ్రాసం, దాణా సమస్యలతో ఉత్పత్తులు తగ్గి, కల్తీ పెరిగిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఇరవై నుంచి ఇరవైఐదు శాతం ఉన్న కొరత ప్రస్తుతం ముప్ఫై శాతానికి దాటిపోయిందని అది నలభైశాతానికి చేరుకున్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని అనధికార సమాచారం. దీనిని భర్తీ చేసేందుకు కల్తీకి పాల్పడుతున్నారు. హోటళ్లల్లో విక్రయించే తినుబండారాల్లో సింథటిక్ పాలనే వాడుతున్నారు. యూరియా, వంటనూనెలు, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో పాలను తయారు చేస్తున్నారు. ఇలాంటి పాలు ఎన్నోసార్లు పట్టుబడ్డాయి కూడా. శిక్షలు కఠినంగా లేకపోవడం, చాలావరకు కేసుల్లో సరైన సాక్ష్యాలు రుజువులు చేయలేకపోవడంతో చాలా కేసులు వీగిపోతున్నాయి. అందుకే చట్టాలన్నా, అధికారులన్నా కల్తీపాల వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. దేశవ్యాప్తంగా పరిశీలించినా ప్రస్తుతం ఇరవై కోట్ల టన్నుల పాల ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా. అందరికి పాలు అందాలంటే ముప్ఫై కోట్లవరకు చేరాలని అంచనా వేస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఇప్పట్లో సాధ్యమయ్యే అవకా శాలు లేవని సంబంధిత వర్గాలే అంచనా వేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో లక్ష్యం చేరడం సాధ్యంకాకపోవచ్చు. ముఖ్యంగా పాడిపరిశ్రమ భారమై రైతులు వాటిని వదిలించుకోవడానికి ఎక్కువ మొగ్గుచూపుతున్నారు. పాడిపరిశ్రమపై పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా రైతులకు ప్రోత్సాహాలు మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

ఒక జాతిని అది వున్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్. అల్జర్

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



జాక్ గోల్డ్‌బర్గ్

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యం గెలిచేదెప్పుడు?

**భారతదేశం** అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం అని ప్రపంచవ్యాప్తంగా మనం గొప్పలు చెప్పుకుంటున్నాం తప్పా పాలనలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని మాత్రం చూడలేకపోతున్నాం. సర్పంచ్ నుండి పార్లమెంట్‌దాకా ప్రతి ఎన్నికల్లో మూడునుంచి నాలుగు పార్టీలు పోటీ చేయడం వల్ల నలభై శాతం ఓట్లు వచ్చిన పార్టీ అధికారంలోకి వస్తుంటే అరవైశాతం ఓట్లని పంచుకున్న పార్టీలు ప్రతిపక్షంలో కూర్చుంటున్నాయి. అంటే మెజారిటీ ప్రజలకు ఇష్టం లేని నాయకులే పాలకులవుతున్నారు. ఓటు బ్యాంక్ కోసం ప్రభుత్వాలు పథకాల్ని అమలు చేస్తూ దేశాన్ని అప్పుల ఊబిలో ముంచుతున్నాయి. ప్రతి ఎన్నికనిడబ్బు, మద్యం శాసిస్తూ వస్తోంది. పట్టణాల నుండి గ్రామాల దాకా ఓటర్లందరూ ప్రలోభాలకు గురవుతూనే ఉన్నారు. ఎన్నికల్ని డబ్బు శాసించినంత కాలం, ప్రజలు ప్రలోభాలకు గురైనంత కాలం దేశంలో ప్రజా స్వామ్యం ఓడిపోతూనే ఉంటుంది.

**-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి**

### ప్రమాదకరంగా వాయు కాలుష్యం

**దేశ** రాజధాని న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తుంది. అక్కడి ప్రజలపై వాయు కాలుష్య తీవ్రత గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, జలుబు, కళ్ల మంటలువంటి సమస్యలతో బాధపడుతున్నారు. పాఠశాలలకు రెండు రోజులు సెలవులు కూడా ప్రకటించారు. న్యూఢిల్లీలో పొరుగు రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టినప్పుడు వెలువడే వాయుకాలుష్యం దేశ రాజధానిని చుట్టుముట్టడం పరిపాటిగా మారింది. దీనికితోడు అడ్డగోలు భవన నిర్మాణాలు, కూల్చివేతలు, కాలం చెల్లిన వాహనాల వినియోగం మొదలైన వాటి వల్లకాలుష్యం ప్రమాదకరంగా మారుతుంది. ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్రంలోని అధికార ప్రభుత్వానికి సఖ్యత లేకపోవడం వలన వాయుకాలుష్యం అరికట్టడం సాధ్యంకావడం లేదు.

**-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా**

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో అపరిశుభ్రత

**ఆరోగ్యమే** మహాభాగ్యం అన్నారు పెద్దలు. పేద ప్రజలకు వరప్రసాదంగాప్రభుత్వహాస్పిటల్స్ లు కొనసాగుతున్నాయి. మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ అస్పత్రులకునిత్యం పేదప్రజలు వస్తుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖకు కోట్లాది రూపాయలు వార్షిక బడ్జెట్‌లో కేటాయించడం జరుగుతుంది. హాస్పిటల్‌లో ప్రతి చోట పరిశుభ్రంగా ఉంచేలా వైద్యఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

**- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా**

### పెరుగుతున్న పేదరికం

**స్వాతంత్ర్యానంతరం** డెబ్బై సంవత్సరాల మన ప్రజాస్వామ్య పరిపాలనలో పేదరికం తగ్గకుండా మందేలేని ఒక దీర్ఘకాలిక వ్యాధిలా ఎంతోమంది ప్రాణాలను బలితీసుకుంటోంది. మరెంతో మందిని బిచ్చగాళ్లుగా ఈ సమాజానికి పరిచయం చేస్తోంది. ఒకనాడు పేద కుటుంబాలవారు ఆర్థిక స్తోమత లేక చదుకోవడానికి మాత్రమే మధూకర మెత్తుకునేవారు. వారినికొక ఇంటిలో బతిమాలి వారికి ఇంటిపని చేసిపెట్టిబదులుగా ముష్టి ఘాతంగా మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల వల్ల కొంత మందికి ఊరటకలుగుతున్నా పథకాలకు అర్హత పొందే అవకాశం లేక, అవగాహన లేక అడ్రసు ప్రూఫ్ లేక అనేక మంది అన్నార్తులుగా మిగులుతున్నారు. ఎవరైనా ఏదైనా పెడతారేమో అని ఎదురు చూసే సాధుజంతువుల్లాంటి వాళ్లెందరో ఉన్నారు.

**-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్**

### సౌకర్యాలు కల్పించాలి

**ఎదుటి** వ్యక్తిని కూర్చోమని చెప్పడం మన భారతదేశ సంప్రదాయం. ఇది మన సంస్కృతిలో ఒక భాగం. ప్రజలు తమ పనుల కోసం, వారికున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకువెళ్లినప్పుడు అక్కడవారు కూర్చుకోవడానికి తగినసౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఇప్పటికీ కొన్ని ప్రభుత్వ ఆఫీసుల్లోప్రజలువారిపనుల కోసం వెళ్లినప్పుడు ఒక్కోసారి సంబంధిత అధికారులు సమయానికి ఉండకపోవచ్చు. లేదావేరే అత్యవసరపనుల్లో నిమగ్నమై ఉండొచ్చు. అలాంటప్పుడు వచ్చినవారు అక్కడే గంటల తరబడి వేచి చూడాల్సివస్తోంది. ఈ రకమైన సమస్యలు ప్రభుత్వ కార్యాలయాల్లో దర్శనమిస్తున్నాయి. కావునా అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రజలు వచ్చినప్పుడు వారు కూర్చోడానికి సరైన సౌకర్యాలు కల్పించాలి. అలాగే అక్కడ తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

**-లింగనబోయిన మహేష్, జనగామ జిల్లా**

### గతం గతః

**అప్పుడెప్పుడో** వారు అలా ఉండేవారని చెడ్డవారని ఎవరిని పట్టించుకోకుండా ఎవరికి సహాయం చేయకుండా ఉండే వారని అంటుంటారు. అప్పుడెప్పుడో చెడు ప్రవర్తన కలిగి అలావుంటే ఇక ఎప్పటికి అలాగే ఉంటారని ఏముంది? కసాయిలు, కఠినాత్ములు కూడా కరుణామూర్తులుగా, స్నేహశీలురులుగా, సేవా తత్పరులుగా మారిన వారెందరో ఉన్నారు. వ్యక్తులతోనైనా, రాష్ట్రాల్లోనైనా, వేగంతోనైనా మరెక్కడైనా కాని మార్పులు జరగడం సహజం.

**-మిథునం, హైదరాబాద్**

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓటు బ్యాంకులుగా ప్రవాస భారతీయులు!

**ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామికవేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్యస్థలంగా రూపుదిద్దు కుంటున్నదే కానీ శ్రమ జీవులను ఒక్కతాటికి తీసుకొచ్చే శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒకవేదికపై ఆవిష్కరించలేకపోతున్నది. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నతస్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్‌లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేకపోతున్న అంశమేబాధాకరం. ఇలా తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వాల దృష్టికి తెస్తున్నా, పట్టించుకున్న పాపాన పోలేని స్థితిలో తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో నలుగురు గల్ఫ్‌సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనారు.**



రామకిష్టయ్య సంగనభట్ల

**మా**నవజాతి పరిణామ క్రమంలో వలస ఒక ముఖ్యమైన మార్గం. విశ్వవ్యాప్తంగా నా భారతావని అనే స్వామి వివేకానందుల మాటలను నిజం చేస్తూ భారతీయ మూలాలు లేని మనుషులు లేరు. భారతీయుల మేధాశక్తి ఒక దశలో వలస పోయింది. ఆనకుండా మేధోవలస అనే పరిస్థితి వచ్చింది. మేధా సంపత్తి వైటల్‌కాలర్ ఉద్యోగాల పేరిట యూరోప్ వైపు వలసలు జరిగితే, అపార కండబలం ఉండి శ్రామికులుగా గల్ఫ్‌దేశాలకు నిరక్షరాస్యులైన కార్మికవర్గం విస్తృత స్థాయిలో వలసలు జరిగా యి. వలసల ప్రక్రియ భారత జాతివికాసానికి గణనీయమైన బాటలు పరిచింది. వ్యక్తిగత అభివృద్ధితోపాటు దేశాభివృద్ధి శర వేగంగా జరగడం ప్రారంభమైంది. 90వ దశకంలో వచ్చిన ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు కూడా కొంత అభివృద్ధికి దోహదపడ్డాయి. ఈ వలసలకు అభివృద్ధికి గల ప్రముఖమైన సంబంధాన్ని కాదనలేం. విస్మరించలేం. వలసలను విస్తృత కోణంలో అర్థం చేసుకోగలిగితే ప్రతిఒక్కరి ప్రయోజనాలు నెర వేరుతాయి. సమిష్టి ప్రయోజనాలు మెరుగుపడతాయి. ఒక వైపు ప్రపంచం ఒక కుగ్రామం అయినా నేడు సంపన్న పాశ్చాత్య దేశాల భారతీయుల సేవలు ఇంకా అవసరమైన దేశాలు స్థిర నివాసం ఏర్పర్చుకొనుట కోసం ఎన్నో రాయితీ ప్రయోజనాలు వలస మార్గాలను సులభతరం చేశాయి. అనేక దేశాలలో ప్రవాస భారతీయులు అక్కడి దేశపు చట్టసభల్లో ప్రముఖమైన స్థానాల్ని కైవసం చేసుకుంటున్నారు. వివిధ దేశాల్లో భారత సంతతివారు అందరూ కలిసి దాదాపు మూడు కోట్ల వరకూ వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. మాతృదేశ అభివృద్ధికి ఎందరో దేశాభిమానంతోవిశేష కృషి చేస్తున్నారు. నేడు భారతజాతి ప్రగతిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం చిరస్మరణీయం. గల్ఫ్‌దేశాలకు పెద్ద సంఖ్యలో మనదేశం నుండి కార్మికుల వలసలు 1970 నుండి మొదలై, నేటికీ కొనసాగుతున్నాయి. వీరి ఆర్జన మొత్తం ఈదేశానికి పంపుతున్న నేపథ్యంలో ఆర్థిక సైనికులైన గల్ఫ్‌వలస కార్మికుల వలస జీవితాల్లో గణనీయమైన మార్పు రావాల్సి ఉంది. కార్మికులుగా వలస వెళ్లిన వీరు తిరిగి కుటుంబాన్ని కలవాలి అంటే అది ఒక



గొప్ప విజయమే. ఇట్టి కార్మికులు గల్ఫ్‌నుండి 48 డిగ్రీలపై ఉండే అధిక ఉష్ణోగ్రతలో తమరక్తాన్ని చెమట చుక్కలుగా, ఆపై విదేశీ మారకంగా మార్చి పంపుతున్న క్రమంలో, విదేశీ మారకంతో క్రూడాయిల్, పెట్రోల్ వంటివి కొనడానికి ఉపయోగపడుతున్నాయి. కరోనా నేపథ్యంలో గల్ఫ్ కార్మికులు గమ్యస్థాన దేశంలో బతుకు జీవుడా అని మాతృభూమికి తిరిగి రావడానికి పడిన ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ ప్రక్రియలో మొత్తంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు ప్రవాసీ కార్మికులకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులకు తీవ్ర నిరాశకు గురి చేసింది. వారి నుండి టాక్స్‌ల రూపంలో అందుకుంటున్న ప్రభుత్వాలు, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకున్న దాఖలాలే లేకపోగా వారిని ఓటు బ్యాంక్‌గా మార్చుకుంటూ ఆచరణకు నోచుకోలేని హామీలతో కాలం వెళ్లదీయడం అత్యంత శోచనీయం. కార్మికుల జీవిత భీమా, ఆరోగ్య సంరక్షణ, మృత ధన సహాయం, పునరావాసం పునరేకీకరణ, నైపుణ్యంతో తిరిగి వచ్చిన కార్మికులకు తోడ్పాటు ప్రధానంగా గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుఏర్పాటు చేయాలని, అప్పుడే ప్రవాసీల కృషికి గుర్తింపుఇచ్చినట్లు అవుతుందని ప్రవాసీ లేబర్ యూనియన్ బాధ్యులు చేస్తున్న అభ్యర్థనలను అరణ్యరోదనలే అవుతున్నాయి. ఒకనాడు ఉన్నత విద్య అనంతరం మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ దక్షిణాఫ్రికాకు వెళ్లి న్యాయవాద వృత్తి చేపట్టేలా చేసింది. 1893లో దక్షిణాఫ్రికాకు వెళ్లి మహాత్మాగాంధీ దేశం బానిస రాజులచేతిలో మగ్గిపోతుంది అనేవాస్తవాన్నిగ్రహించి జనవరి 9, 1915న దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి జాతిపిత మహాత్మాగాంధీ తిరిగివచ్చిన దినం సందర్భంగా మహా త్ముడు ప్రవాసీ నాయకుడే అనే భావనతో ప్రవాస భారతీయుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. కానీ ఈ ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామికవేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్యస్థలంగా రూపుదిద్దుకుంటున్నదే కానీ శ్రమ జీవులను ఒక్కతాటికి తీసుకొచ్చే శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒక వేదికపై ఆవిష్కరించలేకపోతున్నది. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నతస్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్‌లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేకపోతున్న అంశమేబాధాకరం. ఇలా తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వాల దృష్టికి తెస్తున్నా, పట్టించుకున్న పాపాన పోలేని స్థితిలో తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో నలుగురు గల్ఫ్ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనారు. ●

# భారత్, బ్రిటన్ ఆర్థిక సంబంధాలు మెరుగుపడేనా?

**డా.కె.ఆసయ్య ఐఐఎస్**

**ప్ర**పంచంలోని గ్రేట్ పవర్స్ అన్నికూడా పరిస్థితుల ప్రభావం వలన తమ ఆధిపత్యాన్ని కోల్పోయి ఆధారభూతంగా మారుతున్నాయా? వలస, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థతో ఎదిగిన ఆధిపత్య దేశాలు పూర్వ వైభవాన్ని కోల్పోవడం వలన నూతన వసతులు, ఆదాయ మార్గాల కొరకు అన్వేషణలో పడ్డాయి. తరాల అంతరాలతో ఆ దేశాల నాయకత్వం మారుటవలన కూడా నూతన పంథాతో ఆర్థిక వనరులు, వాణిజ్యం, వ్యాపారాల కొరకు వెంపర్లాడుతున్నాయి. అందులో ఒకప్పటి సూర్యుడు అస్తమించని సామ్రాజ్య నేతలైన బ్రిటిషు వారు తమ కొనసాగింపు కొరకు గతంలో వలస దేశాలతోఆర్థిక, వాణిజ్య సంపదకు కృషి చేసేవి. బ్రిటిష్ దేశంలో నాయకత్వపు మార్పు, కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వానికి ఇండియా సంతతికి చెందిన రిషిసునాక్ ప్రధానమంత్రి అవ్వడం, బ్రిటన్ ఎదుర్కొనే ఆర్థిక మాంద్యాన్ని తగ్గించి పూర్వవైభవాన్ని పొందుటకు, తమ స్థితిని మెరుగుపరుచుటకు ప్రయత్నిస్తున్నారు. మిస్టర్ సునాక్, ఎంపి, కన్సర్వేటివ్ పార్టీ నాయకుడిగా ఎంపిక అయిన తర్వాత బ్రిటన్ ఆర్థికస్థితిని గూర్చి శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. బ్రిటిష్ పార్టీలు, నాయకులు చోద్యం చూస్తున్నాయి. ఒకప్పటి బ్రిటిష్ వలస దేశం ఇండియా సంతతి నేటి బ్రిటిష్ దేశపాలన చేయనున్న తరుణంలో మూడో ప్రపంచ దేశాలన్ని మద్దతు పలకాలి. నేడు ప్రపంచాన్ని శాసిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు వనరులు, సహజ సంపద, విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఒకప్పటి వలసలు ఎదిగాయి. అందులో ఇండియా ఒకటి అన్నా అతిశయోక్తికాదు. బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలతో ముడిపడి ఉంది. ఈ దశాబ్దపు మొదటిలో కొవిడ్-19తో అన్ని దేశాలు నష్టపోయాయి. బ్రెక్సిట్ బ్రిటన్ ఐరోపా యూనియన్ నుండి వైదొలగడం వలన తన భారాన్ని కొంత తగ్గించుకొన్నది. బ్రెక్సిట్ ఐరోపా యూనియన్ దేశాలు ఏ వీసాలు, పాస్‌పోర్టులు లేకుండా బ్రిటన్‌కు వచ్చి కార్యకలాపాలు కొనసాగించవచ్చు. అందువలన బ్రిటన్‌లోని స్థానికులు కొన్ని వసతులు కోల్పోయేవారు. ఐరోపా దేశాల వారు బ్రిటన్‌లో ఉద్యోగాలు, ఉపాధిపొందుతూ స్థానికులతోపాటు పోటీపడేవారు. అంతేకాకుండా బ్రిటన్ వాణిజ్య వ్యాపారంలో కూడా పాలుపంచుకోవడం వారికి నచ్చలేదు. దానితో ఐరోపా యూనియన్ నుండి వైదొలగడం మంచిదని కన్సర్వేటివ్‌పార్టీ కోరింది. దానితో కన్సర్వేటివ్ పార్టీ నాయకుడిగా జాన్‌పాల్ ఎన్నికయ్యారు. ఆయన జర్నలిస్టులు, పాత్రికేయ వృత్తిలో ఘనుడు. దానితో తన ఆలో




చలను అమలు చేయడానికి పూనుకొన్నారు. బ్రిటన్‌లోని భూస్వాములకు కన్సర్వేటివ్ నాయకుని పాలన నచ్చలేదు. మొదటి టర్మ్‌లో బాగా పనిచేశారు. రెండోసారి పదవికాలంలో సాధారణ ద్రవ్యోల్బణం బ్రిటన్ ఆర్థికస్థితిని కోలుకోకుండా చేసింది. అంతేగాక జాన్‌స్టాన్ కన్సర్వేటివ్ పార్టీ ప్రతినిధులలో నమ్మకాన్ని కోల్పోవడమే కాక ఇతర స్కామ్‌లలో ఇరుక్కోవడం. కొవిడ్-19 ప్రపంచ ప్రజలను ఇబ్బందులు పాలుచేయడమేకాక ఎనిమిది మిలియన్ ప్రజల ప్రాణాలు తీసుకొంది. ఆర్థికంగా దెబ్బతీసింది. ఐరోపా దేశాలన్నింటి మీద దీని ప్రభావం పడింది. అదే సమయంలో రిషిసునాక్ ప్రధాని అయ్యాక బ్రిటన్‌ను చాకచాక్యంగా ముందుకు నడిపిస్తున్న తరుణంలో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం వచ్చింది. ఆ యుద్ధ ప్రభావం బ్రిటన్ వాణిజ్య, వ్యాపారాల మీద పడింది. అదే విధంగా బ్రిటన్ రాణి మరణం, చార్లెస్3 బ్రిటన్ రాజు కావడంతో చకచక జరిగిపోయాయి. రిషిసునాక్‌కు బ్రిటన్ ఆర్థికమంత్రిగా అనుభవం ఉంది. బ్రిటన్ దేశ వ్యాపారాలన్నీ ఐరోపా యూనియన్ దేశాలతో సంబంధం కలిగి ఉన్నాయి. బ్రిటన్ అన్ని దేశాలకు మాతృక. బ్రిటన్ రాజు, లేక బ్రిటన్ రాణిలే బ్రిటన్ వ్యాపారంలోను దేశ వ్యవహారాల్లో భాగస్వాములు. బ్రిటన్ ఆర్థికంఅంతా రాజరికం చుట్టు తిరుగుతుంది. బ్రిటిష్ ప్రజలు కావాలని రాజరికాన్ని కొనసాగిస్తూనే పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను కొనసాగిస్తున్నది. బ్రిటన్ సుసంపన్నదేశం. ప్రపంచంలోని వలస ఆధిపత్య సామ్రాజ్యవాదాన్ని నడిపిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థతో నడుస్తున్న దేశం. అమెరికా తరువాత అంత ప్రభావంకలిగిన దేశం. బ్రిటన్ పెద్ద దేశాల ఆధిపత్యానికి తలమానిక. సంస్కరణలకు పుట్టినిల్లు. మాగ్నాకార్టా 1215తో అంకిత రాజ్యాంగం కలిగిన, విజయవంతమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంతో కూడుకొన్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తల్లివంటిది. నేడు ఆ సామ్రాజ్యంలో భాగమైన భారత్ సంతతికి చెందిన రిషిసునాక్ ప్రధాని కావడం. బ్రిటిష్ దేశాన్ని ఆధిపత్యం వహించడం ఎంతో శ్రేష్టమైన చర్య. బ్రిటన్ ఇండియా సంబంధాలు చెరగనివి. భారత్ అభివృద్ధికి బ్రిటన్ విద్య, భాష, సంస్కృతులకు పట్టణాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నది. యుకె ప్రధాని రిషిసునాక్ ఇండో బ్రిటన్ వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకున్నారు. బ్రిటిష్ ఇండియా ప్రజల మధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించుకొనుటకు కృషి జరుగుతూ ఉంది. ఇండియామార్కెట్‌లో బ్రిటిష్ న్యాయం, అకౌంటెన్సీ ద్వారా వ్యాపారలావాదేవీలు పెంచుకొన్నవి. వృత్తి సర్వీసులను ఇండియా, యూకె, ఇండియా- ఆస్ట్రేలియాతో పెంపొందించుకొంటున్నాయి. బ్రిటిష్ ప్రతిపక్ష పార్టీ అయిన బ్రిటన్ లేబర్‌పార్టీ కన్సర్వేటివ్ ప్రధాని రిషిసునాక్ ప్రతిపక్ష లేబర్ పార్టీ నాయకుడు కెయిన్ స్టార్మర్ ప్రకారం బ్రిటన్ ఓటరు మార్పు కోరుకున్నట్లు పేర్కొన్నారు. బ్రిటన్ తన వ్యాపారాలను కాపాడుకొనేందుకు అమెరిక బాటను అనుసరించుతున్నది. అటు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలోను, ఇజ్రాయిల్, హమాస్ యుద్ధంలో బ్రిటన్ తన ప్రముఖ పాత్రను పోషించనున్నది. ●

# సైన్స్‌రంగంలో పరిశోధనలు ప్రపంచానికే ఆదర్శం



సుంకవల్లి సత్తిరాజు

**ఒ**కప్పటి సమాజంలో ప్రపంచంలో ఎవరైనాగొప్ప వ్యక్తులుంటే వారిని, వారి సేవలనుగుర్తించి గౌరవించేది. అలాంటి వ్యక్తులు ఏ రంగంలో కృషిచేసినా వారి కృషికి నీరాజనాలర్పించేది. అక్షరాస్యత అతి తక్కువగా ఉండే నాటి సామాజిక వ్యవస్థలో సామాన్య జనం సైతం ప్రపంచ గమనాన్ని మార్చిన ప్రముఖులు గురించి తమ పిల్లలకు కథలుగా వినిపించేవారు. నాటి విద్యార్థులు సైతం వివిధరంగాలకు చెందిన వ్యక్తులగురించి ప్రపంచానికి వారి ద్వారా ఒనగూడిన ప్రయోజనాల గురించి పుస్తకాల్లో చదువుకుని జ్ఞానాన్ని పెంపొందించుకునేవారు. గణిత, భౌతిక, రసాయన, జీవశాస్త్రాల్లో విశేషకృషి చేసిన శాస్త్రవేత్తలను, వారి విజ్ఞాన సంపత్తిని వేనోళ్ల కొనియాడేవారు. దురదృష్టవశాత్తు నేడు ఆ పరిస్థితులు తలకిందులైనాయి. ప్రసార, ప్రచార మాధ్యమాలు, సాంఘిక మాధ్యమాలు, రాజకీయాలు, సినిమాలు, సీరియల్స్‌తో జనజీవితాలను ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో వర్తమానంలో మిగతా రంగాలన్నీ సరైన ఆదరణకు నోచుకోలేకపోతున్నాయి. ఆయా రంగాలకు చెందిన వ్యక్తులు, వారి ప్రతిభ దేశానికి వివిధరూపాల్లో వారు చేస్తున్న కృషి, కఠోరశ్రమ, నిజమైన గుర్తింపునకు నోచుకోలేకపోవడం దురదృష్టకరం. ప్రాచీనకాలానికి చెందిన కొందరు వివిధ శాస్త్రాల్లో, పలుఅంశాల్లో ప్రసిద్ధిగాంచారు. నాటికి, నేటికీ ఏనాటికీ చరిత్ర గుండెల్లో సజీవంగా మిగిలే ఉంటారు. ఇప్పటికీ గణితశాస్త్రం అనగానే శ్రీనివాస రామానుజన్ జ్ఞాప్తికి రావడం సహజం. సత్యేంద్రనాథ్‌బోస్, మనముందు, మన మధ్య నడయాడిన అబ్దుల్ కలాం తదితరులు ఎందరో వివిధ రూపాల్లో భారత జాతికి విశేష సేవలందించారు. వీరిని మరవగలమా? 'కనద'ను ప్రాచీన భారత ప్రథమ సహజశాస్త్రవేత్తగా భావిస్తారు. ఆధునిక భారత శాస్త్రవిజ్ఞానానికి ప్రేరణగా మొదటి భారత జాతీయ ప్రొఫెసర్‌గా సర్.సి.వి. రామన్‌గా పిలవబడే చంద్రశేఖర వెంకటరామన్ భౌతిక శాస్త్రంలో అనితర సాధ్యమైన ప్రతిభకనపరచి ఖండాంతర ఖ్యాతి నార్జించాడు. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయ శాస్త్రవేత్తగా చరిత్ర సృష్టించాడు. ఇంతటి ప్రతిభగల శాస్త్రవేత్తను స్మరించుకోవడం మన కనీస బాధ్యత. ఒకప్పటికీ, ఇప్పటికీ సైన్స్‌ను గుర్తించడంలోనూ, సైన్స్‌ద్వారా చేకూరిన ఫలితాలను అనుభవించడంలోనూ గణనీయమైన మార్పులొచ్చాయి. సైన్స్‌లేనిదే మానవ మనుగడ లేదు. ఇది అక్షరసత్యం. అయితే విజ్ఞాన శాస్త్ర ఫలాలను ఆరగిస్తూ, అందుకు కారణమైన శాస్త్రవేత్తల కృషిని మరవడం క్షంతవ్యంకాదు. సైన్స్ ప్రపంచ గమనాన్ని మార్చేసింది. మూఢ నమ్మకాలవలన అభివృద్ధి అడుగంటుతుందని, శాస్త్రవిజ్ఞానం సమాజాన్ని పురోగతిలో నడిపిస్తుందని నిరూపితమైనది. ఎంతో మంది తమ ప్రాణాలను బలిపెట్టి, సైన్స్‌కు పట్టిన గ్రహణాన్ని తొలగించారు. తమ పరిశోధనా ఫలితాలతో జనజీవనాన్ని సమూలంగామార్చేశారు. సైన్స్‌కారణంగా ప్రపంచంలో ఎన్నోఆవిష్కరణలు జరిగాయి. సౌకర్యవంతమైన జీవన విధానం అలవడింది. భారతదేశంలోసైన్స్ సాధించిన ప్రగతి, ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు భారతీయ శాస్త్రవేత్తలు సాగించినకృషి, పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమైనది. ఎంతో మంది శాస్త్రవేత్తలు భారతీయ ప్రతిభ



ను ప్రపంచానికి చాటిచెప్పి, గుర్తింపు తెచ్చారు. అటువంటి వారిలో సర్ సి.వి రామన్ అగ్రస్థానంలో నిలబడతారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. భౌతిక శాస్త్రంలో విశేష కృషి చేసి, ఆధునిక సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడిగా సి.విరామన్ ప్రఖ్యాతి గాంచారు. 'రామన్ ఎఫెక్ట్' ద్వారా సర్. సి.వి రామన్ ప్రజ్ఞకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఆధునిక భారతీయ సైన్స్‌కు ఆద్యుడిగా జగదీష్ చంద్రబోస్ పేరొందగా 'రామన్ ఎఫెక్ట్' ద్వారా చంద్రశేఖర వెంకటరామన్ ప్రపంచ శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరచి అనేక ప్రశ్నలను పటాపంచలు చేసి, తనను అనుమానించి, అవమానించిన వారి నోటితోనే ప్రశంసల వర్షం కురిపించుకున్న అపారమైన మేధాసంపత్తి గల భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్. భారతీయ ప్రతిభ అణగదొక్కబడుతున్న కాలంలో తన ఆలోచనాపరిధిని సైన్స్‌కు జతపరచి, ఆధునిక శాస్త్రవిజ్ఞానంలో, భౌతికశాస్త్రంలో అంతుబట్టని విషయాలను తన మేధస్సుతో అతి తక్కువ ఖర్చుతో పరిశోధనలు చేసి సత్ఫలితాలు సాధించి భారత ఖ్యాతిని ఇనుమడింప చేసిన చంద్రశేఖర్ వెంకటరామన్ అప్పటి బ్రిటిష్ ఇండియా ఏలుబడిలో ఉన్న మద్రాసు ప్రసిడెన్సీలో ప్రస్తుత తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లివద్ద గల అయ్యన్ పెటాయ్ అనే గ్రామంలో 1888 నవంబరు 7వ తేదీన జన్మించాడు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసిన తన తండ్రి ప్రభావం రామన్‌పై విశేష ప్రభావం చూపించింది. చిన్నవయసులోనే కాంతికి సంబంధించిన వివిధ అంశాలపై తీవ్రంగా అధ్యయనం చేసి కాంతిధర్మాలను విశ్లేషించి రామన్ ఎఫెక్ట్‌కు ఊపిరిపోశారు. రామన్ ఎఫెక్ట్ ఒక అద్భుతమైన పరిశీలనాంశం. మొదట్లో రామన్ ఆలోచనలను, సిద్ధాంతాలను హేళన చేసిన శాస్త్ర ప్రపంచం తుదకు ఆయన పరిశోధనలను ధృవీకరించడం జరిగింది. భారతీయ శాస్త్ర ప్రతిభ ప్రపంచ పటంలో సగర్వంగా తలెత్తుకుతిరిగింది. యువతను సైన్స్ దిశగా ప్రోత్సహించడానికి, శాస్త్ర విజ్ఞానం పట్ల అవగాహన పెంపొందించడానికి రామన్‌కు దక్కిన గౌరవం దోహదంచేసింది. ఒకప్పుడు భారతదేశం మేధాశక్తిని విమర్శించిన దేశాలు నేడు భారతీయ యువతలోని తెలివితేటలనుగుర్తించి తమ దేశంలోని ఉద్యోగాల్లో భారతీయులకు విస్తృత అవకాశాలు కల్పించడం భారతీయులకు గర్వకారణం. భారతదేశం అణు, సాంకేతిక, వైద్య అంతరిక్ష రంగాల్లో సాధిస్తున్న ప్రగతి అత్యద్భుతం. కొవిడ్ మహమ్మారితో అతలాకుతలమైపోతున్న ప్రపంచానికి వ్యాక్సిన్ కనిపెట్టి ఇతర దేశాలకు సరఫరా చేసి, భారత్ తన సత్తా చాటింది. భవిష్యత్తులో కూడా భారతదేశం సైన్స్‌రంగంలో అనేక పరిశోధనలు చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలువగలుగుతుందని ఆశించడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. మానవ మస్తిష్కంలో జనించే ఆలోచనలు కార్యరూపం దాల్చి, ఆవిష్కరణలకు దారితీస్తే అలాంటి ప్రక్రియను 'విజ్ఞానం' అని చెప్పవచ్చు. నిప్పుపుట్టించడం, వంటచేయడం, గృహాలు నిర్మించుకోవడం, ఆయుధాలను తయారు చేయడం ఇలా ఒకటేమిటి ప్రతిఆలోచన అర్థవంతమైన ఫలితాలకు దారితీసినక్రమాన్ని సైన్స్‌గా పేర్కొనవచ్చు. విజ్ఞానం అంటేఏమిటో కనీస నిర్వచనం తెలియని రోజుల్లోనే భారతదేశం పలు రూపాల్లో విజ్ఞానం వెల్లివిరిసింది. మేధస్సుకు, నాగరికతకు, విజ్ఞానానికి భారతదేశం పెట్టింది పేరు. అయితే అప్పటి పరిస్థితుల్లో భారతదేశం తన ప్రతిభను ప్రపంచానికి చాటలేకపోయింది. భారతీయుల విజ్ఞానం ఇతర దేశాలకు తరలిపోయింది. అయినప్పటికీ భారతీయుల ప్రతిభ కనుమరుగు కాలేదు. భారతీయుల సైన్స్‌పరిజ్ఞానం దశదిశలా వ్యాపించే రోజులు నెలకొన్నాయి. పురాతన భారతీయ విజ్ఞాన శాస్త్రం కూడా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడం గర్వకారణం. ఆధునిక విజ్ఞానశాస్త్రంలో భారతీయ ఉపఖండంలో ఆరాధ్యుడిగా ఆధునిక సైన్స్‌రంగానికి తమానికంగా రామన్ ప్రఖ్యాతి గాంచాడు. రామన్ ఎఫెక్ట్‌కు భారతీయ భౌతిక శాస్త్రానికి ఎనలేని ఖ్యాతినార్జించింది పెట్టింది. జీవించి మరణించడం సహజప్రక్రియ. మరణించినా చరిత్రలో సజీవంగా మిగలడం కొంతమందికే సాధ్యం. అటువంటి ప్రతిభావంతుల్లో రామన్ అగ్రగణ్యుడు. ●

# నేపాల్‌లో మళ్లీ భూకంపం



## న్యూఢిల్లీలోనూ ప్రకంపనలు

## ఆరుబయటే వేలమంది బాధితులు

**కత్మాండు/న్యూఢిల్లీ, నవంబరు 6:** నేపాల్‌లో మళ్లీ భూకంపం వచ్చింది. దాని ప్రభావం భారత దేశ రాజధాని ఢిల్లీలోనూ కనిపించింది. సోమవారం నేపాల్‌లో రెక్టర్ స్కేల్‌పై 5.6 నమోదైన తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇది మూడు రోజుల్లోనే వచ్చిన రెండో భూకంపం కావడం గమనార్హం. అయితే ఈ తీవ్రత కారణంగా ఢిల్లీతోపాటు మరికొన్ని పట్టణాలను తాకినట్లు తెలిసింది. దీని ప్రభావంతో ఢిల్లీలోని పలు ఇళ్లు, కార్యాలయాల్లో వస్తువులు కదిలినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యకు ఉత్తరాన 233 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. కాగా నేపాల్‌లో గత శుక్రవారం రాత్రి 11.47 గంటల సమయంలో భారీ భూకంపం వచ్చింది. 6.4 తీవ్రత నమోదు కావడంతో 157 నిండు ప్రాణాలు బలైపోయాయి. వాయవ్య నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతాల్లో సంభవించిన ఈ విపత్తులో గాయాలపాలైన 150 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రుల్లో చేర్చారు. ఇళ్లు నేలమట్టమైన ఘటనల్లో రుకమ్, జజర్‌కోట్ జిల్లాలు ఎక్కువగా.. శనివారం సాయంత్రం వరకు 159 సార్లు భూప్రకంపనలు సంభవించాయి.

నేపాల్ భూకంప తీవ్రతకు భారత్‌లోని పలు ప్రాంతాలు కంపించాయి. ఢిల్లీతోపాటు యుపి, బిహార్‌లలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలు ఉలిక్కిపడి ఇళ్ల నుంచి బయటకు వచ్చేశారు.

**నేపాల్‌లో పెనుభూకంపంతో నిలువ నీడలేదు.. వీడని భయం!**

పెను భూకంపం బారి పడిన నేపాల్‌లో తలదాచుకునే చోటుకూడా లేక కొన్నివేల మంది ప్రజలు ఆరుబయటే కాలక్షేపం చేస్తున్నారు. రాత్రుళ్లు చలిని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. కళ్ల ముందు ఇంకా విలయమే కదలాడుతుంటే కునుకు రావడం లేదని బాధితులు చెబుతున్నారు. బీటలు వారిన ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు వారు సాహసించలేకపోతున్నారు. పదేపదే చిన్నా పెద్దా ప్రకంపనలు కొనసాగుతూనే ఉన్నాయి. సహాయక శిబిరాల ఏర్పాటుకు సరిపడినన్ని టెంట్లు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రాణాలు కోల్పోయిన 157 మందిలో 120 మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పశ్చిమ నేపాల్‌లోని పర్వత ప్రాంతాలకు చేరుకోవడం ఇబ్బందికరంగా మారినా సహాయక బృందాలు ఆదివారం ఆ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తీవ్రంగా దెబ్బతిన్న రెండు జిల్లాలకు నాలుగు వేల మంది సైనికుల్ని, సాయుధ పోలీసు దళాలను పంపించారు. శిథిలాల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు తొలి 72గంటలు కీలకం కావడంతో దానికిఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ కృష్ణ భండారి తెలిపారు. సైనిక హెలికాప్టర్ల ద్వారా ప్రజలకు సాయం అందించేందుకు నేపాల్ హోంశాఖ ప్రయత్నిస్తోంది. సహాయ, పునరావాస చర్యల్లో విదేశీ సాయాన్ని పొందేందుకు తొందరపడడం లేదని నేపాల్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో తగినంత అనుభవం, సామగ్రి తమకు ఉన్నట్లు వివరించాయి. భూకంపాలను తట్టుకుని నిలిచే గృహనిర్మాణాలను ప్రభావిత ప్రాంతాల్లో యేడాదిలోగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

**రూ. 10 కోట్ల ఔషధాలు, సామగ్రి పంపిన భారత్**

నేపాల్ భూకంప బాధితులను ఆదుకునేందుకు భారత్ తరఫున తొలివిడగా రూ. 10 కోట్ల విలువైన ఔషధాలు, రగ్గులు, టెంట్లు, టార్పాలిన్లు తదితర 11 టన్నుల సహాయక సామగ్రి వాయుసేన రవాణా విమానంలో ఆదివారం కత్మాండుకు పంపించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు.



## గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయెల్

# ఐడిఎఫ్ భీకరదాడి

## 450 హమాస్ కేంద్రాలు నేలమట్టం

**గాజాస్ట్రిప్, నవంబరు 6:** ఇజ్రాయెల్ రక్షణ దళాలు.. గాజాస్ట్రిప్‌పై భీకరదాడులు చేశాయి. గత 24 గంటల్లో మెరుపుదాడితో హమాస్ కేంద్రాలను నేలమట్టం చేశాయి. హమాస్‌కు గాజాలో పట్టు ఉన్న ప్రదేశాలపై ఐడిఎఫ్ లక్షిత దాడులు చేసింది. గాజాస్ట్రిప్‌లోని సుమారు 450 ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడిచేసి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇజ్రాయెల్ భీకర దాడి వల్ల అండర్‌గ్రౌండ్ కేంద్రాలన్నీ దెబ్బతిన్నాయి. హమాస్‌కు చెందిన కేంద్రాలపై విస్తృతస్థాయిలో దాడులు కొనసాగిస్తున్నట్లు ఇజ్రాయెల్ మిలిటరీ పేర్కొన్నది. చాలా భీకరంగా దాడులు జరిగినట్లు హమాస్ కూడా ప్రకటించింది. తాజా దాడుల్లో సుమారు 200 మంది వరకు మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. హమాస్‌కు చెందిన ఫీల్డ్ కమాండర్లు భారీ సంఖ్యలో ప్రాణాలు విడిచి ఉంటారని ఇజ్రాయెల్ పేర్కొన్నది. బెటాలియన్, బ్రిగేడియర్ స్థాయిల్లో ఉన్న కమాండర్లు హతమైనట్లు తెలిపారు. హమాస్ సీనియర్ నేతలే లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ చెప్పింది.

## గాజాపై దాడుల వెనుక అమెరికా

## ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ



**టెహ్రాన్, నవంబరు 6:** పాలస్తీనాలోని గాజా ప్రాంతంలో ప్రజలపై దాడులకు ఇజ్రాయెల్‌ను అమెరికా ప్రోత్సహిస్తోందని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఆరోపించారు. గాజాపై బాంబు దాడులను తక్షణమే ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరాక్ ప్రధాని మహ్మద్ షియా అల్ సుదానీతో భేటీ అనంతరం ఇరువురు నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇబ్రహీం రైసీ తీవ్ర విమర్శలు చేశారు. పాలస్తీనా ప్రజలపై క్రూరమైన దాడులను ప్రోత్సహిస్తూ ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం చేస్తోంది. వీలైనంత త్వరగా గాజాలో బాంబు దాడులు ఆగుతాయని మేం నమ్ముతున్నాం. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, గాజాలోని ప్రజలకు తక్షణ సాయం అందజేయాలి. అమెరికా, యూరోపియన్ దేశాల మద్దతుతో మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరాలకు పాల్పడుతూ ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోంది అని ఇబ్రహీం రైసీ తీవ్ర విమర్శలు చేశారు. పాలస్తీనా ప్రజలపై క్రూరమైన దాడులను ప్రోత్సహిస్తూ ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం చేస్తోంది. వీలైనంత త్వరగా గాజాలో బాంబు దాడులు ఆగుతాయని మేం నమ్ముతున్నాం. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, గాజాలోని ప్రజలకు తక్షణ సాయం అందచేయాలి. అమెరికా, యూరోపియన్ దేశాల మద్దతుతో మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరాలకు పాల్పడుతూ ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోంది అని ఇబ్రహీం రైసీ ఆరోపించారు. కొద్ది రోజుల క్రితం గాజాలో దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయాలని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ దేశాలను ఇరాన్ కోరింది. అంతకుముందు పశ్చిమాసియా పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, ఇరాక్ ప్రధానితో బాగ్దాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరాక్, సిరియాలోని అమెరికా దళాలపై జరిగినవి ఇరాక్ ప్రేరేపిత దాడులని బ్లింకెన్ ఆరోపించారు. బ్లింకెన్‌తో భేటీ అనంతరం ఇరాక్ ప్రధాని, ఇరాక్ అధ్యక్షుడితో సమావేశమై గాజాలోని పరిస్థితిపై చర్చించారు.



## బిల్లులపై గవర్నర్లు చర్యలు తీసుకోవాలి

### అనుమతిలో జాప్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య

**న్యూఢిల్లీ,నవంబరు 6 :** రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల అంశం తమవద్దకు చేరకముందే గవర్నర్లు తప్పనిసరిగా వాటిపై చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. అసెంబ్లీలో తీర్మానించి పంపినబిల్లులకు ఆమోదం తెలపడంలో గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారంటూ కొన్నిరాష్ట్రాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పంజాబ్ గవర్నర్ తీరుపై అక్కడి ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. బిల్లుకు సంబంధించిన అంశం కోర్టుకు రాకముందే గవర్నర్లు నిర్ణయం తీసుకోవాలిన పేర్కొంది. ఈ క్రమంలో గవర్నర్లకు ఆత్మ పరిశీలన కూడా అవసరమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. గవర్నర్ వద్ద ఉన్న బిల్లుల పెండింగు అంశంపై పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన విషయం పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈ అంశం సుప్రీం కోర్టుకు రాకముందే గవర్నర్లు నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయం సుప్రీం కోర్టుకు చేరినప్పుడు మాత్రమే చర్యలు తీసుకోవడానికి ముగింపు పలకాలి. గవర్నర్లకు ఆత్మపరిశీలన కూడా అవసరం వారు ప్రజా ప్రతినిధులుకాదనే విషయాన్ని తెలుసుకోవాలి అని సుప్రీం ధర్మాసం అభిప్రాయపడింది. పంజాబ్ గవర్నర్ తరఫున హాజరైన సొసిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకున్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ విషయంలో పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ అనవసరమైందిని అన్నారు. వాదనలువిన్న ధర్మాసనం అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు సంబంధించి పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ తీసుకున్నచర్యలపై తాజానివేదిక అందించాలని సొలిసిటర్ జనరల్ ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 10కి వాయిదా వేసింది.

# పశ్చిమాసియాకు అమెరికా అణుజలాంతర్గామి!



**వాషింగ్‌టన్,నవంబరు6 :** అమెరికా అత్యంత శక్తివంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమెరైన్‌ను పశ్చిమాసియాలో మొహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముదిరే కొద్దీ ఆమెరికా తన శక్తిమంతమైన ఆయుధ వనరులను పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఆ ప్రాంతంలోని దేశాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగకుండా నిలువరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.తాజాగా ఒహియే శ్రేణి అణు జలాంతర్గామిని ఈప్రాంతంలో మోహరించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ట్విటర్‌లో ప్రకటించింది. అమెరికా నౌకదళంలో మొత్తం నాలుగు ఒహియో శ్రేణి జలాంతర్గాములున్నాయి. ఖచ్చితంగా దేనిని అక్కడికితరలించిందో మాత్రం వెల్లడించిలేదు. యూఎస్ఎస్ ఫ్లోరిడా మాత్రం ఈ ప్రాంతంలో విధులు నిర్వహిస్తోంది. ఈ జలాంతర్గాముల్లో కనీసం 154 టోమమాక్ క్షిపణులు ఉంటాయి. ఒక గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్‌లో ఉండే వాటి కంటే ఇవి 50 అదనం అన్నమాట దాదాపు 1000 కిలోల వార్‌హెడ్‌తో ఈ క్షిపణులు దాడి చేయగలవు.

2011 ఆపరేషన్ ఒడిస్సా డాన్‌లో భాగంగా యూఎస్ఎస్ ఫ్లోరిడా జలాంతర్గామి దాదాపు 100 టోమహాక్ క్షిపణులను లిబియాపై ప్రయోగించింది. సాధారణంగా బాలిస్టిక్ మిసైల్ సబ్‌మెరైన్ల కదలికలను అమెరికా సైన్యం అత్యంత అరుదుగా మాత్రమే బహిర్గతం చేస్తుంది. తాజాగా సబ్‌మెరైన్ ఫొటోతో సహా సెంట్రల్ కమాండ్ ట్విటర్‌లో పోస్టు చేయడం గమనార్హం. ఇక ఇప్పటికే రెండు అమెరికా మిమాన వాహక నౌకలను ఈ ప్రాంతంలో మొహరించింది.

అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ పశ్చిమాసియాలో వివిధ దేశాలకు సుడిగాలి పర్యటనలు జరుపుతున్న సమయంలో ఈ జలాంతర్గామిని పంపడం గమనార్హం. బ్లింకన్ ఆదివారం పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో భేటీ అయ్యారు. శనివారం అరబ్ దేశాల విదేశాంగ మంత్రులతో, పాలస్తీనా సీనియర్ అధికారులతో ఆయన జోర్డాన్ రాజధాని అమ్మన్‌లో సమావేశమైన విషయం తెలిసిందే. కొన్ని నెలల క్రితం దక్షిణ కొరియాకు మద్దతుగా యూఎస్ఎస్ మిచిగాన్‌ను పంపిన విషయం తెలిసిందే. ఓ పక్క ఉత్తర కొరియా కవ్వింపు చర్యలు చేపడుతున్న సమయంలో ఈ చర్యతీసుకుంది.

## ఢిల్లీలో ప్రమాదకరస్థాయిలో వాయు కాలుష్యం

### 13 నుంచి 20 వరకూ సరి-బేసి విధానం



**న్యూఢిల్లీ,నవంబరు 6 :** దీపావళికి ముందే ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దీపావళికి ముందే ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నవంబర్ 13 నుంచి 20 వరకూ వాహనాలకు రాకపోకలకు సంబంధించి మళ్లీ సరి-బేసి విధానం అమలు కానుంది. మరోవైపు నిర్మాణ పనులకు బ్రేక్ ఇవ్వడంతో పాటు 10,12 తరగతులు మినహా మిగిలిని తరగతులను నవంబరు 10వరకూ నిలిపివేశారు. ఇక సోమవారం ఉదయం 9గంటలకు వాయు నాణ్యతా సూచి ఉందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది.అయితే గత మూడు రోజులతో పొల్చితే ఇది కాస్త తగ్గినా ఇంకా ప్రమాదకరస్థాయిలోనే ఉంది. అంతకు ముందు వాయు కాలుష్యంపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇవాళ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్‌తో పాటు రవాణాశాఖ,ఢిల్లీ మున్సిపాలిటీ, పోలీస్, ఇతరశాఖలకు చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన స్టేజ్ -4 గ్రేడెడ్ రెస్పాన్స్ ప్లాన్ (జిఆర్‌ఎపి) లపై చర్చించిన అనంతరం సరిబేసి విధానాన్ని తిరిగి అమలు చేయాలని, స్కూళ్లను ఈ నెల10 వరకూ మూసివేయాలని నిర్ణయించారు. వాయు కాలుష్య నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఈ భేటిలో విస్తృతంగా చర్చించారు.

## ఆప్ ఎమ్మెల్యే అరెస్టు

### సభ మధ్యలో నుండి తీసుకెళ్లిన ఇడి

**చండీగఢ్, నవంబరు 6:** పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే జశ్వంత్‌సింగ్ గజ్జన్‌మజ్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం అరెస్టు చేసింది. మలేర్‌కోట్లా జిల్లాలోని అమర్‌గఢ్‌లో ఈ ఉదయం ఆయన ఓ బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా అక్కడకు వచ్చిన ఇడి అధికారులు ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. గతేడాది నమోదైన ఓ మనీ లాండరింగ్ కేసులో ఆయనను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ సాయంత్రం ఆయనను మొహాలీకోర్టులో హాజరుపర్చనున్నట్లు ఇడి వర్గాలు వెల్లడించాయి. లూథియానా లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ గతేడాది జశ్వంత్‌సింగ్‌కు చెందిన ఓ కంపెనీపై ఫిర్యాదు చేసింది. ఈ కంపెనీ తమ బ్యాంకుకు రూ.41 కోట్ల మేర మోసం చేసినట్లు ఆరోపించింది. దీనిపై కేసు నమోదుచేసిన సిబిఐ గతేడాది సెప్టెంబరులో జశ్వంత్ నివాసంతో పాటు ఆయన కుటుంబం నిర్వహించే స్కూలు, ఆఫీసులు, ఓ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.16.57 లక్షల నగదు, విదేశీ కరెన్సీ, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుంది. ఈ సోదాల ఆధారంగా ఇడి కూడా మనీ లాండరింగ్ కేసు నమోదుచేసింది. ఈ కేసులో విచారణ నిమిత్తం ఇటీవల జశ్వంత్‌కు ఇడి నాలుగుసార్లు సమన్లు జారీ చేసింది. అయితే వాటిని ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోతాజాగా ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు ఇడి వర్గాలు వెల్లడించాయి. ఈ అరెస్టును ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధి మాల్విందర్ కాంగ్ తీవ్రంగా ఖండించారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన రాజస్థాన్ సిఎం



**జైపూర్, నవంబరు 6 :** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ సోమవారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. సదర్‌పుర అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఆయన నామినేషన్ వేశారు. గెహ్లాట్ వెంట ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.నామినేషన్ వేసే ముందు గెహ్లాట్ తన సోదరి ఆశీస్సులు తీసుకున్నారు. 1998నుంచి సదర్ పర నియోజకవర్గం గెహ్లాట్‌కు కంచుకోటగా ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికలోలన ఈ నియోజవర్గం నుంచి 63 శాతం ఓట్లు ఆయన గెలుచుకున్నారు.ప్రధాన్ సేవక్ (సీఎంగా) తన బాధ్యతలను తాను సక్రమంగా నిర్వర్తించానని, తన అనుభవాన్ని ప్రజాసేవకే వినియోగించానని చెప్పారు. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది. ప్రజలేనని గెహ్లాట్‌అన్నారు. రాజస్థాన్‌లోకాంగ్రెస్ హవా కనిపిస్తోందని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు అనుకుంటూన్నరని చెప్పారు. గతంలో రాజస్థాన్ వెనుకబడిన రాష్ట్రంగా ఉండేది. ఇప్పుడు ఆపరిస్థితి మారింది. ఇవాళరాజస్థాన్‌లో ఎయిమ్స్, ఐఐటీలు, ఐఐఎంఎస్‌లు ఇతర యూనివర్సిటీలు రాజస్థాన్‌లో ఉండేవి. ఇప్పుడు 100పైగా కాలేజీలు ఉన్నాయి.

కాంగ్రెస్ సీనియర్ నేత గెహ్లాట్ 2018 నుంచి సీఎంగా ఉన్నారు. తొలుత 1998 నుంచి 2003 వరకూ సీఎంగా పనిచేశారు. తిరిగి 2008 నుంచి 2013 వరకూ సీఎంగా ఉన్నారు. 1999లో సదర్‌పుర నియోజవర్గం ఉపఎన్నికల్లో గెలిచిన ఆయన ఆ తర్వాత కూడా అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్య వహిస్తూ వచ్చారు. 2003,2008,2013.2018 లో ఇక్కడి నుంచిఏ గెలిచారు. 2018 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శంభు సింగ్ ఖెటసర్‌పై 45వేల పైచిలుకు ఓట్ల ఆధికనయంతో గెలిచారు. 2018 ఎన్నికల్లో బీజేపీఅభ్యర్థి శంభు సింగ్ ఖెటసర్‌పై 4వేల పైచిలుకు ఓట్ల ఆధికయంతో గెలిచారు. 1985, 1994, 1997లో రాష్ట్ర కాంగ్రెస్ ఛీఫ్‌గా ఆయనఉన్నారు.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA, Visakhapatnam is inviting tender on "e" Procurement Platfrom for 10 Nos. of work with a total ECV of Rs. 801.88 Lakhs with last dates varying from 10-11-2023 to 21-11-2023

For further details is logon www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

## ఖండాంతర క్షిపణిని పరీక్షించిన రష్యా

### అణు జలాంతర్గామి నుంచి ప్రయోగం

**మాస్కో, నవంబరు 6:** అణు వార్‌హెడ్లను మోసుకెళ్లే సామర్థ్యమున్న ఒక ఖండాంతర క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించింది. సరికొత్త అణు జలాంతర్గామి నుంచి ఈ ప్రయోగం జరిగింది. ఉక్రెయిన్ అంశంపై పశ్చిమ దేశాలతో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో రష్యా ఈ చర్యకు దిగడం గమనార్హం. ఇప్పటికే అణు పరీక్షల నిషేధ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. ఈ మేరకు ఒక బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. అమెరికాతో సమాన స్థాయిని సాధించడానికి ఇది అవసరమని రష్యా పేర్కొంది. తాజా పరీక్షలో బులావా అనే క్షిపణిని 'ఇంపరేటర్ అలెగ్జాండర్-3' అనే జలాంతర్గామి నుంచి ప్రయోగించారు. ఆ అస్త్రం.. కంచత్కా ప్రాంతంలోని నిర్దేశిత లక్ష్యాన్ని తాకిందని రష్యా రక్షణ శాఖ పేర్కొంది. ఇంపరేటర్ అలెగ్జాండర్-3.. బొరెయ్ తరగతికి చెందిన జలాంతర్గామి. అది 16 బులావా క్షిపణులను మోసుకెళ్లగలదు.

# ఎయిరిండియాకు ఖలిస్థానీ బెదరింపులు



## కెనాడాకు భారత్ అభ్యర్థన

**న్యూఢిల్లీ, నవంబరు 6 :** ఎయిరిండియా విమానాలకు ఖలిస్తాన్ నుంచి బెదిరింపులు రావడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఆవిమానాలకు భద్రత కల్పించాలని కెనాడాను కోరింది. ఖలిస్తానీ ఉగ్రవాది హార్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య తర్వాత భారత్ -కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు కొనసాగుత్ను వేళ కీలకపరిణామం చోటుచేసుకుంది. ఎయిర్ ఇండియా ప్రయాణికులను హెచ్చరిస్తూ ఖలిస్తానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంరేపాయి. దీంతో స్పందించిన భారత్.. ఈ విషయాన్ని కెనడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఎయిరిండియా విమానాలకు భద్రత పెంచాలని కోరింది. అసలేం జరిగిందంటే. భారత్‌లోని సిక్కు ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ ఖలిస్థాన్‌వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ గతవారం ఓ వీడియో విడుదలచేయడం తీవ్ర కలకలం రేపింది. అందులో అతడు ఎయిరిండియా ప్రయాణికులకు తీవ్ర హెచ్చరికలు చేయడం తీవ్ర కలకలం రేపింది. అందులో అతడు ఎయిరిండియా ప్రయాణికులకు తీవ్ర హెచ్చరికలు చేశాడు. నవంబరు 19న ఎయిరిండియా విమానంలో ప్రయాణించే వారికి ప్రమాదం పొంచి వుందని అన్నాడు. భారత్‌లోనిసిక్కులెవరూ ఆరోజున ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించొద్దని హెచ్చరించారు. ఆరోజున ప్రపంచవ్యాప్తంగా ఏచోటా ఎయిరిండియా విమానాలను అనుమతించబోమని చెప్పాడు. ఇక ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఆ రోజు మూతపడుతుందని, దాని పేరునూ మార్చేస్తామని వీడియోలో హెచ్చరించాడు. అదే రోజున అహ్మదాబాద్‌లో ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరగనున్నవిషయాన్ని కూడా పన్నూ ప్రస్తావించాడు. ఈ వీడియో తీవ్ర దుమారం రేపడంతో కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ దీనిపై స్పందించారు. 'ఈ హెచ్చరికలను సంబంధిత కెనడా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కెనడా -భారత్ మధ్య నడిచే విమానాలకు అదనపు భద్రత కల్పించాలని కోరాం. ఈ విషయమై అధికారులతో చర్చలు జరుపుతూన్నం అని వర్మ ఓ మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

ఢిల్లీ నుంచి టొరంటో, వాంకోవర్‌కు ఎయిరిండియా నేరుగా విమానాలు నడుపుతోంది. మరోవైపు కెనడాలో భారత్ దౌత్యవేత్తలకు ప్రమాదం పొంచి ఉందని సంజయ్ వర్మ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎయిరిండియా విమానాలకు ఖలిస్థానీ హెచ్చరికలు చేయడం కలకలం రేపుతోంది.ఈ పరిమాణాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారేలా కన్పిస్తున్నాయి. 1985లో ఎయిరిండియా విమానం కనిష్కపై ఉగ్రదాడిజరిగిన విషయం తెలిసిందే. లండన్‌మీదుగా కెనడా నుంచి భారత్‌కు వస్తున్న ఎయిరిండియా విమానం కనిష్క.. ఐరిష్ కోస్ట్ గాల్లో పేలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న329 మంది ప్రాణాలు కోల్పోయారు.

7-11Pg6exHMNWJQE:Layout 1 6/11/23 6:59 AM Page 1



# తిరుమల సమాచారం



## ఆధునిక టెక్నాలజీతో తిరుమలలో మరింత మెరుగ్గా పారిశుధ్యం

### కార్మికులను సన్మానించిన టిటిడి

**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. పర్యావరణ పరిరక్షణకోసం తిరుమలలో నిరంతరాయంగా 'శుద్ధి తిరుమల సుందర తిరుమల' కార్యక్రమం నిర్వ హిస్తామన్నారు. తిరుమలతోబాటు తిరుపతి లోని టిటిడి సంస్థల వద్ద మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ ఎలా చేపట్టాలనే విషయంపై నిపుణుల సూచనలు స్వీకరించేందుకు సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిపుణులు విచ్చేశారు. 'శుద్ధి తిరుమల సుందర తిరుమల' కార్యక్రమంపై తిరుపతి శ్వేతభవనంలో సోమవారం ఒకరోజు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ పుణ్యక్షేత్రం తిరుమలకు ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు వస్తున్నారని, ఇందుకోసం స్వచ్ఛతిరుమలను మరింతగా తీర్చిదిద్దేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించనున్నామన్నారు. మెరుగ్గా పారిశుధ్యం నిర్వహించడంలో కార్మికులు పూర్తిస్థాయిలో బాధ్యతగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా విధులు అంకితభావంతో నిర్వహించిన 12మంది కార్మికులను జెఇఒ సదాభార్గవి సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త జొన్నలగడ్డ శ్రీరామమూర్తి, స్వచ్ఛ ఆంధ్రకార్పొరేషన్ సలహాదారుడు డాక్టర్ జయప్రకాష్ సాయి,గ్రేటర్విశాఖ కార్పొరేషన్ అదనపు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ జెఎస్ఆర్ అన్నమయ్య, సింగపూర్ ప్లానెట్వైజ్ సంస్థ వ్యవస్థాపకుడు కె.అనిల్కుమార్, తిరుపతి నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ పి.రవి,టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## 19న మలయప్ప ఉత్సవర్లకు పుష్పయాగం, ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల, నవంబర్ 6ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మయలప్పస్వామికి ఈనెల 19వతేదీ ఆదివారం మధ్యాహ్నం పుష్పయాగ మహోత్సవం జరగనుంది. ఇందుకు 18వతేదీ శనివారం రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు అనంతరం దేవ దేవుడు శ్రీనివాసుడి ఉత్సవమూర్తులకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీ. 19వతేదీ ఉదయం ఆలయంలో మూలవిరాట్టుకు రెండవ అర్చన,రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణలోని కల్యాణోత్సవ మండ పంకు వేంచేపు చేసి అక్కడ పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం,పసుపు తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5 గంటలవరకు పలు రకాల సువాసనల పుష్పాలు, పత్రాలతో వేడుకగా శాస్త్రోక్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం స్వామి వారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. 19వతేదీ ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం రద్దయ్యాయి.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నా

### ఎమ్మెల్యే వెంకటరోశయ్య



**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందంగా ఉంటుందని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచిజరగాలి



### సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాసరాజు

**తిరుమల,నవంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు సీనియర్ ఐఎఎస్ అధికారి కెఎస్శ్రీనివాసరాజు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో జోరువాన

### జలమయమైన కాటేజీ ప్రాంతాలు

**తిరుమల,నవంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం, ఈశాన్యరుతుపవనాలు తోడవడంతో సోమవారం మధ్యాహ్నం తిరుమలలో జోరువర్షం కురిసింది. గత రెండురోజులుగా అడపాదడపా వర్షం కురుస్తోంది. సోమవారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచాయి. మధ్యాహ్నం జోరువానకు రవడంతో భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో వాతావరణంలో మార్పు వచ్చి చలిగాలులు వీస్తున్నాయి. తిరుమల కొండలను పొగమంచు కప్పేసింది. సాయంత్రం నుండి పూర్తిగా మంచుతో తిరుమలను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. చలివిపరీతంగా వుంది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.



# ముఖం చాటేసిన వరుణుడు, రైతు కంట కన్నీరు

## చెరువులన్నీ ఖాళీ: వ్యవసాయం ప్రశ్నార్థకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 6 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ఇరిగేషన్ శాఖ పరిధిలోని చెరువులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది వరుణుడు ముఖం చాటేశాడు. సాధారణంగా అక్టోబర్ నెలలో 230 మి.మీల వర్షాతం కురవాల్సి ఉండగా ఈ ఏడాది 16 మి.మీలు మాత్రమే వర్షం కురిసింది. కాగా నవంబర్ సాధారణ సగటు వర్షపాతం 332 మి.మీలు కాగా ఇప్పటి వరకు కేవలం 18.5మి.మీలుమాత్రమే నమోదైంది. ఇక్కడి వాతావరణ పరిస్థితి దృష్ట్యా అక్టోబర్లో కురిసే వర్షాలతో నేల బాగా తడిసి కాలువలు పారి నవంబర్ మాసంలో కురిసే వర్షాలతో చెరువులు నిండేది.అయితే ఈ ఏడాది ఆది నుంచి వర్షం కురవటం లేదు.

**తుఫానులు కూడా ఆదుకోలేదు:** గత దశాబ్దంగా ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల వర్షాలు కురవటం లేదు. బంగాళాఖాతంలో ఏర్పడే అల్ప పీడనాలు, తుఫాన్లుతో మాత్రమే వర్షాలు కురిసి చెరువులు నిండి పంటలు పండి గాదులు నిండుతున్నాయి. అయితే ఈ ఏడాది రుతుపవనాలే కాదు తుఫాన్లు కూడా ముఖం చాటేశాయి. దాంతో ఈ ఏడాది ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎత్తుభారంగామారింది. ఇప్పటికే బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ప్రాంతల్లో ఇడ్లి,దోసెలకు వాడే బుడ్డొడ్లు బియ్యం ఇప్పటికే మార్కెట్లో 38 నుంచి రూ.42వరకు పలుకు తుంది. ఈ ధరలు కిలో రూ 28 ఉండేది ఒక్క నెలలో కిలోపై 14 రూపాయలు పెరిగింది.



తొట్టంబేడు మండలంలో ఖాళీగా దర్శనమిస్తున్న గుండేలిగుంట చెరువు

**ఖాళీగా దర్శమిస్తున్న 917చెరువులు:** శ్రీకాళహస్తి ఇరిగేషన్ సబ్డివిజన్లో 917 చెరువు లున్నాయి.ఈ సబ్డివిజన్ పరిధిలో 11మండలాలు ఉన్నాయి. మూడు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కాళంగి,ఆరణియార్, స్వర్ణముః ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో చెరువులు ప్రాజెక్టుల పరిధిలో 1.06లక్షల ఎకరాల వ్యవసాయం సాగుతుంది. ఒక సీజన్లో పంట సాగు చేయటానికి కనీసం 20 టిఎంసిల నీరు అవసరం. ప్రస్తుతం చెరువుల్లో పరిస్థితి పరిశీలిస్తే చెరువులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయని ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్ తెలిపారు. అయితే ప్రస్తుతం తెలుగుగంగ పరివాహక ప్రాంతంలోని సుమారు 30 చెరువుల్లో తప్ప మిగిలిన చెరువుల్లో కేవలం 25శాతం నీరుమాత్రమే ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దాంతో శ్రీకాళహస్తి, సత్యవేడు, కెవిబిపురం, తొట్టంబేడు,ఏర్పేడు మండలాల్లోని చెరువులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మరి ఈ ఏడాది వ్యవసాయం సాగేదెట్టా? అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అయితే బావులు, బోర్ల కింద వ్యవసాయం తప్ప చెరువుల కింద వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది.

# పేదల సంక్షేమమే వైఎస్సార్సీ ధ్యేయం

### టిడిపి మాయమాటలను నమ్మి మోసపోవద్దు

### రానున్న ఎన్నికల్లో కెపి నాగార్జునరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### మేధావుల సభలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



సోమవారం మార్కాపురంలో జరిగిన మేధావుల సభలో మాట్లాడుతున్న విజసాయిరెడ్డి

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ఆదరించేలా మేధావులు తమ వంతు కృషి చేయాలని కోరారు. మార్కాపురం పట్టణంలోని జార్జి ఫామ్స్ కళాశాలలో సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మార్కాపురంలోని డాక్టర్ శామ్యూల్ జార్జి ఫామ్స్ కళాశాలలో సోమవారం జరిగిన మేధావుల సభలో విజయసాయిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని జగన్మోహన్రెడ్డి నెరవేర్చడం జరిగిందని, మరింత ఆదరించి మళ్లీ అధికారం చేపట్టేలా ప్రతిఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. టీడీపీ మాయమాటలు నమ్మవద్దని, పచ్చ పత్రికల విష ప్రచారాలకు, టీడీపీ మాయ మాటలు నమ్మవద్దని హితవు పలికారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరో సారి కేపీ నాగార్జునరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సీటు ఎవరికి వస్తుందోనన్న మీమాంసకు విజయ సాయిరెడ్డి తెరదించారు. రాష్ట్రంలో ఎన్నో సం క్షేమ పథకాలను అమలు చేసి దేశానికే ఆద ర్శంగా నిలివడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చినఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేలా నాలుగున్నరేళ్లుగా సీఎం ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం మార్కాపురం పట్టణంలో విజయసాయిరెడ్డి నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో సాగిన భారీ ర్యాలీకి అనూహ్యస్పందన లభించింది. అనంతరం గడియారస్తంభం వద్ద జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వక్తలు ప్రజలకు తెలియజేశారు.

## అందుబాటులోకి మునుమాక- సాతులూరు రెండో రైల్వేలైన్

### రాయలసీమ జిల్లాల నుంచి విజయవాడ,విశాఖ, కోల్కత్తా వైపు మరిన్ని రైళ్లకు అవకాశం

**విజయవాడ,నవంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా మునుమాక నుంచి నరసరావుపేట మీదుగా సాతులూరు వరకు 16.6 కిలో మీటర్లు రైల్వేలైను అందుబాటులోకి వచ్చింది.విజయవాడ డివిజన్ రైల్వే అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు.గుంటూరు- గుంతకల్లు మధ్య రెండో రైల్వే లైన్ నిర్మాణం,విద్యుదీకరణలో భాగంగా పల్నాడు జిల్లాలోని మునుమాక నుంచి నరసరావుపేట మీదుగా సాతులూరు వరకు 16.6కిలో మీటర్లు లైన్ రైల్వే శాఖ పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చింది.గుంటూరు నుంచి ప్రకాశం జిల్లాలోని జగ్గంబొట్ల కృష్ణాపురం వరకు 176 కిలో మీటర్లు రెండోలైన్,విద్యుదీకరణ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది.గుంటూరు -గుంతకల్లు మధ్య 401 కిమీటర్లు మేర రెండో లైన్ నిర్మాణం,విద్యుదీకరణ ప్రాజెక్ట్ 2016-17లో మంజూరైంది.ఇప్పటి వరకు నల్లపాడు- సాతులూరు మధ్య 32 కిలో మీటరు,మునుమాక-జగ్గంబొట్ల కృష్ణాపురం మధ్య 122కిమీటర్లు ,బేతంచెర్ల- మల్కాపురం మధ్య కిలోమీటరు,



డోన్-గుంతకల్లు మధ్య 68 కి,మీటర్లు కలిపి 245 పూర్తయింది.ఇక ఇప్పుడు మునుమాక- సాతులూరు మధ్య రెండో లైను పూర్తి అయింది.దీంతో మొత్తం 261.6 కిమీటర్లు అందుబాటులో వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వివరించారు.ఈ మార్గంలో రైళ్ళ వేగాన్ని పెంచేందుకు కొత్త రైలు నడిపేందుకు రాయలసీమ జిల్లాల నుంచి విజయవాడ,విశాఖ,కోల్కత్తా వైపు మరిన్ని రైళ్ళు నడిపేందుకు అవకాశం ఏర్పడింది.

# వెనుకబడిన వర్గాల వారికి ప్రాధాన్యతే వైఎస్సార్సీ లక్ష్యం

### బిసి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు సామాజిక సాధికారత కోసం బస్సుయాత్ర



సోమవారం కాకినాడలో సామాజిక సాధికార యాత్ర వివరాలను తెలియజేస్తున్న మంత్రులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద బడుగు బలహీన వెనుకబడిన వర్గాల వారికి ప్రాధాన్యత ఇవ్వడమే వైసిపి పార్టీ లక్ష్యం అని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ కులం, మతం, ప్రాంతం చూడకుండా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. 2024లో జగన్ అవసరం ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తెలియజేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సాధికార బస్సు యాత్రను రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో నిర్వహిసు_న్నట్లు వారు చెప్పారు. సామాజిక సాధికార బస్సు యాత్ర సభ కాకినాడ రూరల్లోని సర్పవరం సెంటర్లో సోమవారం సాయంత్రం జరుగుతోందని అందుకు సంబంధించి వీరు సభ విషయాలను కాకినాడలోని ఆర్అండ్బి అతిథి గృహంలో వివరించారు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు, విశ్వరూప్, వేణలు మాట్లాడుతూ కులం, మతం వంటివి చూడకుండా పథకాలు అందించడం లక్ష్యంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. చేసిన కార్యక్రమాలు వివరించి జగన్ పాలన తిరిగి అవసరమంటూ ఈ బస్సు యాత్రలో ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం చంద్రబాబు హయాంలో కులమంటే చంద్రబాబు కులం వారిని గుర్తించడమేనని ప్రస్తుత సీఎం జగన్ వెనుకబడిన వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చి మంత్రులుగా ఉన్నత స్థానాలకు తీసుకు రావడం లక్ష్యంగా ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అర్హులకు అందిన పథకాలు వివరించడం గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని ప్రస్తుతం బడుగులకు జరుగుతున్న న్యాయాన్ని వివరించేందుకు ఈ యాత్రను చేస్తున్నట్లు తెలిపారు. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలను నలుగురు బీసీలతో భర్తీ చేసి వెనుకబడిన వర్గాలలో ఎనలేని బంధాన్ని సీఎం జగన్ వేసుకున్నారన్నారు. చంద్రబాబు హయాంలో మత్స్యకారులను, నాయి బ్రాహ్మణులను, ఎస్సీలను కించపరిచారని చెప్పారు. ప్రస్తుత సీఎంజగన్ హయాంలో ఇటువంటి వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత స్థానాలను కట్టబెడుతున్నట్లు తెలిపారు. సామాజిక సాధికార సభను విజయవంతం చేయాలని ముత్యాల నాయుడు, విశ్వరూప్, వేణులు కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్కి జగన్ ఎందుకు కావాలంటే అనే బుక్లెట్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంపిలుగా వంగా గీత, మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, పెండెం దొరబాబు, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్,రాష్ట్రహౌసింగ్కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు,జిల్లాపరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,కాకినాడ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ గీసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరిది క్రిమినల్ స్వభావం


### కేసులు త్వరితగతిన పరిష్కారానికి సంస్కరణలు తేవాలి

### రాష్ట్రంలో అనైతిక రాజకీయ పొత్తులు: ఎంపీ విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి** పురందేశ్వరి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారని, దేశ వ్యాప్తంగా కోట్ల సంఖ్యలో పేరుకుపోయిన కేసులు త్వరిగతిన పరిష్కారమయ్యేలా సంస్కరణలు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని, అలా కాకుండా బెయిల్ రద్దు చేయమని కోరడం వెనుక ఆమె క్రిమినల్మైండ్ అర్థం చేసుకోవచ్చని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈమేరకు ఆయన సోమవారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు.పురందేశ్వరి స్వభావం, ఆలోచనల్లో ఏదో పొరపాటు ఉందని తెలుస్తోందన్నారు. కోర్టు కేసులేమీ ఆస్తికాదని, వాటిని ఎవ్వరూ తమ వద్ద ఉంచుకోవాలని కోరుకోరని, సాధ్యమైనంత తొందరగా వాటి నుంచి బయటపడాలని కోరుకుంటారన్నారు. పురందేశ్వరి అధికార పార్టీలో కీలక స్థానంలో ఉన్నందుకు కేసులు సత్వర పరిష్కారానికై సంస్కరణలు తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. అది ఆమె చేతుల్లోనే ఉందని, ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ చేతుల్లోనే ఉందన్నారు. బెయిల్ రద్దు చేయమనడంలో ఎంతమాత్రం అర్థం లేదన్నారు. నమ్మకద్రోహం అనేది పురందేశ్వరీ వ్యక్తిత్వంలోనే ఉందని ఆయన ఆరోపించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇటు సంక్షేమంలో అటు అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో నైతిక విలువలులేని రాజకీయ పొత్తులు నడుస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఒకరకంగా,ఆంధ్రాలో మరో రకంగా రాజకీయ పొత్తులు ఉంటున్నాయని, ఎవరికీ అర్థంకాని రీతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోదని, భవిష్యత్తులో కూడా పొత్తు పెట్టుకోదని చెప్పారు.

# రోడ్డెక్కి సవాల్ విసురుతున్న మొసలి:చల్లబడిపోతున్న అధికారులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 6, ప్రభాతవార్త:** దమ్ముంటే నన్ను పట్టుకోండటూ మొసలి సవాలు విసురుతోంది. తాను చల్లపల్లి ప్రధాన పంట కాలువలోనే ఉన్నానంటూ రోడ్డెక్కి మరీ నిరూపించింది. జబ్బలు చరిచే ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మాత్రం మొసలి సవాల్ను స్వీకరించలేక చల్లబడిపోతున్నారు. మొసలి కనిపించిందని ఎవరైనా చెబితే మాత్రం అక్కడకు చేరుకుని మాటలను తూటాల్లా పేలుసు_న్నారే తప్ప మొసలిని బంధించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంలేదు. దాంతో ఈ మొసలి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అక్టోబర్ 8వ తేదీన అమలాపురం రూరల్ మండలం నడిపూడి లాకుల సమీపంలో మొసలి



సంచరిస్తుందంటూ అధికారులు ప్రకటన విడుదల చేశారు. మరల ఎర్ర వంతెన చల్లపల్లి ప్రధాన పంట కాలువలో చక్కర్లు కొడుతుందంటూ ప్రచారం జరగడంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మొక్కుబడిగా అక్కడ వలకట్టారు. దాంతో ఆ మొసలి మరింతగా రెచ్చిపోయింది. హద్దులు దాటింది. సమనస లాకులు వద్ద రోడ్డెక్కి మరీ హల్ చల్ చేసింది. ఆ సమయంలో ఈ మొసలిని చూసిన బడుగు అర్జున్కుమార్, గాలి సుబ్రహ్మణ్యంలు వెంటనే స్పందించారు. 100కు కాల్ చేసి సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకునే సరికి ఆ మొసలి కాస్త మరల కాలువలోకి జారుకుంది. దాంతో మేల్కొన్న ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మరోసారి సమనస లాకుల వద్దకు చేరుకున్నారు. అప్పటికే వందలాది మంది జనం అక్కడ గుమ్మిగూడారు. మొసలిని బంధించేందుకు ఒక బోన్ను తీసుకువచ్చారు. నీటి ప్రవాహాన్ని తగ్గించే ఏర్పాట్లు చేపట్టారు. ఇంతలో ఢీల్లీ ,, పబ్లిక్ స్కూల్ సమీపంలో మొసలి సంచరిస్తుందంటూ సమాచారం అందడంతో అక్కడ కాలువలో బోన్ ఏర్పాటు చేశారు. ఒక కాలువలోని మొసలినే ఈ అధికారులు పట్టుకోకపోతే ఇక ప్రజల ప్రాణాలను ఏమీ కాపాడతారంటూ అక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరూ సెటైర్లు వేశారు.

# మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**రికార్డు స్థాయిలో పూజలు: అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 25వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ సాగర్బాబు, పర్యవేక్షించారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 179మందిని అనుమతిం చారు.దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనం చేసుకున్నారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 67 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 2 జరిగినట్లు తెలిపారు.అర్చనలు 117, గోపూజలు 45 కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 4029 జరిగినట్లు తెలిపారు. కాగా కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు 1717 మంది కొనుగోలు చేసి దర్శించుకున్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 7 నవంబర్ 2023
7




## పురంధేశ్వరిది క్రిమినల్ స్వభావం


11లో

కేసులు త్వరితగతిన పరిష్కారానికి సంస్కరణలు తేవాలి -తండ్రిని కాటికి పంపిన పురంధేశ్వరీ, పార్టీలు మారడం ఒక లెక్కా -రాష్ట్రంలో అనైతిక రాజకీయ పొత్తులు : ఎంపీ విజయసాయి రెడ్డి

కార్పొరేట్‌కు ధీటుగా

## కేజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు


11లో

## జివిఎంసీలో జగనన్నకు చెబుదాంకు 83వినతులు

నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

నిర్ణీత సమయంలో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కారించాలని జివిఎంసీ అధికారులకు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆదేశించారు సోమవారం ఆమె జివిఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో పాల్గొని అర్జీలను మిగతా 11లో

## మిందిలో వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం


11లో

ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి



## గాజువాకలో అశేష జనసందోహం నడుమ సామాజిక సాధికార యాత్ర


11లో

## అవంతి కళాశాలలో ఇండక్షన్ మీట్



విశాఖపట్నం నవంబర్ 6, ప్రభాతవార్త

అవంతి కళాశాలలో 6 నవంబర్ న కళాశాల లో మొదట సంవత్స రంలో ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భీమిలి శాసనసభ్యులు మాజీ పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ రాష్ట్ర పారిశ్రామిక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గౌరవ అతిధిగా అనకాపల్లి జిల్లా సూరిండెంట్ ఆఫ్ పోలీస్ కే వీ మురళీకృష్ణ ముఖ్య అతిధులుగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ విశాఖ ఎన్ఎస్‌టిఎల్ అసోసియేషన్ డైరెక్టర్ విశాఖ ఐఈఐ లోకల్ మిగతా 11లో

జిల్లా కలెక్టర్ కార్యాలయంపై

## ముదపాక దళిత రైతుల దాడి

పోలీసులు, కలెక్టరేట్ ఎలర్ట్ -కలెక్టర్, ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్


11లో



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను తెలుసుకోవాలని మొదలుపెట్టిన ప్రజాసంకల్ప యాత్ర సోమవారం నాటికి 6 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విశాఖపట్నం జిల్లా పార్టీ ఆఫీస్‌లో పార్టీ నాయకులు సమక్షంలో కేకు కేట్ చేసి శుభాకాంక్షలు ప్రాంతీయ సమన్వయకర్త డా.వైవి సుబ్బారెడ్డి తెలియజేశారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

## మొదలైన హెటిరో పైప్ లైన్ల పనులు


10లో

మోహరించిన పోలీసు బలగాలు



తూర్పు నియోజకవర్గంలో ప్రజా సంకల్ప యాత్రకు

## ఆరేళ్లు పూర్తయిన నేపథ్యంలో సంబరాలు

తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి


11లో

వరల్డ్ క్రాస్ బోర్డు షూటింగ్ క్రీడాకారుడు

## సాయి కౌశిక్‌కు అభినందనలు

విశాఖ పార్లమెంట్ సభ్యులు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ


11లో

## శ్రీప్రకాష్‌లో ఘనంగా ప్రారంభమైన రిమ్ జిమ్-2023


11లో



emtpy file:Layout 1 6/11/23 6:22 AM Page 1



# ఉపాధిహామీ పనులుతో ఆర్దికాభివృద్ధి చెందాలి

## యంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త

ఉపాధిహామీ పనులు వలన దినసరి వేతనంతో బాటు పొలాలు, పుంతరోడ్డు అనేక ఉపయో గపడే పనులను చేసుకుని ప్రతీ ఒక్కరూ ఆర్దికా భివృద్ధి చెందాలని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం అల్లూరిజిల్లా రాజవొమ్మంగి సచివాలయం వద్ద ఉపాధిహామీ 2024..25సం. పనుల గుర్తింపు మొదటి గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఉపాధిహామీ దినసరి వేతనం పెరగిందని, నిర్ణీత ఉపాధి పనిదినాలను పూర్తి చేసుకోవా లన్నారు. ఏపిఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో భూమి అభివృద్ధి పను లు, పుంతరోడ్లు, పంటకా లువలు, చెరువులు అనేక రకాలు పనులు చేసుకోవచ్చునని తెలిపారు. 10 తేదీన రెండో గ్రామసభలో పనులు గుర్తింపు జరుగుతుందన్నారు. ఉపాధిహామీలో జీడిమామిడి తోటలు పెంప కం వలన శాశ్వత ఆదాయం చేకూరుతుందని వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, ఏపిఓ సురేష్‌కుమార్, దాట్ల వెంకటేష్‌రాజు, వారు మెంబర్లు బొర్రా వెంకటరమణ, ఈకా అచ్చిరాజు, మాజీ సర్పంచ్ కనిగిరి దుర్గాప్రసాద్, సచివా లయ కన్వీనరు కనిగిరి వీరబాబు, వైసిపి యువజన అద్యక్షులు నాగులపల్లి కుశరాజు, టిఏ దాని శ్రీని వాస్ రెడ్డి, పీల్డ్‌అసిస్టెంట్లు కలింకోట కుమార్, సోముల వెంకటేశ్వర్లు, ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు.

# రెండు పంచాయతీల్లో సమస్యలపై జిల్లాకలెక్టర్‌కు సర్పంచులు వినతలు

రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి, గడుఓకుర్తి పంచాయతీల్లో రహదా రులు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడులు సోమవారం పాడేరు కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రాలను ఇచ్చి సమస్యలను వివరించామన్నారు. జడ్డంగి గ్రామం నుండి చిన్నయ్యపాలెం, జమ్మిచావిడి మీదుగా సింగంపల్లి (తంటికొండ పంచాయతీ ) కలిపే రహదారికి బిటి రహదారి కావాలని, జడ్డంగి మడేరు ఆనకట్ట ఆయుగర్భంలో పూడికతీత, కుడి, ఎడమ కాలువలు పూడికతీతను తీయించడం వలన రాజవొ మ్మంగి, అడ్డతీగల మండలాలకు చెందిన 2,500 ఎకరాల సాగు భూమికి నీరు అందుతాదని మరొక అర్జీని ఇచ్చామన్నారు. జెడ్డంగి గ్రామానికి చేర్చి ఉన్న కొండపై నిరుపేదలకు ఇళ్ళస్థలాలు ఇప్పించాలని కలెక్టరును కోరామని సర్పంచ్ మురళీకృష్ణ అన్నారు. గడుఓకుర్తి పంచాయితీ దోనెలపాలెం.. గొబ్బిల మడుగు గ్రామాల మద్య 1,100 మీటర్ల రహదారి అసంపూర్తిగా అటవీశాఖ అభ్యంతరాలు వలన ఉండిపోయిందని, ఈరహదారి పూర్తి అయితే రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల మద్య రాకపోకలకు అనువుగా ఉంటుందని సర్పంచ్ చంద్రుడు కలెక్టర్‌కు వివరించారు. బోనంగిపాలెం.. బూసిలిపాలెం గ్రామాల మద్య గ్రావెల్ రోడ్డు అవసరమని వినతిపత్రం ఇచ్చినట్లు సర్పంచ్ చంద్రుడు తెలిపారు.

# లాగరాయిలో మూడు సిసి రోడ్ల పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వంలో రూ.20లక్షలు వ్యయంతో మంజూరైన మూడు సిసి రోడ్ల పనులను సోమవారం సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి అద్యక్షతన కార్యక్రమం జరిగింది. మొదటిగా వినాయకుడు గుడి నుండి ఆటపాకల పెద్దకాపు ఇంటివరకూ పనులను ముఖ్యఅతిధులుగా విచ్చేసిన దాట్ల వెంకటేష రాజు, వంతు బాలకృష్ణ, బొడ్డు వెంకటరమణలు ప్రారంబించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గణిలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, లాగరాయి మాజీ సర్పంచ్ వంతు బాలకృష్ణ, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ బొడ్డు వెంకటరమణ, పంచాయతీ ఉపసర్పంచ్ పండా నరేష్, వీరం రెడ్డి బాబ్జి, సొర్లం బుజ్జి, బొడ్డు సత్యానందం, చెన్నాడ వెంకన్న, వార్డుమెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# 8న జెడ్డంగి పంచాయతీలో గడప గడపకూ మన కార్యక్రమం

## మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త

ఈనెల 8తేదీన అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీలో గల చిన్నయ్యపాలెం, జమ్మిచావిడి, రేవటిపాలెం గ్రామాల్లో జరిగే గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరుతున్నారు.

# రాజవొమ్మంగిలో క్రైస్తవుల శాంతి ర్యాలీ




రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో సోమవారం క్రైస్తవులు శాంతియుత ర్యాలీని నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మసెంటర్ నుండి అల్లూరి జంక్షన్ మీదుగా తహాశీల్దారు కార్యాల యం వరకూ ర్యాలీ సాగింది. రాజవొమ్మంగి తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి పాస్టర్లు వినతిపత్రాన్ని ఇచ్చారు. సిఐటియు నాయకులు తాటితూరి శ్రీనివాస్ పాస్టర్లు ర్యాలీకి సంఘీభావం తెలిపారు. ఈసందర్బంగా పాస్టరు చంటిబాబు మాట్లాడుతూ క్రైస్తవులకు స్మశానవాటిక, కమ్యూనిటీ హాలు కావాలని అన్నారు. ఈవివరాలను అర్జీద్వారా తహాశీల్దారుని కోరామన్నారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు చంటిబాబు, జకరయ్య, ప్రకాశ్, ప్రేమభూషణం, ఇమ్మానియేలు, శాంతకుమారి, మేషేరాజు, జోషఫ్, సత్తిబాబు, సంజీవరావు, కె.రాజబాబు పాల్గొన్నారు.

## నేడు నాలుగు మండలాల్లో విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి, గంగవరం, అడ్డతీగల, వై.రామవరం మండలాలకు ఏడో తేదీ మంగళవారం ఉదయం 10 గంటలు నుండి మద్యాహ్నం రెండు గంటలు వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని ఇఇ యం.డి.యూసఫ్ తెలిపారు. నేషనల్ హైవే రహదారి పనుల్లో భాగంగా జరిగే ఈకార్యక్రమానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

# రెండు బల్బులు వినియోగిస్తున్న గిరిజనుడి ఇంటికి

## -రూ-1,05,352 విద్యుత్ బిల్లు - బిల్లుపట్టుకుని షాక్ గురైన గిరిజనుడు





పాడేరు,నవంబర్6,ప్రభాతవార్త:

ఆ గిరిజనులు ఇంటికి ఏసీలేదు..ఫ్రిజ్‌లేదు..ఫ్యాన్ కూడా లేదు అయినా ఆ ఇం టికి ఒక లక్ష,ఐదువేల మూడు వందల యాభై రెండు రూపాయలు విద్యుత్ బిలుమ్మ రావడంతో ఇంటి యజమాని గిరిజనులు విద్యుత్ బిల్లు చూసి కరెంట్ షాక్ కొట్టినట్టయింది. వివరాల్లోకి వెళితే..పాడేరు మండలం వనుగుపల్లి పంచా యితీ చింతగున్నలు గ్రామానికి చెందిన పాంగి సుందరరావు పెంకిటిళ్లులో ఐదుగురు కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు.ఒకే ఇంటిలో రెండు గదులు ఉండగా 2 రెండు గదుల్లో ఒక్కొక్క బల్బు మాత్రమే ఉన్నాయి.ఈ రెండుబల్బులకు అక్షరాల లక్ష ఐదువేల,మూడు వందల యాభై రెండు రూపాయలు ఒక్కనెలలో రావడంతో పాంగి సుందరరావు అవాక్కయ్యాడు.బిల్లులు అధికంగా రావడంతో ఏం చేయాలో తెలియక విద్యుత్ బిల్లును పట్టుకొని దిక్కులు చూస్తున్నాడు.ఈ బిల్లు కట్టలేక లబోదిబోమంటున్నాడు.అంతే కాకుండా అధిక విద్యుత్ బిల్లులు గత ఐదు నెలలుగా వస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారులకు మెరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడేలేరని అధిక విద్యుత్ బిల్లు వచ్చిన ఇంటి యజమాని సుందరరావు ఆవేధన వ్యక్తం చేసారు.విద్యుత్ బిల్లు అధికంగా రావడంతో పాంగి సుందరరావు సిపిఎం పార్టీ ప్రజా రక్షణ భేరీ కార్యక్రమంలో భాగంగా ఆగ్రామానికి మండల కమిటీ కార్యదర్శి ఎల్.సుందరరావు వెళ్లగా తనకు వచ్చిన అధిక విద్యుత్ బిల్లును చూపించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరాడు.ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ కార్యదర్శి ఎల్.సుందరరావు మాట్లాడుతూ 200 యూనిట్లు విద్యుత్ కాల్చిన గిరిజనులకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని ప్రకటనలు చేయడమే తప్పా వారికి విద్యుత్ బిల్లులు ఇస్తూ వారి వద్ద నుంచి బిల్లులు వసూళ్లు చేస్తున్నారని గత ఐదు నెలలుగా ఈ విధంగా బిల్లులు వస్తున్నా అధికారులకు వినియోగదారులు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించడం దారుణమని సుందరరావు ఆవేధన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి అధికంగా వస్తున్న విద్యుత్ బిల్లులను సరిచేసి గిరిజనులకు న్యాయ ం చేయాలని సుందరరావు డిమాండ్ చేసారు.

# బాదములతో మధుమేహ నిర్వహణ సాధ్యం

జగదాంబ, నవంబర్ 6, ప్రభతవార్త

బాదములతో మధుమేహ నిర్వహణ సాధ్యపముతుందని పలువురు ఆహర రంగ ప్రతినిధులు వ్యాఖ్యానించారు. నవంబర్ 14,2023న ప్రపంచ మధుమేహ దినోత్సవం సందడి సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో వారుమాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అందరిదృష్టి మధుమేహ మహమ్మారి వైపు మళ్ళిందని, దయాబెటిస్ క్యాపిటల్‌గా భారతదేశం, ఈ సమస్యకు కేంద్రబిందువుగా ఉందన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ మధుమేహ దినోత్సవం టైప్ 2 మధుమేహం ప్రమాదాన్ని అర్థంచేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. అధ్యయనాల ప్రకారం భోజనానికి 30 నిమిషాల ముందు 20 గ్రాముల బాదంపప్పును తీసుకోవడం వల్ల వ్యక్తులలో బ్లడ్‌షుగర్ స్థాయిలు మెరుగుపడతాయన్నారు. 23.3 శాతం (30లో ఏడుగురు) ప్రీ డయాబిటెస్ రోగులు ఆరోగయంగా ఉంటాన్నారు. దీని ద్వారా రక్తంలో చక్కెర సాధారణ స్థాయికి తిరిగి వచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు.

# వైసిపి సంక్షేమపథకాలు..ప్రజలజీవితాల్లో వెలుగులు!

## 'గడపగడపకు' కార్యక్రమంలో పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి



కొయ్యూరు, నవంబర్6, ప్రభాతవార్త

సిఎం జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభు త్వం అమలుచేస్తున్న సంక్షేమపథ కాలు, రాష్ట్రప్రజల జీవితా ల్లో వెలుగులు నింపుతోందని పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభా గ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలం లోని వెలగలపాలెం గ్రామసచివాల యం పరిధిలోని కొత్తపాలెం, వెలగల పాలెం, రావిమానుపాలెం, సీకాయిపాలెం గ్రామాల్లో నిర్వహించిన 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సుమారు 200గడపలకు వెళ్లిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడపగడపలో ప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైసిపిప్రభుత్వం సంక్షేమపథకాల రూపంలో ప్రజలకు చేకూర్చిన ఆర్థికలబ్ధిని గణాంకాలతో సహా ప్రజలకు వివరించారు. స్థానికులు విన్నవించిన కొన్ని సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించారు. ఆర్థికపరమైన మిగతా సమస్యలను పరిష్కరించ డానికి కృషిచేస్తానని ఆమె హామీఇచ్చారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న సిఎం జగన్ ను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. గత టిడిపిప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమంరూపంలో అందించాల్సిన సొమ్మును టిడిపినేతలు పందికొక్కుల్లా దోచుకుతిన్నారని, ఫలితంగా ఇప్పుడు టిడిపిఅధినేత చంద్రబాబు ఊచలు లెక్కబెడు తున్నా రన్నారు. గతప్రభుత్వంలో ప్రజలకు ఇక్కసెంటు భూమి ఇచ్చిన సంధర్భాలులేవని, కాని ఇప్పుడు సిఎంజగన్ లక్షలాదిమందికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీచేసారన్నారు. ఆరోగ్యసురక్షతో ప్రతికుటుంబానికి నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నామని ఆమె తెలిపారు. సచివాలయ, గ్రామవాలంటీరు వ్యవస్థలతో ఇంటివద్దకే పౌరసేవలు అందిస్తున్న వైసిపిప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇరువాడ రత్నకుమారి, ఎంపిటిసి లోకులసోమగాంధీ, జిల్లాగ్రీవెన్‌సెల్ అధ్యక్షు లు గొడ్డేటిమహేష్, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పనవెం కటర మణ, మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజు లమ్మ, బిసిడైరెక్టర్ గాడినా గమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, సర్పంచులు కిముడుసత్యనారాయణ, పొట్టికశ్రీను, పొట్టికభవాని, ఇరువా డసత్యనా రాయణ, సుర్లసత్యనారాయణ, తూబూరు వెంకటేష్, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్లసూరిబాబు, నేతలే కొర్రాతిరుపతి, సంపరిత్రిమూర్తులు, సద్దాసావిత్రి, ఎంపిటిసి మల్లేశ్వరి, సర్పంచ్ సుర్లచంద్రరావు, జిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలాపు సూరిబాబు, రీమెల గంగాధర్, మండల బూత్‌కన్వీనర్ పొట్టికపోతురాజు, పెట్లగాంధీ, కాళ్లవనంబాబు, పాటిశేఖర్, ఎఎంసి డైరెక్టర్ అచ్యుత్, గాడిఅచ్చిరాజు, రామ్మూర్తి, రామ రాజు, బుక్కచంటి, బిత్తరికళ్యాణం, కొండలరావుల తోపాటు ఎంపిడిఒ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎంతో సాహసోపేతం..'రీసర్వే' నిర్ణయం!

## పట్టాలపంపిణీలో పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి



కొయ్యూరు, నవంబర్6, ప్రభాతవార్త

సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం తీసుకున్న రీసర్వే నిర్ణయం ఎంతో సాహసోపేతమని పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అభివర్ణిం చారు. సోమ వారం మండలంలోని డౌనూరు, మూల పేటలలో నిర్వహించిన రీసర్వే పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి పట్టాదారులకు రిసర్వే పట్టాదారుపాసుపుస్తకాలను అందజేసారు. ఈ సంధర్భంగా 175మంది రైతులకు ఎమ్మెల్యే పట్టాలను పంపిణీచేసారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలు తనహయాంలో ఈ రూపంలో పరిష్కారమవడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. గిరిజను లందరి తరపున సిఎంజగన్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఎన్నోఏళ్లుగా భూమిపట్టాలకోసం రైతులు పోరాటాలుచేస్తూ వచ్చారని, ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాల రూపంలో రైతుల కలలను సిఎంజగన్ సాకారం చేసారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నిమండలాలకంటే పాడేరు ఐటిడిఎపరిధిలోని 11మండలాల్లో పట్టాలపంపిణీ అత్యధికంగా చేయడం జరిగిందన్నారు. ఎటువంటి వివాదాలు లేకుండా రీసర్వేపట్టాల పంపిణీకి శ్రీకారంచుట్టిన రెవెన్యూ సిబ్బందిని ఆమె అభినందించారు. అన్నివర్గాల వారికి పారదర్శకపాలన అందిస్తున్న సిఎంజగన్‌ను గుర్తించాలన్నారు.

**ఈసారి ఓటు అడిగేహక్కు వైసిపికే..:**

ఈసారి ప్రజలను ఓటు అడిగేహక్కు కేవలం వైసిపినేతలకే ఉందని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అన్నారు. ఇంతకాలం అద్భుతపాలన అందిస్తున్న జగన్‌ను ఓడించడానికి రాష్ట్రంలోని పలుపార్టీలు ఏకమవుతు న్నాయని, ఆపార్టీలు ప్రజలకు చేసిందేమీలేదన్నారు. అటువంటి నేతలు వచ్చినప్పుడు ఎలా సమాధానం చెప్పాలో ప్రజలకు తెలుసునన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావులవెంకటలక్ష్మి,పొట్టికభవాని, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పన వెంకటరమణ, మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సచివా లయ కన్వీనర్ బండిసు ధాకర్, సర్పంచులు కిముడుసత్యనారాయణ, పొట్టికశ్రీను, ఇరువాడసత్య నారా యణ, సుర్లసత్యనారాయణ, తూబూరు వెంకటేష్, వైస్ఎంపిపి అంబటి నూకాలమ్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్లసూరిబాబు, నేతలే కొర్రాతిరుపతి, సంపరిత్రిమూర్తులు, సద్దాసావిత్రి, ఎంపిటిసి మల్లేశ్వరి, సర్పంచ్ సుర్లచంద్రరావు, జిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలాపుసూరిబాబు, రీమెలగంగా ధర్, మండల బూత్‌కన్వీనర్ పొట్టికపోతురాజు, పెట్లగాంధీ, కాళ్లవనంబాబు, పాటిశేఖర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, గాడిఅచ్చిరాజు, రామ్మూర్తి, రామరాజు, బుక్కచంటి, బిత్తరికళ్యాణం, కొండలరావులతోపాటు ఎంపిడిఒ లాలంసీత య్య, తహశీల్దార్ తిరుమలరావు, ఆర్ఐ. సర్వేయర్, విఆర్వోలు, రెవెన్యూసి బ్బంది, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# డాన్స్ లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు అభినందనలు



అరకులోయ, నవంబర్ 6, ప్రభాతవార్త:

ముంబాయి లో గత నెలలో జరిగిన యూత్ ఎక్స్ చేంజ్ ప్రోగ్రాం లో డాన్స్ పోటీల్లో ప్రథమ స్థానం లో నిలిచిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ మరియు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులను సోమవారం ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ యూత్ ఎక్స్ చేంజ్ డాన్స్ పోటీల్లో విద్యార్థులు గిరిజన సాంప్రదాయ నృత్యం దింస్సా ను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ పిఓ లు పి నాగ బాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి లు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం వలన ఎంతో ఉత్సాహం గా ఉంటారని, మరింత జ్ఞాన సము పార్జన చేయవచ్చు నన్నారు.కాగా డాన్స్ పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన విశాఖ ఎన్వైకె యూత్ అదికారి జి మహేశ్వర రావు కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# గిరి గ్రామాల్లో వాలీబాల్ కిట్లు, మందులు పంపిణీ చేసిన పోలీసులు

అరకులోయ, నవంబర్ 6, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలోని ఇరగా యి, సబక, చిల్లిబడి, తోటవ లస, బొండగుడ, వలిదివసన, దవడగుడ, కిక్కిరిగుడ, లోతేరు గిరిజన గ్రామాలను సోమవారం స్థానిక ఎస్ఐ సంతోష్ సందర్శించి అక్కడ యువ తకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేసారు. అలాగే గ్రామస్థులకు మందులను అందజేసి ఆరోగ్య పరిస్థిలును, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా గ్రామాల్లో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి యువత చెడు మార్గం లో నడవకుండా ఉండేలా చేతన్య పరిచారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలు కు లోనుకాకూడదని, అక్రమ రవాణా వంటివి చేయకూడదన్నారు. అక్రమ రవాణా కు పాల్పడిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# పాదయాత్రలో సమస్యలు పరిష్కారంతో నేడు ఇంటింటా సంక్షేమం

## మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ



రాజవొమ్మంగి, నవంబరు 6, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రలో గుర్తించిన సమస్యలు నేడు పరిష్కారంతో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాలతో ఆనం దంగా ఉన్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామ కృష్ణ అన్నారు. నవంబరు ఆరో తేదీ నాటికి వైయస్. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసి ఆరేళ్ళు పూర్తి అయిన సందర్భంగా అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేం ద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలను వేసి పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలను జరుపుకోవడం జరి గింది. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, జిల్లా కార్య దర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యువజన అద్యక్షులు నాగులపల్లి కుశరాజు, మండల మహిళా అద్యక్షురాలు చీడిపల్లి శాంతకుమారి, మాజీ సర్పంచులు చీడిపల్లి అప్పా రావు, కనిగిరి దుర్గాప్రసాద్, సచివాలయ కన్వీనర్లు చింతల పూడి వెంకటరమణ, కనిగిరి వీరబాబు, మోర్త అప్పారావు, పండూరి బుజ్జి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగువిద్యార్థులు మేధాశక్తితోనే విదేశాల్లో ఉన్నత కొలువులు

మాకవరపాలెం నవంబరు 6 ప్రభాతవార్త :




విదేశాల్లో పనిచేసే ప్రతీ నలుగురు ఉద్యోగుల్లో ఒకరు తెలుగువాడు ఉన్నాడని ఇది చదువుతున్నప్పుడు గురులు నేర్పిన క్రమ శిక్షనే కారణమని ఐ.టి.శాఖ మంత్రివర్యులు గురువాడ గురు అమర్ నాద్ అన్నారు. ఈమేరకు స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 2023 మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలుకుతూ (ఇండక్ష్ మీట్) అనే కార్యక్రమం జరిగింది. అవంతి విద్యాసంస్థల చైర్మన్ బీమిలి ఎమ్మెల్యే మాజీ మ ంత్రివర్యులు ముత్యంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్‌నాథ్ పాల్గొని విద్యార్థు లకు అవంతి కళాశాల పూర్వవిద్యార్థిగా తన అనుభవాలను ఈసందర్భంగా పంచుకున్నారు. 17సంవత్సరాలు క్రితం ఇదే కళాశాలలో విద్యార్థిగా ఉన్న నేను ఇదే కళాశాలలకు ముఖ్యఅతిథిగా రావడం ఏంతో సంతోషంగా ఉందన్నారు.తెలుగు విద్యార్థులు మంచి మేధోశక్తి కలినగినవారని విదేశాల్లో పనిచేసే ప్రతీ నలుగురు ఉద్యోగుల్లో ఒకరు తెలువాడు కావడ ం గర్వకారణమన్నారు.గురువురులు మంచి మార్గంలో పెట్టేందుకు క్రమశిక్షణలో పెట్టడానికి పలు సూచనలు ఇస్తున్నప్పుడు వాటిని పెడచెవి పెట్టకుండా పాటించనప్పుడే మంచి ఫలాతాలు వస్తాయన్నారు.కార్యక్రమంలో అవంతి చైర్మన్ బీమిలి ఎమ్మెల్యే ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎనున్నకునే రంగం ఏదైనా కాని కృషి పట్టుదలతో పనిచేయడం ద్వారా అత్యున ్నత స్థానాన్ని అందిపుంచుకోగలమని డాక్టర అబ్దుల్ కలాం గారి మాటలు ఈసందర్భంగా గుర్తిచేసారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థిని విధార్థులకు ఉన్నతమైన విద్యను అందించడం ద్వారా వారికి అత్యున్నతి స్థాయిలో చూడలన్నదే అవంతి కళాశాల లక్ష్యమని శ్రీనివాసరావు అన్నారు. ప్రతీ విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్ సాంకేతిక నైపుణ్యం వృద్ధిచేసుకుంటే సత్ఫలితాలు సాధించగలమన్నారు. విజయం సాధించేవరకూ ప్రయత్నం విరమించుకోకూడదని స్వామి వివేకానందుడు చెప్పిన మాటలు ఈసందర్భంగా విద్యార్థులకు గుర్తిచేసారు.స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సువిశాల ప్రాంగణంలో అవంతి ఇంనీరింగ్ కళాశాల ఏర్పాటుచేసి ఈప్రాంత విద్యార్థులకు ఉన్నత శిఖరాలు అదిరోహించేందుకు దోహదపడుతున్న అవంతి శ్రీనివాసరావు ఈప్రాంత ప్రజలు తరుపు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.అదే విధంగా రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి అమర్‌నాద్ నర్సీపట్నం ప్రాంతంలో ఒక పరిశ్రమ ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉపాధికల్పిం చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. కె.వి.మురళీకృష్ణ విద్యాకర్దుల నుద్దేశించి మాట్లాడుతూ జీవితంలో కాలం చాలా విలువైనదని కాలాన్ని గౌరవించి దాన్ని వృదాచేయకుండా నిరంతరం విజయం కోసం కృషిచేయాలని పిలుపు నిచ్చారు.నిరంతరమైన ప్రక్రియ మంచి విషయాలు నేర్చుకోవాలంటే పుస్తకాల్లోనే కాకుండా అనుభవం ఉన్న వ్యక్తుల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవాలన్నారు. రాగింగ్ పాల్పడి విద్యార్థులు బంగారు భవిషత్‌లో పాడౌతుందన్నారు. రాగింగ్ చట్టరీత్యా నేరమని అటువారి పట్ల చట్టపరిదిలో కఠిన చర్యలు తప్పవని ఈసందర్బంగా విద్యార్థులను సూచలన ప్రాయంగా హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌టిఎల్ సైంటిస్ట్ పి.వి.ఎస్.గణేష్ కుమార్,జెఎన్‌టియు విజయనగరం డవలఫ్‌మెంట్ డైరెక్టర్ కె.బాబులు ఫీపులు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శ్రీనివాస్‌పిండి విద్యార్థును ఉద్దేశించి మాట్లాడారు. అంతకు ముందు అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్‌రావు అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రగతి నివేదికను అంవతి ద్వారా విద్యార్థులు అందించి ప్రగతి ఉపాధి అవకాసాలు గూర్తి ప్రిన్సిపాల్ నూతన విద్యార్థుల సభలో తెలియజేసారు.కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన వివధ క్రీటా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి అమర్‌నార్ అవంతి శ్రీనివాసరావు ఎస్.సి శ్రీనివాసరావు చేతులు మీదగా బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలు నృత్యాలతో అప్రాంతమంతా ఉల్లాసబరితంగా మారింది. కార్యక్రమంలో అవంతి కళాశాల పరిపాలనాధికారి డానియేల్‌రాజ్ అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు వైసిపి మండల నాయకులు పాల్గొన్నారు.

# సంకల్పయాత్రకు ఆరేళ్లు..సిఎంగా జగన్‌కు నూరేళ్లు..!

## కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్న ఎమ్మెల్యే,వైసిపినేతలు

కొయ్యూరు, నవంబర్6, ప్రభాతవార్త



ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి 'నేను ఉన్నాను, నేను విన్నాను' అనే భరోసా ఇచ్చేందుకు ప్రతిపక్షనా యకుడిగా జగన్ చేపట్టిన ప్రజాసం కల్ప యాత్రకు సోమవారంతో ఆరేళ్లు పూర్తయ్యాయని, ఈ స్ఫూర్తిగా సిఎంగా జగన్ నూరేళ్లు ఉండాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని డౌనూరుసెగ్మెంటుపరిధిలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, వైసిపినేతలు 'ప్రజాసం కల్పయాత్రకు ఆరేళ్లు పూర్తయిన సంధర్భంగా కేక్ కట్‌చేసి, జగన్‌చిత్రపటానికి పాలాభిషేకంచేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ-ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు ఈ యాత్రలో జగన్ 3,648కి.మీ.లు నడిచారన్నారు. ఈ యాత్రలో తెలుసుకున్న ప్రజాసమస్యల ఆధారంగానే నేడు సంక్షేమ,అభివృద్ధిపాలన సాగుతోందన్నారు. నిరంతరం శ్రమించే జగన్‌ను కాపాడుకోవాల్సి న బాధ్యత వైసిపినేతలపైనా, ప్రజలపైనా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావులవెంకటలక్ష్మి, ఎంపిటిసి బిడిజనఅప్పా రావు, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూ క రాజు, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, సర్పంచులు కిముడుసత్యనారాయణ, పొట్టికశ్రీను, పొట్టికభవాని, ఇరువాడసత్య నారాయణ, సుర్లసత్యనారాయణ, తూబూరు వెంకటేష్, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్లసూరిబాబు, నేతలే కొర్రాతిరుపతి, సంపరిత్రిమూర్తులు, సద్దాసావిత్రి, ఎంపిటిసి మల్లేశ్వరి, సర్పంచ్ సుర్లచంద్రరావు, జిల్లాఎగ్జిక్యూటి వ్‌మెంబర్లు నీలాపుసూరిబాబు, రీమెలగంగాధర్, మండల బూత్‌కన్వీనర్ పొట్టికపోతురాజు, పెట్లగాంధీ, కాళ్లవనంబాబు, పాటిశేఖర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, గాడిఅచ్చిరాజు, రామ్మూర్తి, రామరాజు, బుక్కచంటి, బిత్తరికళ్యాణం, కొండలరావులతోపాటు ఎంపిడిఒ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



# ఎనిమిదోతరగతి విద్యార్థి అదృశ్యం!

## పోలీసులను ఆశ్రయించిన కుటుంబీకులు

కొయ్యూరు, నవంబర్6, ప్రభాతవార్త

పాఠశాలకు సక్రమంగా వెళ్లమని తల్లి మందలించిందన్న కోపంతోనే, లేక మరొక కారణమో? తెలియదుగాని నాలుగురోజులుగా విద్యార్థి అదృశ్యమైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పెదమాకవరం గ్రామానికి చెందిన కొండకింఛంగి గిరీష్(12) గొలుగొండ మండలం, కృష్ణదేవిపేట లోని ఉన్నతపాఠశాలలో ఎనిమిదోతరగతి చదువుతున్నాడు. అయితే ఈ దసరా శెలవుల అనంతరం విద్యార్థి గిరీష్ పాఠశాలకు వెళ్లకుండా, గ్రామంలో దుబారాగా తిరుగుతుండటంతో పాఠశాలకు సక్రమంగావెళ్లి, చదువుకోవాలంటూ తల్లి మంగలక్ష్మి ఈనెల1న మందలించడంతో మరునటిరోజు నుండి విద్యార్థి గిరీష్ ఇంటికి తిరిగిరాలేదు. దీనితో ఆందోళన చెందిన కుటుంబీకులు గ్రామంతోపాటు, చుట్టుప్రక్కల గ్రామాల్లోనూ, బంధువుల ఇళ్లవద్ద ఆరా తీసినప్పటికీ విద్యార్థి గిరీష్ ఆచూకి తెలియరాలేదు. దీనితో చేసేదిలేక బాధితులు సోమవారం కొయ్యూరు పోలీసులను ఆశ్రయించారు. అయితే విద్యార్థి ఆచూకి తెలిస్తే 7382334830 సెల్‌నెంబర్‌కు సమాచారమివ్వాలని విద్యార్థి తల్లి మంగలక్ష్మి కోరుతున్నారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

emtpy file:Layout 1 6/11/23 6:24 AM Page 1



# నవంబరు 8న విద్యాసంస్థల బంద్‌కు మద్దతు

## వామపక్ష పార్టీలు, అఖిలపక్ష కార్మిక , ప్రజా సంఘాల జెఏసీ

విశాఖసిటీ నవంబర్ 6, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించి నాటి నుండి కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పోరాడుతున్నారు. ఆ పోరాటాన్ని సంఘీభావంగా జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద అఖిల పక్షకార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరో దీక్షా శిబిరం జరుగుతుంది. ఈ పోరాటం ప్రారంభించి నవంబరు 8 నాటికి వెయ్యి రోజులు పూర్తి అవుతుంది. నవంబర్ 8నాడు స్టీల్‌ప్లాంట్ పోరాటానికి సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి,యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం జగదాంబ సిఐటియు ఆఫీస్‌నందు వామపక్ష పార్టీలు కార్మిక, ప్రజాసంఘాలు జెఎసి రౌండ్‌టేబుల్ సమావేశం సిఐటియు విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ అధ్యక్షత ఈ రౌండ్‌టేబుల్ ఉద్దేశించి జెఎసి చైర్మన్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజులు మాట్లాడుతూ అశేష ప్రాణ త్యాగాలతోటి పోరాడి సాధించుకున్న స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం గత 1000 రోజులుగా పోరాడుతున్న కార్మికులకు ,ప్రజలకు అభినందనలు తెలిపారు. మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ని అమ్ముతామని ప్రకటించిన దాని అమ్మకుండా కార్మికవర్గం ప్రజలు ఐక్యంగా పోరాడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకునే వరకు ఎన్ని రోజులైన పోరాడటానికి కార్మికవర్గం సిద్దంగా వుందన్నారు. నవంబరు 8నాడు 1000 రోజులు పోరాటం సందర్భంగా విద్యార్థి యువజన సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్‌కు విశాఖలోని వామపక్ష పార్టీలు అఖిల పక్ష కార్మిక ప్రజా సంఘాల జెఎసి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. అదేరోజు ఉదయం 10 గంటలకు ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద వున్న గురజాడ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి అనంతరం జీవిఎంసీ దీక్షా శిబిరం వరకు ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శనలో వామపక్ష పార్టీల కార్యకర్తలు, అభిమానులు, అఖిల పక్షకార్మిక ప్రజా సంఘాల సభ్యులు విద్యార్థి , యువజనలు పెద్ద ఎత్తున పాల్గోనవలసినదిగా విజ్ఞప్తి చేసారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎంసిపిఐ నాయకులు కె.శంకరరావు, సిపిఐఎంఎల్ (ప్రాజాపోరు) దేవా, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.నాగభూషణం , ఎఐటియుసి జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎం.మన్మధరావు, అచ్చుతరావు, ఎస్.కె.రెహ్మాన్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి పి.లక్ష్మి,సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కె.ఎం శ్రీనివాస్, ఎం.సుబ్బారావు, యు.రాజు, నూకరాజు, ప్రసాద్, రైతు సంఘాం నాయకులు జి.నాయినబాబు ,ఐద్వా నాయకులు బి.పద్మ, జి.ప్రియాంక,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యు.ఎస్‌రాజు తదితరులు పాల్గోన్నారు.

# మాక్సివిజన్‌కు అంబాసిడర్‌గా మహేంద్ర సింగ్

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త




ఇండిన్ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. క్రికెట్ మైదానంలో తన సాటిలేని నాయకత్వానికి కూల్ కెప్టెన్ గా ప్రసిద్ధి చెందిన పిలుపుతో సూచించబడే ఎంఎస్ ధోని విశ్వసనీయత, నమ్మకం, శ్రేష్టతల వంటి గుణాలకు ఉదాహార ణగా నిలిచారని ఇవి మాక్సి విజన్ వారి ప్రధానమైన విలువలు, సిద్ధాంతానికి అనుగుణంగా ఉండి, నివారించదగిన అంధత్వం గురించి చైతన్యం కలిగించి, అవగాహన కలిగించే మిషన్ కు పరిపూర్ణమైన అంబాసిడర్ నాయకత్వం వహించడానికి కారణమయ్యాయన్నారు. కంటి చూపు సంరక్షణ గురించి ముందస్తుగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనడం అతిశయోక్తికాదని ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవడం సరిదిద్దే పరిష్కారాలు కంటే ఎక్కు ప్రభావంగా ఉండటమే కాకుండా సమస్యలు కంటి చూపు వ్యాధులను ఆరంభ దశలలో నివారించడంలో సహాయపడతాయన్నారు. ఈ చొరవలో భాగంగా క్రమం తప్పకుండా కళ్లను పరీక్షించుకోవడం యొక్క ప్రాధాన్యతను మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పటల్స్ చెబుతున్నాయన్నారు.

# బాబా ఆలయంలో అయ్యప్ప భక్తులకు నిత్యన్నదానం

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త



చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం నుండి అయ్యప్ప భక్తులకు మండల కాలం నిత్యన్నదానం కార్యక్ర మం ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు ఆధ్వర్యంలో దిగ్విజ యంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి ఏడాది అయ్యప్ప భక్తులకు బాబా ఆలయంలో అన్న ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నామని, రోజుకు సుమారు 400 నుండి 500 వరకు అయ్యప్ప భక్తులు ప్రసాదం స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ అధినేత శ్రీనివాస్, పురోహితులు నగేష్‌శర్మ,ప్రభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## -జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త




సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబందిత పోలీసు న్యాయం చేయవలసిం దిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసికున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 30 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు మరియు కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు

# రెడ్ క్రాస్ మురళీకి ఘన సత్కారం

విశాఖపట్నం నవంబర్ 6, ప్రభాతవార్త



అనేక సామాజికసేవ కార్యక్రమాలతో పాటు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించే రెడ్ క్రాస్ హోంలెస్ షెల్టర్ మేనేజర్ ఆవాల మరళీకి ఘన సత్కారం దక్కింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖ చైర్మన్ డాక్టర్ వై. సివనాగేంద్రరెడ్డి , కార్యదర్శి పి రవికుమార్ సహాయంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్న మురళీని సోమవారం కేజీహెచ్ వైద్యులు ఘనంగా సత్కరించారు. విశాఖ కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున చేతుల మీదుగా జ్ఞాపికను బహూకరించారు. ఈకార్యక్రమంలో కేజీహెచ్ సూపరిం టెం డెంట్ డాక్టర్ అశోక్ కుమార్ అనుపత్రి ఆర్ఎంవో డాక్టర్ అరుణాదేవి, సీఎస్ఆర్ఎంవో వాసుదేవ్, రెడ్ క్రాస్ విశాఖ జిల్లా కోఆర్డినేటర్ సంతోష, అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కోనా ప్రకాష్ పాల్గొన్నారు.

# కోస్టల్ వ్యాలీ దివాలి ప్రారంభించిన కోస్టా కాఫీ

అల్లిపురం, నవంబర్ 6, ప్రభాతవార్త

భారతదేశంలోని వాణిజ్య పానీయాల వర్గాల్లో ప్రముఖ కాఫీ బ్రాండ్ అయిన కోస్టా కాఫీ ప్రఖ్యాత బేకర్ కంటెంట్ సృష్టికర్త అయిన శివేష్ భాటియా సహకారంతో ఈ సంవత్సరం దీపావళి ప్రచారం కోస్టా వాలి దివాళి అనే నూతన ప్రచారాన్ని ప్రారంభించింది. కాఫీ ప్రియుల కోసం మర్చిపోలేని దీపావళి ప్రేరేపిత మెనూని కోస్తా కాఫీ ఆధునిక వినూత్న స్ఫూర్తితో సాంప్రదాయ దీపావళి సారాన్ని సజావుగా కలుపుతూ విశేషమైన అనుభవాన్ని అందిస్తుంది. దీపావళియొక్క శక్తివంతమైన రుచులు పండుగ స్ఫూర్తిని స్వీకరించడానికి కోస్టా కాఫీ గర్వంగా బ్లిస్టాచియో రోజ్ పానీయాలను అందజేస్తుంది. సాంప్రదా య భారతీయ మిథాయ్ నుంచి ప్రేరణ పొంది ఈ అసాధారణమైన సేకరణ సమకాలీన అవతార్ లో ఈ కలకాలం రుచులను పురర్నిర్మిస్తుందని ఆవిష్కరణలను రూపొందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# డా.జాన్‌వెస్లీకి క్రిస్టియన్ రైట్స్‌ప్రొటెక్షన్ ఫోరమ్ ఆశీర్వాద సత్కారం

జగదాంబ, నవంబర్ 6,ప్రభాతవార్త



క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరోమ్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ రెండో పర్యా యం చైర్మన్‌గా పదవీ భాధ్యతలు చేపట్టిన సంద ర్భంగా ఆశీర్వాద సత్కారంతో కూడిన స్వాగత శుభాకాంక్షలు తెలియచేయ దానికి ఉత్తరాంధ్ర నుండి శ్రీకాకుళం విజయనగరం మన్యం జిల్లాల క్రైస్తవ క్రిస్టియన్‌మైనార్టీ ప్రొటెక్షన్ ఫోరమ్ రెవరెండ్ శామ్యూల్ అరుణ్‌కుమార్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో దేవుని కృప ద్వారా సంఘానికి సమాజానికి సేవచేయడానకి ఈ పదవి అనుగ్రహించాడన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి క్రైస్తవ సమాజంలో ప్రధానమైన సమస్యల సత్వర పరిష్కారదిశగా కార్యాచరణ ప్రణాళికను రూపొం దించి ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు. రెవరెండ్ డాక్టర్ మీసాల మోజెస్ ఎలీషా, అహరోన్‌ర్, ప్రవీణ్, రెవరెండ్ కాకరసత్యమణోహర్, జెఎఫ్‌సీ ఫెలోషిప్ విశాఖపట్నం నాయకలు పాల్గొన్నారు.

# అర్హతలేని 105 మంది రైతులకు నోటీసుల జారీ

## జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్

విశాఖసిటీ నవంబర్ 6, ప్రభాతవార్త




ఉమ్మడి విశాఖపట్టం జిల్లాలోని రైతుబజార్లలో ఏడాది కాలంగా హాజరుకాని 105 మంది రైతుల తాలూక రైతు బజార్ కార్డులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ తెలిపారు. 1,825 మందికి రైతు బజార్లలో అమ్మకాలు చేపట్టేందుకు కార్డులు జారీ చేయగా కొంతమంది ఏడాది కాలంగా హాజరు కాలేదని వారికి సంబంధించిన కార్డులను రద్దు చేసినట్లు వెల్లడించారు. స్థానిక తహశీల్దార్ల మార్కెటింగ్ శాఖల అధికారులు నిర్వహించిన తనిఖీల్లో మరోక 165 మంది అనర్హులున్నట్లు గుర్తించామని వారిని నోటీసులు జారీచేశామన్నారు. అర్హులైనప్పటికి సంబంధిత ధృవపత్రాలు సరిగ్గా సమర్పించని మరోక 64 మంది రైతులకు కూడా నోటీసులు జారీ చేసినట్లు జేసి వెల్లడించారు. ఈ మేరకు వారిందరికి పోస్టల్ ద్వారా నోటీసులు పంపించామని చెప్పారు. నోటీసులు అందుకున్న రైతులు వారం రోజుల్లోగా సంబంధిత ధృవపత్రాలను జిల్లా వ్యవసాయశాఖ,మార్కెటింగ్ అధికారి విశాఖపట్నం కార్యాలయములో సమర్పించాలని అలాకాని పక్షంలో రైతు బజార్ కార్డురద్దు పరుచుటకు సంబంధిత రైతులు అంగీకరించారని భావిస్తూ సంబంధిత కార్డులను రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటామని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జేసి స్పష్టం చేసారు. సంబంధిత రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని ప్రకటన ద్వారా సూచించారు.

# చంద్రబాబు కేసులు పెట్టడం ద్వారా జగన్‌రెడ్డికి భస్మాస్తర హస్తం

## -బుద్ధ నాగజగదీష్

అగనంపూడి, నవంబర్ 6, ప్రభాతవార్త



మోసపూరిత రాజకీయాలకి అలవాటు పడిన జగన్‌రెడ్డి ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పై కేసులు పెట్టకుంటూ పోవడం ద్వారా అతను తన పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించుకుంటూ చూడాలనుకుంటున్నారని తెలుగుదేశం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. చంద్రబాబు హయాంలో ఏదో జరిగిపోయింది అంటూ కేసులు పెట్టించడం ఒక్క సాధింపుకు పరాకాష్టమని బాబుపై రోజుకొక కేసు పెట్టడంతో జగన్ ప్రభుత్వంమే నవ్వుల పాలు అవుతుందని ఈ విషయం జగన్ అండ్ కో కు బోధపడినట్టు ఉందని అందుకే రాబోలు సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారు ప్లీజ్ ప్లీజ్ మమ్మల్ని నమ్మండి అని ప్రజలను కోరుకుంటున్నారు. ఆధారాలు ఉన్నాయి కాబట్టే కేసులు పెడుతున్నామని ప్రజలు నమ్మాలని దీనంగా ఆడుకుంటున్నారంటే ప్రజల్లో జగన్‌రెడ్డిపై ఎంత పలచలవుతున్నాడో అర్ధమవుతుందని నాగజగదీష్ అన్నారు. జైల్లో ఉన్నప్పటికి ప్రజా సమస్యలపై వర్షాభావంతో రైతాంగ ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారని అది మా దర్శినికుడుకి ఉన్న అలోచన అని, జగన్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి సిఐడి అధికారులు తెలుగుదేశం పార్టీ కి చెందదిన బిసి సామాజిక వర్గానికి చెందిన అచ్చన్న నాయుడు కొల్లు రవీంద్ర ధూళిపాళి నరేంద్ర తదితరులపై అవినీతికి పాల్పడ్డారని కేసులు పెడుతూ వారిని జైలుకు పంపిచేరే గాని మూడేళ్ల నుంచి తంతు నడుస్తున్న గాని ఆధారాలు చార్జిషీట్ వేయలేకపోతున్నారని కేవలం బీసీలను వేధించడానికి వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డి తాను ఒకటి తెలిస్తే దైవం ఒకటి తలిచినట్లుగా చంద్రబాబుపై కేసులు పెట్టడం ద్వారా బాబుని చులకన చేద్దామని చూస్తేఐటీ రంగం అభివృద్ధి రాష్ట్రఅభివృద్ధి ఈసందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చంద్రబాబు కీర్తి మరొక్కసారి తెరమీదకు వచ్చి చంద్రబాబుకి నీరాజనాలు పలికారని ఆయన కృషి ఐటి పితామహుడుగా జగన్‌రెడ్డి జైల్లో పెట్టడం ద్వారా చం ద్రబాబు నీతి నిజాయితీ తప్పు చేయడు తప్పు చేయనీడు అని ప్రజలు విశ్వసించారని తద్వారా ప్రజలు రోడ్లమీదకు వచ్చి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో సాలాపు నాయుడు, సిమ్మిటి రామకృష్ణ కాయల ప్రసన్నలక్ష్మి, మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ప్రతి ఒక్కరికి ఆంగ్ల భాషపై పట్టు అవసరం

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త




డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లోని ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో వృత్తిలోను జీవితం లోను భాషా నైపుణ్యాలపై పట్టు సాధించడం అనే పేరుతో ఆరు రోజుల వర్క్‌షాప్ ను ప్రారంభించారు. మొదటి రోజు రిసోర్స్ పర్సన్ అయిన ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు వర్క్‌షాప్ ప్రాముఖ్యత ఔచితా న్ని వివరించారు ఈ వర్ క్షాప్ ప్రత్యేకంగా కార్యాలయంలో ఎదురయ్యే సాధారణ కమ్యూనికేషన్ సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడిందిని ముఖ్యంగా వ్రాత పూర్వక రూపాల్లో ఈ సవాళ్లను అధిగమించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తుందని అధికారిక కరెస్పాడెన్స రాణించడానికి అవసరమైన అంశాలపై ఈవర్క్‌షాప్ ఎంతో ఉపయోగపడుతుందని డా. ఐ విజయబాబు ఈసందర్భంగా సమగ్రంగా వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ సంస్కృత విభాగాధిపతి డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, తెలుగు విభాగాధిపతి ఆర్ కుసుమకుమారి హింది విభాగాధిపతి డాక్టర్ బి లక్ష్మి ఇతర అధ్యాపకులు డాక్టర్ పి గోపాల్ నాయుడు, డాక్టర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వార్త రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్యుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# అగనంపూడి సమస్యల పరిష్కారణకై జెడ్సీ పొందూరు సింహాచలం కి వినతి

అగనంపూడి , నవంబర్ 6, ప్రభాతవార్త



జీవీఎంసీ సిక్స్ జోన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జెడ్సి పొందూరు సింహాచలం కి అగనంపూడి సమస్యలపై ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ దువ్వాడ రైల్వేస్టేషన్ నుంచి అగనంపూడి సిగ్నల్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని దెబ్బపాలెం మెయిన్‌రోడ్డు బ్రమరాంబా ఆలయం ప్రక్కన సుమారు నాలుగు సంవత్సరాల నుంచి పెద్ద పైపులు వేసి ఉండటం వల్లఅచ్చట పాములు పందులు విచ్చలవిడిగా తిరుగుతు న్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తక్షణమే పైపులు తొలగించాలని స్థానిక సచివాలయం లో ఫ్లెక్సీ బోర్డులు వార్డు నెంబర్లతో ఏర్పాటు చేయాలని అగనంపూడి ప్రాంతంలో ఒక ఆధార్ నమోదు కేంద్రం అనేక స్థానిక సచివాలయంలో ఫ్లెక్సీ బోర్డువు వార్డు నెంబర్లతో ఏర్పాటు చేయాలని అగనంపూడి ప్రాంతంలో ఒక ఆదార నమోదు కేంద్రం లేక స్థానిక ప్రజలు గాజు వాక వడ్లపూడి వెళ్ళ వలసి వస్తుందని కావున ఆధార్ నమోదు చేయాలని అగనంపూడి స్మశనాంలో కేర్ టెకర్ నిఏర్పాటు చేయాలని సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకురావలని అగనంపూడి ప్రాంతంలో పారిశుద్ధ సిబ్బందిని పెంచాలని 85వ వార్డు లో అదనంగా చెత్తను తీసుకువెళ్ళే వాహనాలు ఏర్పాటు చేయాలని దువ్వాడ రోడ్డు కోళ్లపారం నుంచి రాజీవ్ నగర్‌కు రోడ్డు విస్తరణ చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగిం ది. జెడ్సి పొందూరు సింహాచలం సానుకూ లంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# నవంబర్ 15 న విజయవాడ ప్రజారక్షణ భేరి సభకు తరలిరండి

విశాఖసిటీ నవంబర్ 6, ప్రభాతవార్త




రా ష్ట్రంలో అసమానతలు లేని సమాజం,రాష్ట్ర అభివృద్ధికై నవంబర్ 15న విజయవాడలో జరుగుతున్న సీపిఎం బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపు నిచ్చారు. సోమవారం డాబాగార్డెన్స్ లో వున్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.యస్.వి.కుమార్ అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో జగ్గునాయుడు పాల్గోని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలపై కార్మికులపైన రైతులపైన పెద్ద ఎత్తున దాడి చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడం మూసివేయడానికి సిద్ధపడిందాన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతుంటే మోడీ ప్రభుత్వం లెక్కచేయడం లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ,టీడీపీ ,జనసేన పార్టీలు కేంద్ర మోడీకి దాసోహం అయ్యి పోయారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో అసమానతలు బాగా పెరిగాయి,ధరా భారంతోను, నిరు ద్యోగంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విధానం మార్పు కోసం సిపిఎం కృషి చేస్తోంది అందులో భాగంగానే సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు యాత్రలు జరుగుతున్నాయి. వీటి ముగిం పు సందర్భంగా నవంబర్ 15 న విజయవాడ బిఆర్‌టియస్‌రోడ్డులో మహాలో మహా ప్రదర్శన ప్రారం భమై ఎంబి స్టేడియం వరకు సాగుతుందన్నారు. ఈ సభకు ఇప్పటికే విశాఖ నుండి 2500 మంది రైళ్లలో బస్సులకు వెళ్తున్నారు. మరో 500 మంది విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పేరుతో 500 బైక్ యాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు. ప్రదర్శన ముందు బాగాన రెడ్ షర్టు వాలంటీర్లు 200 మంది డప్పులు , కోలాటం ఇతర సాంస్కృతిక కళారూపాలు పాల్గోంటాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, కే.ఎం శ్రీనివాస్ ,బి.పద్మ,బి.ఈశ్వరమ్మ , బి.జగన్‌లు పాల్గోన్నారు.

# నోబుల్ బహుమతి గ్రహీతలు స్ఫూర్తికావాలి

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త



నోబుల్ బహుమతి గ్రహీతలను స్ఫూర్తి గా తీసికుని శాస్త్ర విజ్ఞాన రంగంలో పరిశోధనలు జరపాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పిలుపునిచ్చారు. ఇండి యన్ ఫిజిక్స్ అసోసియేషన్ విశాఖ శాఖ సోమవారం నిర్వహించిన 2023నోబుల్ బహుమతి శాస్త్రవే త్తల విశిష్టత అనే కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా ప్రారంభించారు. భారతీయ శా స్త్ర వేత్తలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అలాగే ఇతర దేశాలకు వెళ్లి తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వం శాస్త్ర విజ్ఞాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపధ్యంలో నోబుల్ బహుమతి అందు కునే స్థాయిలో పరిశోధనలు జరపాలని సూచించారు. గీతంలో మూర్తి పేరిట పరిశోధన కేంద్రా లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ విశాఖ శాఖ అధ్యక్షుడు ప్రొఫెసర్ బివిఆర్ టాటా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూ ట్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ దీపాంకర్ నంది ఈ ఏడాది వైద్యరంగంలో నోబుల్ బహుమతికి ఎంపికైన శాస్త్రవేత్తల కెటాలిన్ కారికో మరియు వైజ్‌మెన్‌ల పరిశోధనల విశేషాలను వివరించారు. హైదరాబాద్ లోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి ప్రొఫెసర్ ఎమ్ కృష్ణమూర్తి తన ప్రసంగంలో ఈ ఏడాది నోబుల్ బహుమతికి ఎంపికైన శాస్త్రవేత్తలు పెరీ ఆగస్టినీ ఫ్రెంక్ క్రాజ్ అన్నేహు లియర్ భౌతిక శాస్త్రంలో జరిపిన పరిశోధనలను వివరించారు. హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి ఎల్ వి ప్రసాద్ తన ప్రసంగంలో ఈ ఏడాది రసాయన శాస్త్రంలో నోబుల్ బహుమతికి ఎంపికైన శాస్త్రవేత్తలు మోంగి బవేండి, లూయిస్ బ్రుస్ అలెకి యకి మోవ్ ల పరిశోధనల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున విద్యర్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# తైక్వాండో విజేత షర్మిలను అభినందించిన మేయర్

ఆరిలోవ, నవంబర్ 6, ప్రభాతవార్త



తైక్వాండో పోటీలలో విజేతగా నిలిచిన ఆరిలోవ ప్రాంతానికి చెందిన షర్మిలను నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అభినందించారు. సోమవారం ఆమె ఆరిలోవ తమ క్యాంప్ కార్యాలయం వద్ద ఆరిలోవ సెయింట్ ఆన్స్ స్కూల్స్‌లో బాబా తైక్వాండో శిక్షణా శిబిరంలో శిక్షణ పొంది ఈ నెల 3న మదురవాడ ద్రోణం రాజు కల్యాణ మండపంలో ఎస్‌జిఎఫ్ఐ నిర్వహించిన తైక్వాండోన అండర్ 17 పోటీల్లో 44 కేజీల విభాగంలో జిల్లా స్థాయి పోటీలలో మొదటి స్థానాని పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినందుకు మేయర్ అభినందించారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడ రాణించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధన్యత ఇస్తున్నారని విశాఖ నగరం నుండి ఎంతో మంది క్రీడీకారులు జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అంజన స్కూల్ ప్రిన్సిపాల్ నమ్మి గణేష్, హానుమంతురావు, హెడ్ కోచ్ షేక్ అలీ, కోచ్‌లు , జీ. ఈశ్వర్ ఎం.డి ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం లో కంటివెలుగు

విశాఖసిటీ నవంబర్ 6, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం లో భాగంగా కంటి వెలుగు శిబిరాల్లో గుర్తించిన సుమారు 16వందలమంది వైద్యం అందించామని సెప్టెంబర్ 30 నుండి ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.విశ్వమిత్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరాల్లో గుర్తించిన సుమారు 1600 మంది కాటరాక్ట్ కేసులు, సుమారు 500 మంది ఇతర రెఫరల్ కేసులను అధిక ప్రాముఖ్యత ప్రాతిపదికన ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో సత్వర వైద్యం అందించేలా వారికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ప్రత్యేక ఔట్ పేషెంట్ విభాగాన్ని ఏర్పాటు చేశామని ఆమె తెలియజేశారు. ప్రత్యేక విభాగంలో రెఫరల్ చేయబడిన రోగులను ప్రత్యేకంగా వైద్యులు తనిఖీ చేసి ఆపరేషన్‌లు అవసరం అయిన వారికి ప్రత్యేక ఆపరేషన్ బ్లాక్‌ను మిగతా స్పెషాలిటీకి సంబంధించిన రోగులు వస్తే అధునిక పద్దతుల్లో గ్లకోమా, రెటీనా ,మెల్లకన్ను తదితర రోగులకు ప్రత్యేక స్పెషాలిటి క్లినిక్స్‌లో వైద్యం అందించ బడును అని తెలిపారు. కళ్లద్దాలు అవసరం అయిన వారికి ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని కోరారు.

# 30సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలు

## -బ్యాంక్ఆఫ్ ఇండియా నికర లాభం 1,458కోట్లు సంవత్సరానికి 52శాతం పెరిగింది

విశాఖపట్నం నవంబర్ 6, ప్రభాతవార్త

ప్రముఖ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ క్యూ2ఎఫ్‌వై23 లో రూ. 960కోట్ల నుంచి క్యూ2వైఎఫ్24 లో రూ. 1,458కోట్ల నికర లాభాన్ని నివేధించింది నిర్వహణ లాభం సంవత్సరానికి 11శాతం మెరుగుపడింది. క్యూ2ఎఫ్‌వై 23లో రూ. 3,374కోట్ల నుంచి క్యూ2ఎఫ్‌వై24 లో రూ. 3,756, కోట్లుగా ఉంది నికర వడ్డీ ఆదాయం 13శాతం వైఓవై మెరుగుపడింది. క్యూ2ఎఫ్‌వై2 23 కి రూ. 5.083కోట్ల నుంచి క్యూ2ఎఫ్‌వై24 లో రూ. 5,740కోట్లు వద్ద ఉన్నది వడ్డీయేతర ఆదాయం సంవత్సరానికి 19శాతం మెరుపడినది క్యూ2ఎఫ్‌వై23 రూ. 1,417కోట్లు నుంచి క్యూ2ఎఫ్‌వై24 లో రూ. 1,688కోట్లకు చేరుకుంది నిమ్ క్యూ2ఎఫ్‌వై23లో 3.04శాతం నుంచి క్యూ2ఎఫ్‌వై24లో 4బిపిఎస్ వైఓవై కి 3.08శాతం కి మెరుగుపడినది సెప్టెంబర్ 22లో రూ.11,41,356 కోట్ల నుంచి సెప్టెంబర్ 23లో రూ. 5,98,850కోట్లు స్థూల ఎన్‌పిఎ జూన్ 23లో రూ.34, 582 కోట్ల నుంచి సెప్టెంబర్ 23లో రూ.31,719కోట్లకు 8,28శాతం క్యుటక్యూ తగ్గింది ప్రొవిజన్ కవరేజ్ రేషియో పిసిఆర్ సెప్టెంబర్ 23లో 89.58శాతం జూన్ 23లో 89.52శాతం క్యాపిటల్ అడ్వకసీ రేషియో జూన్ 23లో 15.63శాతం వద్ద ఉన్నది బ్యాంక్ ఎండ్ టు ఎండ డిజిటల్ ఉత్పత్తులను సృష్టించబడినది అనగా డిపాజిట వైపు బ్యాంక్ ఖాతాలను ముద్ర/కెసిసి/పర్సనల్‌లోన్/పెన్షనర్‌లోన్ సెగ్మెంట్‌లో సేవ్ చేయడం ఖాతాదారులు ఇప్పుడు పొదుపు ఖాతాలను తెరవ గలరు శాఖను భౌతి కంగా సందర్శిం చాల్సిన అవసరం లేకుండానే రుణాలు పొం దవచుచ రాబోయే నెలల్లో బ్యాంక్ అదనపు డిజిట ల్ ఉత్పత్లును ప్రారం భించాలని యో చిస్తోంది బ్యాంకు లక్ష్యం కనీసం రూ. 10,000 కోట్లు ఈ ఆర్ధిక ముగిసే నాటికి డిజిటల్ ఉత్ప త్తులు సెప్టెంబర్ 23నా టికి బ్యాంక్ 5135దేశీయ శాఖలను కలిగి ఉంది.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎన్ఎడి కొత్త రోడ్ బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 82478 08259, 99664 55607

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణము గడువు తీరిననూ చెల్లించలేదు. సదరు వ్యక్తులకు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులను పంపినప్పటికీ ఖాతరు చేయనందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంక్ నిబంధనలు అనుసరించి తేది.24-11-2023 అనగా శుక్రవారం మధ్యాహ్నం గం.3-00 లకు బ్యాంకు ఆవరణలో బహిరంగంగా వేలం వేయుటకు నిర్ణయించడమైనది. షరతులు : 1) నోటీసులు చేరని వారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. 2) ఎటువంటి కారణములు తెలుపకనే వేలము వేయుటకు, నిలుపుదల చేయుటకు పూర్తిగా / పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు. 3) ఈ ప్రకటన ఖర్చు అప్పుదారే భరించవలెను. 4) వేలములో పాల్గొనువారు తప్పనిసరిగా రూ.10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. వేలము పాడిన వెంటనే పూర్తిగా సొమ్ము చెల్లించి నగలను స్వాధీనం చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు.

| అకౌంట్ నెం. | అకౌంట్ పేరు | బరువు గ్రాలలో |
|---|---|---|
| 39743012763 | పక్కి ఆనంద్ కుమార్, తండ్రి : పి. రామకృష్ణారావు | 14.94 |

తేది: 06-11-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్

emtpy file:Layout 1 6/11/23 6:35 AM Page 1



## అడవి మార్గమధ్యంలో ప్రసవం - తల్లి బిడ్డ క్షేమం

### మెరుగైన వైద్యం కోసం సీలేరు ఆసుపత్రికి తరలింపు

### -అంబులెన్సు సిబ్బందిని అభినందించిన జెన్‌కో ఏఈఈ సురేష్




గూడెంకొత్తవీధి, నవంబర్ 6, ప్రభాతవార్త

మండలంలో దుప్పిలవాడకు పంచాయితీ రష్యాగుడ గ్రామానికి చెందిన గర్భిణి అర్థరాత్రి అడవిలో ప్రసవం చేసిన ఏపీ జెన్‌కో సీఎస్ఆర్ అంబులెన్స్ సిబ్బంది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రష్యాగుడకు చెందిన కిల్లో రాదమ్మకు నెలలు నిండటంతో ఆదివారం అర్థరాత్రి సమయంలో పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో ఆమె భర్త టొక్కుబాబు వెంటనే ఏపీ జెన్‌కో పరిధిలో ఉన్న సీఎస్ ఆర్ అంబులెన్స్‌కు ఫోన్ చేసి విషయం చెప్పడంతో సిబ్బంది సహాయ కార్యనిర్వాహక ఇంజినీరు సీహెచ్ సురేష్‌కు విషయం చెప్పడం తో ఆయన వెనువెంటనే స్పందించి తక్షణమే అంబులెన్స్‌లో వెళ్లి గర్భిణీను తీసుకురమ్మని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సీఎస్ఆర్ అంబులెన్స్ సిబ్బంది అంబులెన్స్‌తో రష్యాగుడ గ్రామానికి వెళ్లారు. అక్కడ పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణీ రాదమ్మ, ఆమె బంధువులను అంబులెన్స్‌లో సీలేరు బయలుదేరారు. అయితే ఈలోగా మార్గమద్యలో వచ్చేసరికి రాదమ్మకు నొప్పులు తీవ్రతరం కావడంతో విషయాన్ని మరలా ఏఈఈ సురేష్‌కు తెలియజేయడంతో ఆయన వైద్యసిబ్బందిని అప్రమత్తం చేసి, అంబులెన్స్‌కు ఎదురుగా వేరే అంబులెన్స్‌లో తరలించారు. అయితే రాధమ్మ నొప్పులు భరించలేకపోవడంతో అంబులెన్స్‌ను మార్గమద్యలో అటవీప్రాంతంలో నిలిపి రాధమ్మకు ప్రసవం చేయించారు. రాదమ్మ ఆడపిల్లకు జన్మనిచ్చింది. అయితే అటవీప్రాంతంలో ధైర్యంతో ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బంది గణేష్, సందీప్‌లను ఏఈఈ సురేష్ అభినందించారు.

## మొదలైన హెటిరో పైప్‌లైన్ల పనులు.... మోహరించిన పోలీసు బలగాలు....

నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

సముద్రంలోకి ఔషధ పరిశ్రమకు సంబంధించిన వ్యర్థ జలాలను విడిచి పెట్టేందుకు అదనంగా నెలకొల్పే పైపులైన్ల పనులను యాజమాన్యం సోమవారం ప్రారంభించారు ఔషధ పరిశ్రమ సముద్రంలోకి వ్యర్థ జలాలను విడిచి పెట్టేందుకు వీలులేదని జేఏసీగా ఏర్పడిన మత్స్యకారులు 700 రోజులు పాటు పోరాటం చేసిన విషయం తెలిసినదే..! రాజయ్యపేట ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు ఈ పైపులైన్లు వల్ల మత్స్యకారులకు తద్వారా సంపదకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిరసన కార్యక్రమాలు పాదయాత్రలు చేసిన విషయం తెలిసినదే! 700 రోజులు అనంతరం నెలకొల్పే పైపులు లైన్లు విషయమై యాజమాన్యం ఆందోళనకారులతోని రాజయ్యపేట గ్రామస్తులతోని చుట్టుపక్కల గ్రామా ల మత్స్యకారులతోని ఈ పైపులైన్ల విషయమై పూర్తిస్థాయిలో చర్చించారు ఎవరికి నష్టం వాటిల్లకుండా పైపులైన్లు నెలకొల్పడం జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం చూసుకుంటామని సహకరించమని వారితో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.! వారి స్పందించిన మీదట యాజమాన్యం ముందస్తు చర్యలో భాగంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. సోమవారం పైపులైన్లు నెలకొల్పే విషయంలో ఎటువంటి అవాంఛనీయ మైన సంఘటనలు జరుగుతాయేమో అనే ఉద్దేశంతో, నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్ సింగ్ రానా, అనకాపల్లి డి.ఎస్.పి మల్ల మహేష్ నేతృత్వంలో సీఐ అప్పన్న, గఫూర్‌తోపాటు ఎస్సైలు మోహరించారు. పనులు జరుగుతున్న ప్రదేశానికి ఎవరిని వెళ్లకుండా చర్యలు చేపట్టారు.



## జనసేన రాష్ట్ర నాయకులు నాగబాబును కలసిన మీగడ

నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠి వివాహ రిసెప్షన్‌కి హాజరై జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ నాయకులు కొణిదెల నాగబాబును నక్కపల్లికి చెందిన టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు.

## నక్కపల్లిలో వైకాపా సంబరాలు...



నక్కపల్లి, నవంబర్ 6,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు మండల కేంద్రమైన నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద సోమవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పార్టీ నాయకులు వీసం రాజు, మన బాల తాతారావు, అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ, గొడుగుల బంగార్రాజు, ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీనివాసరావు, టైలర్ బుజ్జి, గాంధీ తోపాటు పలువురు ఉన్నారు.

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిని పరిశీలించి సూపరింటెండెంట్‌తో మాట్లాడారు. నూతనంగా నిర్మించిన అదనపు పడకల సామర్థ్యము దానికి సంబంధించిన భవనాలను కొద్ది రోజుల్లో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని అందుకు సంబంధించి ఇప్పటినుంచే ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యులకు సూచించారు. ప్రధానంగా ఈ నెల 16వ తేదీన అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి శెట్టి సత్యవతి, జిల్లా కలెక్టర్‌లు ఈ ప్రారంభోత్సవానికి రానున్నారని చెప్పారు. ఆసుపత్రికి సంబంధించిన పలు విషయాలపై మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఎమ్మెల్యేతో మాట్లాడారు, ఆసుపత్రిని దత్తత తీసుకున్న హెటీరో సమకూర్చిన వైద్య పరికరాలు విషయమై చర్చించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు విషయమై రోగులనిడిగి తెలుసుకున్న ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, సిద్ధ బత్తుల నూక తాత, వైద్యులతో పాటు ఇమామ్ ఉన్నారు.

## నేడు రాజకీయ పార్టీలతో సమావేశం...

నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో గుర్తింపు పొందిన వివిధ రాజికియ పార్టీల నాయకులతో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆర్వో రామలక్ష్మి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ అంబేద్కర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు, సహాయక ఓటర్ల నమోదు అధికారులు తహశీల్దారులు హాజరు కావాల్సినదిగా కోరారు.

## కొప్పిశెట్టి బుజ్జి పరామర్శించిన జనసేన నాయకులు శివదత్తు



నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి నాయకులు మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జిని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు అప్పలరాజు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను పర్యవేక్షించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, నవంబర్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరుగుతున్న పలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు సందర్శించి పేషెంట్‌లతో సంబాషించి, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాదికారులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇవి పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 21 సచివాలయాలలో నిర్వహించారు. పట్టణ ప్రాంతంలో సాయంత్రం 5:30ని.ల వరకు అందిన రిపోర్ట్ ప్రకారం 10037 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్ర కారుడు ద్వారపూడి శ్రీనివాస్‌కు బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డ్



గాజువాక నవంబర్ 6,ప్రభాతవార్త

కొత్త గాజువాక నెహ్రూనగర్‌కు చెందిన ప్రముఖ యువ చిత్రకారుడు, చిత్రకళోపాధ్యయుడు ద్వారపూడి శ్రీనివాస్ మనోహర్ బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డ్ అందుకున్నారు. చోడవరం చిత్రకళా నిలయం జాతీయ చిత్రలేఖనం పోటీల్లో శాలువతో సన్మానించి, బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డును, సర్టిఫికేను అందించారు ఆదివారం చిత్రకళా ప్రముఖులచే అందుకోవడం జరిగింది. గణేషుడు ఎక్రాలిక్ చిత్రం 3ఐ4 సైజ్ కాన్వాస్ బోర్డుపై చిత్రించటం జరిగింది. ఈ చిత్రం రెండు రోజులు జాతీయ చోడవరం చిత్రకళా ప్రదర్శనలో చోటు దక్కించుకున్నది, కళాకారులను, కళాభిమానులను ఆకట్టుకుంది.ఇతర రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిత్రకారులు, చిత్రకళా ప్రముఖులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. శ్రీనివాస్‌ను తోటి చిత్రకారులు,

## పాతవీధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



యలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ పాతవీధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేరు చెప్పి ప్రజలను దోపిడీ చేస్తుందని, నిత్యావసర సరుకులు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ఈ ప్రభుత్వం సామాన్య ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని, ఈ సైకో ప్రభుత్వానికి అంతిమ రోజులు దగ్గర పడ్డాయని, త్వరలోనే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రామరాజ్యం వస్తుందని, 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి వర్గానికి, ప్రజలకు సంక్షేమ పథకాలు, ఫలాలు అద్భుతాయని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి మద్దతు తెలిపి చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొటారు సాంబశివరావు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు గొర్లే నానాజీ, కరణం రవికుమార్, దేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గాజువాకలో శిష్ట కరణ వెల్ఫేర్ అసోసియేషన్ 10 కార్యవర్గ సమావేశం



గాజువాక, నవంబర్ 6, ప్రభాతవార్త

గాజువాక ఎస్బిటి హెూటల్‌లో గాజువాక శిష్టకరణ వెల్ఫేర్ అసోసియేషన్ 10వ కార్యవర్గ సమావేశం అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ త్వర లో జరగనున్న శిష్టకరణ కుటుంబసభ్యుల కార్తీక వనసమరాధన కార్యక్రమ ఏర్పాట్లుపై చర్చించడం జరిగిందన్నారు. త్వరలో గాజువాక శిష్ట కరణ సభ్యులు అందరికి ఈ కార్తీక వనసమారాధన కార్యక్రమం పూర్తి వివరాలు తెలియచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్ష, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కరకవలస గౌరీప్రసాదరావు, బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతి రావు, ఇతర కార్యవర్గ సభ్యులు నాగుమంత్రి వెంకటేశ్వరరావు, పొట్నూరు ఫణీంద్ర, ప్రతాపరావు శ్రీనివాసరావు, ముంగండ సుబ్రహ్మణ్య ప్రసాద్, డా.డబ్బీరు శ్రీకాంత్, బెహరా విజయ, కరకవలస ప్రసాదరావు, మంత్రి సత్యారావు, బెహరా దివ్య, కరకవలస శ్రీహరి, శివ్వం రమేష్, బలివాడ విజయకుమారి పాల్గొని ఈ కార్తీకవనసమారాధన కార్యక్రమం నకు తమ వంతు విరాళంగా 73వేలు రూపాయలు ప్రకటించడంతో గాజువాక శిష్టకరణ సంఘ హర్షం వ్యక్తం చేసింది.

## సిఎం జగన్‌కు గాజువాక ప్రజలు రుణపడి ఉంటారు : ఎమ్మెల్యే నాగిరెడ్డి




గాజువాక, నవంబర్ 6,ప్రభాతవార్త

గాజువాకలో ఏళ్ళ తరబడి పాతుకుపోయిన సమస్యలకు సీఎం జగన్నే పరిష్కారం చూపారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. గాజువాక టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ సోమవారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జ్ వైవీ సుబ్బారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఏపీఐఐసీ, స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల సమస్యలు, మున్సిపల్ స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయికి అభివృద్ధి చేసిన ఘనత జగన్కే దక్కుతోందన్నారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, విశాఖ ఉత్తరం నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ కే కే రాజు, విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు, 86వ వార్డ్ ఇంచార్జ్ దామా సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలపై దురుసుగా ప్రవర్తిస్తున్న పోతబత్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్టి మళ్ళా ధనలత



గాజువాక నవంబర్ 6,ప్రభాతవార్త

మహిళలపై దురుసుగా ప్రవర్తిస్తున్న తెదేపా నాయకుడు పోతబత్తుల శ్రీనివాస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్టి మళ్ళా ధనలత పోలీసులను డిమాండ్ చేశారు. సోమవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం శ్రీ వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీహరిపురం శ్రీనివాస్ బేకరీ వద్ద శ్రీను తన భార్య తో గొడవ పడుతుండగా అక్కడే నివాసం ఉంటున్న దున్న పద్మావతి అనే వృద్ధురాలు అడ్డుపడినందుకు ఆమెను చావగొట్టాడని దీనిపై భాదితులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి మరింత కక్ష పెంచుకొని తరచూ ఆమెను బెదిరించడంతో పాటు,అది తప్పు అని వారించిన వారందరిని బెదిరింపులకు పాల్పడడంతో పాటు కొడుతున్నారని తెలిపారు. దింతో బాధితులు మీడియా ముందుకు వచ్చి విషయం తెలిపుతున్నారని అన్నారు. తక్షణమే పోతబత్తుల శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్కాపురం పోలీసులను డిమాండ్ చేశారు. బాధితులు పెనుబోతు కిషోర్, దున్న గోవిందరాజు,వంగా శ్రీను,మాతా గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత గిరిజన మహిళలకు వైసిపి మూడు లక్షలు పరిహారం

### రీజనల్ కో-ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి



మాడుగుల నవంబర్ 6, ప్రభాతవార్త

ఈనెల 2వ తేదీన మాడుగుల మండలం ఘాట్ రోడ్డు జంక్షన్ లో వైఎస్సార్ పార్టీ నిర్వహించిన సాధికార బస్సుయాత్ర బహిరంగ సభకు వచ్చి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైన ముగ్గురు గిరిజన మహిళలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మూడు లక్షల రూపాయలు పరిహారం అందించనున్నట్టు పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి సోమవారం ఇక్కడ విలేకరులకు తెలిపారు. మాడుగుల మండలంలో ఆవురువాడ పంచాయతీలో పెద్ద గోర్రిగెడ్డ గ్రామస్తులైన కిలంబోయిన రాజులమ్మ(48) దిద్దిన లక్ష్మి (26) కోప్పల దేవుడమ్మ (40)లు గ్రామ సమీ పంలో దురదృష్ట వసాత్తు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాయని వెంటనే స్పందించిన మాడుగుల ఎంపిపి రామధర్మజ, పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ వారిని హుటాహుటీన విశాఖ తరలించి అత్యవసర వైద్య సేవలు అందేటట్టు కృషి చేశారన్నారు. అయినప్పటికీ పార్టీ పరంగా ఆ కుటుంబానికి చేయూత నివ్వాలన్న ఆశయంతో పార్టీ పరంగా ఒకొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్టు చెప్పారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం వైసిపి లక్ష్యమని ఆ దిశగాఈ బాధితులను కూడా ఆదుకోవడం జరిగిందని చెప్పారు. దీంతో వైఎస్ఆర్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బంధువుల ఇంటికి వస్తూ అందని లోకాలకు ఆటోలో నుంచి తుల్లుపడి మహిళ మృతి



మాడుగుల, నవంబర్ 6, ప్రభాతవార్త

బంధువుల ఇంటికి బారసాల నిమిత్తం వస్తున్న ఒక మహిళ మార్గమధ్యంలో ఆటోలో నుంచి తుళ్ళిపడి అందరిని లోకాలకు వెళ్లిన సంఘటన సోమవారం మాడుగులలో జరిగింది. ఈ మేరకు మృతురాలు బంధువులు ఉండూరు దేవుడు అందించిన వివరాలు ప్రకారం మాడుగుల మండలం పొంగలిపాక గ్రామానికి చెందిన నాయిని ఈశ్వరరావు భార్య సర్వ (45) మరో మహిళతో కలిసి సోమవారం మాడుగులలో గల బంధువుల ఇంట్లో జరిగే బారసాల కార్యక్రమానికి బయలుదేరారు. మార్గమధ్యంలో మాడుగుల అగ్నిమాపక నివారణ కేంద్రం సమీపంలో ఆటోలోంచి తుళ్ళి కిందపడి మృతి చెందింది. ఆమెతోపాటు మరో మహిళ కూడా ఆటోలో నుంచి పడిపోయినప్పటికీ ఆమెకు ఎటువంటి గాయాలు కాలేదు. అగ్నిమాపక కేంద్రం ఎదురుగా గల ఆర్ అండ్ బి రోడ్డు మధ్యలో గతంలో పెద్ద రంధ్రం ఏర్పడింది. ఆ రంధ్రం పూడ్చడం తో రోడ్డు అక్కడ కాస్త ఎత్తుగా రావడంతో ఇప్పటికే వివిధ వాహనాలు అక్కడ ప్రమాదానికి గురయ్యాయి. తాజాగా సోమవారం కూడా పొంగలపాకు నుంచి వస్తున్న ఈ ఆటో ఆ దిమ్మపై నుంచి దిగుతున్న సమయంలో ఆటోలో కూర్చున్న ఇద్దరు మహిళలు రోడ్డుపైకి తుళ్ళిపోయారు. దీంతో నాయిని సర్వ అనే మహిళ మృతి చెందింది. వెంటనే ఆమెను మాడుగుల ప్రభుత్వాసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో భర్త కుటుంబ సభ్యులు బోరును విలపించారు. పి శివరాంపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లికి తరలించారు.

## రాబోయే ఎన్నికల్లో పోటీకి సీపీఐ సిద్ధం : జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ




పాడేరు, నవంబర్ 6,ప్రభాతవార్త

రాబోయేసార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గం నుంచి భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీగా బరిలో నిలవడం ఖాయమని, దానికి సంబంధించి ఇప్పటి నుంచే పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ అన్నారు. పాడేరు సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్యుల సమావేశం లో ఆయన మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రాలలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీ, వైసీపీలను గద్దె దింపే సమయం ఆసన్నమైందని, రాబోవు సార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గం నుంచి సీపీఐ పార్టీ పోటీ చేస్తుందన్నారు. గతంలో చింతపల్లి నియోజక వర్గంగా ఉన్న సమయంలో రెండు పర్యాయాలు సీపీఐ తరపున గొడ్డేటి దేముడు విజయం సాధించడం జరిగిందని, ఆయన గుర్తు చేశారు. బీజేపీ, వైసీపీ ప్రభుత్వాల నియంతృత్వ, నిరంకుశ, నిర్ణయాలతో ప్రజలు విసిగిపోయారు. ఈ ప్రభుత్వం నిర్ణయాల వల్ల గిరిజనులకు తీవ్రర నష్టం కలుగుతుంది. వైసిపి ప్రభుత్వం వల్ల గిరిజనులకు ఒరిగిందేమీ లేదని గిరిజనుల్లో త్రివర అసంతృప్తి ఉందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గద్ద దింపేందుకు పార్టీ శ్రేణులంతా సైనికుల పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారన్నారు ఈ కార్యక్రమంలో. సిపిఐ పార్టీ నాయకులు కూద రాధాకృష్ణ, కమిడి సింహాచలం, రాజశేఖర్, రాజు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ శారదా పీఠాధిపతులను కలిసిన కె.కె రాజు



విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

విశాఖ,అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజుతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు సోమవారం విశాఖ శారదా పీఠాన్ని సందర్శించారు. స్వామి రాజశ్యామల అమ్మవారు, దక్షిణామూర్తి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, దాసాంజనేయ స్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

## నేడు అందుబాటులో ఉండని డిప్యూటీ సీఎం

మాడుగుల, నవంబర్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణఅభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు నవంబర్ 7న ప్రజలకు తారువ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండరు. కాబట్టి మాడుగుల నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరూ గమనించాలని పేర్కొన్నారు.

## మాడుగుల మండలానికి 31 వేలు చెత్తబుట్టలు



మాడుగుల, నవంబర్ 6, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మాడుగుల మండలానికి 31,000 చెత్తబుట్టలు వచ్చాయని ఎంపీపీ రామధర్మజ చెప్పారు. వాటిని అన్ని పంచాయతీలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వివిధ పంచాయతీలకు చెత్తబుట్టలు పంపిణీ చేశారు. వాటిని ప్రతి గృహానికి అందేటట్టు చూడాలని అలాగే ప్రజలు కూడా వాటిని సద్వినియోగపరుచుకునే విదంగా చర్యలు చేపట్టాలని చర్యలు చేపట్టాలని సూచించారు. ఎండిఓ మీనా కుమారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎడ్ల కళావతి, ఎస్ గంగాధర్, కే త్రిమూర్తులు, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ



మాడుగుల, నవంబర్ 6, ప్రభాతవార్త

సుమారు ఐదు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జంపిన గ్రామానికి చెందిన దేవగుప్తుని సురేష్ కుటుంబానికి రూ.5లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సోమవారం ఎంపీపీవీ రామధర్మజ అంద చేశారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దృష్టికి జంపేన సర్పంచ్, స్థానిక నాయకులు తీసుకువెళ్లడంతో, ఆయన ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి ఆర్థిక సాయం మంజూరయ్యే విధంగా కృషి చేశారని చెప్పారు. దీంతో ఈ మొత్తాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో మృతినీ కుటుంబీకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రాథమిక స్థాయి నుండి విద్యా ప్రమాణాలు మెరుగు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, నవంబర్6 ప్రభాతవార్త

ప్రాథమిక స్థాయి నుండి విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ సుమిత కుమార్ స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రేరణ ఆధ్వర్యంలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాల ప్రాథమిక పాఠశాలలు, కెజిబివి పాఠశాలలో విద్యా ప్రమాణాలపై నిర్వహించిన సర్వేపై ఎంఇఓలు, ప్రధానోపాధ్యాయులకు సోమవారం ఒక రోజు వర్కుషాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పఠనా సామర్ధ్యాలలో వెనుకబడి ఉంటున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం విద్యార్థులతో మాట్లాడి పిల్లల పఠనా సామర్ధ్యాలు పరిశీలించి తగని విధంగా బోధన అందించాలని చెప్పారు. ప్రాథమిక స్థాయిలో సక్రమంగా బోధిస్తే మధ్యలో బడి మానరని అన్నారు. తెలుగు, ఆంగ్ల భాషా, చరిత్ర, సంస్కృతి, గణితం బోధించాలని చెప్పారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహ పూర్వక వాతావరణం ఉంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కెజిబి పాఠశాలలో ఉన్న విద్యా ప్రమాణాలపై సంబంధిత ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాలు చదవడం, రాయడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ గౌరీ శంకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ప్రేరణ ప్రోగ్రాం మేనేజర్ జి. నారాయణ రావు, ఎంఇఓలు రామచంద్రరావు, సరస్వతి, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జననేత వైయస్ జగన్ ప్రజా సంకల్ప పాదయాత్రకు ఆరేళ్లు

### పాడేరు వైసిపి శ్రేణులు సంబరాలు



పాడేరు,నవంబర్6, ప్రభాతవార్త

జననేత వైయస్ జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి సోమవారంతో ఆరేళ్ళు పూర్తయిన సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా పాదయాత్ర మొదలు పెట్టి నేటికి 6 సంవత్సరాలయిన శుభ సందర్భంలో కేక్ కటింగ్ చేసి నాయకులందరూ ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఎఎంసి ఛైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మినుముల సరస్వతి, జిల్లా పార్టీ సభ్యులు సిరగం దసమూర్తి సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వనుగు బసవన్న దొర, మండల పార్టీ ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, గబ్బడ రాజారావు, ఎంపిటిసిలు కుంతూరు నరసింహమూర్తి, లకే రామకృష్ణ పాత్రుడు, సర్పంచులు వంతల రాంబాబు, వంతాల సీతమ్మ, సోమెలి లక్ష్మణరావు, కుర్రబోయిన సన్నిబాబు, వంతాల బొంజుబాబు కన్వీనర్లు ముదిలి సత్యనారాయణ, పలాసీ రామారావు, మినుముల కన్నాపాత్రుడు, మాదెల మోహనరావు,వంతాల నరేష్ సీనియర్ నాయకులు మోద బాబూరావు, గల్లెలి లింగమూర్తి, కుంతూరు బొంజుబాబు, ముధిలి సుదర్శన్,గెమ్మెలి ఈశ్వరరావులి పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక రాజకీయాలు వివరించేందుకే ప్రజా రక్షణ భేరీ

### 15న విజయవాడ బహిరంగసభను జయప్రదం చేయండి : పి.అప్పల నర్స పిలుపు



పాడేరు, నవంబర్ 6, ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతిస్తూ వైసిపి, టిడిపి, జనసేనలు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక రాజకీయాలను చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స అన్నారు. ఈనెల 15న విజయవాడలో జరగనున్న ప్రజారక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం జిల్లా కార్యాలయం పాడేరు మండల కార్యదర్శి ఎల్. సుందర రావుతో కలిసి పి.అప్పలనర్స పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా, దళిత, గిరిజన వ్యతిరేక రాజకీయాలను వైసిపి, టిడిపి, జనసేనలు బలపరుస్తున్నాయన్నారు. వాటిని ప్రజలకు వివరించడమే ప్రజారక్షణ యాత్ర లక్ష్యమని చెప్పారు. దీనిలో భాగంగా 15వ తేది విజయవాడలో జరగనున్న బహిరంగ సభను జయప్రదవ చేయాలని పిలుపునిచ్చారు. దళితులు, గిరిజనుల హక్కులను హరించేలా పార్లమెంటులో చట్టాలు చేస్తున్న బిజెపికి సంపూర్ణంగా మద్దతు ఇస్తూ ఆ పార్టీలు రాష్ట్రంలో మోసపూరిత రాజకీయాలు చేస్తున్నాయని తెలిపారు. పార్లమెంటులో మద్దతిస్తూ రాష్ట్రంలో సాధికార యాత్రలు చేయడమేంటని ప్రశ్నించారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రుల ఉపన్యాసాలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఒకవైపు సామాజిక న్యాయాన్ని సంహరిస్తూ మరోవైపు తామే కాపాడుతున్నామంటూ ఊరేగింపులు, సంబరాలు చేస్తూ సాధికారితను అపహాస్యం చేశారన్నారు. ఉపాధి హామీ పనులకు కోతలు విధించారని, బడ్జెట్లో నిధులు తగ్గించారని, దీనికి వైసిపి మద్దతు తెలిపిందని చెప్పారు. పనికి ఆహార పథకం మీద ఆధారపడేది ఎక్కువమంది దళితులు, పేదలేనని అప్పలనర్స వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొజ్జన్న, బాలయ్య పాల్గొన్నారు.

## జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, నవంబర్6, ప్రభాతవార్త

జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత కార్యాలయంలో మిషన్ వాత్సల్యకింద మంజూరైన 22 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిపై భర్తీ చేయుటకు వివిధ కేటగిరీలలో పనిచేయటానికి అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా జిల్లా బాలలా సంరక్షణ విభాగంలో 11 పోస్టులు మరియు ప్రత్యేక దత్తత విభాగంలో 11 పోస్టులు కేటాయించారు అని తెలిపారు. అభ్యర్థులు 2023 జూలై ఒకటవ తేదీ నాటికి 25 సంవత్సరాల నుండి 42 సంవత్సరాలు లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అర్హతలు, అనుభవం, తదితర వివరాలకు డిస్ట్రిక్ట్ వెబ్ సైటు హెటిటిపిఎస్://అల్లూరిసీతారామరాజు.ఏపి.జిఓవి.ఇన్‌లో చూడవచ్చని, దరఖాస్తు డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి అన్నీ ధృవ పత్రాల నఖళ్లు గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి దరఖాస్తుకు జత చేసి ఈనెల పదహారు తేదీ లోగా కార్యాలయ పని దినములలో (సాయంత్రం 5 గంటల లోపు) జిల్లా స్త్రీ శిశు సంక్షేమం సాధికారత- అధికారిణి వారి కార్యాలయము, తలారిసింగి (బాల సదనం ప్రక్కన), పాడేరు - 530124, అల్లూరి సీతారామరాజు జిల్లా వారికి రిజిస్టర్ పోస్ట్ ద్వారాగాని, స్వయంగా గాని సమర్పించవచ్చునని జిల్లా కలెక్టర్ వివరించారు. పూర్తి వివరాలు లేని దరఖాస్తులు తిరస్కరించబడతాయని కలెక్టర్ రేలిపారు. ఎటువంటి నోటీసు లేకుండా నియామకాలను పాక్షికంగా లేదా పూర్తిగా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని స్పష్టం చేసారు.

empty fileo/p:Layout 1 6/11/23 6:43 AM Page 1



## మిందిలో వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

స్థానిక 68వ వార్డు మింది గ్రామంలో అత్యంత ఆధునికమైన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ను వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి రాష్ట్రపరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పలువురు ప్రముఖులు సోమవారం ప్రారంభించారు.178లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక వైద్య సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. ఈకార్యక్రమంలో మేయర్ హరివెంకటకుమారి, కార్పొరేటర్ గుడివాడ అనూషలతీష్, వైసీపీ రాష్ట్ర నాయకులు గుడివాడ అప్పల రామ్మూర్తి పార్టీ నాయకులు ఈటి శ్యామలరావు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జికె కె రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వై వి సుబ్బారెడ్డి మంత్రి అమర్నాథ్ ఆసుప త్రిలో అందుబాటులోకి రానున్న వైద్య పరికరాలను ఈ ఆసుపత్రిలో వైద్య పరికరాలను ఈ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం ద్వారా రోగులకు వైద్య చికిత్సలు అందించడానికి అవకావం ఉంటుందని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో వైవి సుబ్బారెడ్డి తదితరులు మొక్కలు నాటారు.

## శ్రీప్రకాష్‌లో ఘనంగా ప్రారంభమైన రిమ్ జిమ్-2023

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల నందు రిమ్ జిమ్-2023ఘనంగా ప్రారంభమైంది, ఈరిమ్ జిమ్ నందు శ్రీప్రకాష్ విద్యాసంస్థల తుని, పాయకరావుపేట, అన్నవరం శాఖల విద్యార్థులు సుమారు 4500మంది పాల్గొననున్నారు. రిమ్ జిమ్ కార్యక్రమంలో సాహిత్యం, సంగీతం, ఆటలు క్రీడలు, లలిత కళాలు , ధియేటర్ ఆర్ట్స్ సైన్స్ వంటి అనేక అంశాల మీద జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ సూపర్ సీనియర్ విభాగాలలో 29రకాల పోటీలు నిర్వహిస్తున్నామని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ తెలిపారు. ఈరిమ్ జిమ్ కార్యక్రమం ఈనెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తామని ముగింపు కార్యక్రమం ఈనెల 11న జరుగుతుందని ఆయన తెలిపారు ఈకార్యక్రమం లో ప్రిన్సిపల్ ప్రోగ్రామ్ కన్వీనర్ అకడమిక్ ఇన్చార్జిలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గంలో ప్రజా సంకల్ప యాత్రకు..

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహించిన ప్రజాసంకల్పయాత్ర నేటికీ ఆరేళ్ళు పూర్తయిన నేపథ్యంలో లాసన్స్ బే కాలనీ విశాఖ తూర్పు నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సంబరాలు పార్టీ శ్రేణులు జరుపు కున్నారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పునియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి గనాఉ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపినీ చేశారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ పేదల కష్టాలు తెలుసుకునేందుకు వేసిన తొలి అడుగుకు ఆరేళ్ళు పూర్తియ్యాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో ప్రజా సంకల్ప యాత్ర (పాదయాత్ర)తో ఆరు వసంతాలయ్యాయి. 2017నవంబర్ 6వ తేదీన వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయ నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2017నవంబర్ 14నుంచి 2018డిసెంబర్ 3వ తేదీ వరకు 18 నెలల పాటు ప్రజా సంకల్ప యాత్ర సాగింది. ఏడు నియోజకవర్గాలు 14మండలాలు 66గ్రామల మీదుగా 263కిలోమీటర్ల మేర వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది జననేతతో కలిసి అడుగులు వేశారు పాదయాత్ర ద్వారా తెలుసుకున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలను అనుభవాలను మేనిఫెస్టోగా రూపొందించి 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి అధికారంలోకి వచ్చారు. రెండేళ్లలో 90శాతం నాలుగున్నరేళ్లలో 99శాతం హామీలు అమలు చేసి సీఎం జగన్మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారు. అధికారం లోకి వచ్చిన తొలిరోజు నుంచి సంక్షేమం రాష్ట్రాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గం వివిధ కార్పొరేటర్లు, వార్డు పార్టీ అధ్యక్షులు, పార్టీ సంఘాల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, వివిధ కార్పరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## పురంధేశ్వరిది క్రిమినల్ స్వభావం

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి

పురంధేశ్వరీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారని, దేశ వ్యాప్తంగా కోట్ల సంఖ్యలో పేరుకుపోయిన కేసులు త్వరిగతిన పరిష్కారం అయ్యేలా సంస్కరణలు తీసుకువచ్చే ప్రయత్నం, అలా కాకుండా బెయిల్ రద్దు చేయమని కోరడం వెనుక ఆమె క్రిమినల్ మైండ్ అర్థం చేసుకోవచ్చని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈమేరకు ఆయన సోమవారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. పురంధేశ్వరీ స్వభావం, ఆలోచనల్లో ఏదో పొరపాటు ఉందని తెలుస్తోందన్నారు. కోర్టు కేసులేమీ ఆస్తి కాదని, వాటిని ఎవ్వరూ తమ వద్ద ఉంచుకోవాలని కోరుకోరని, సాధ్యమైనంత తొందరగా వాటి నుంచి బయటపడాలని కోరుకుంటారన్నారు. పురంధేశ్వరీ అధికార పార్టీలో కీలకస్థానంలో ఉన్నందుకు కేసులు సత్వర పరిష్కారానికై సంస్కరణలు తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. అది ఆమె చేతుల్లోనే ఉందని, ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ చేతుల్లోనే ఉందన్నారు. బెయిల్ రద్దు చేయమనడంలో ఎంతమాత్రం అర్థం లేదన్నారు. నమ్మకద్రోహం అనేది పురంధేశ్వరీ వ్యక్తిత్వంలోనే ఉందని ఆయన ఆరోపించారు. తండ్రిని కాటికి పంపిన వ్యక్తికి పార్టీలు మారడం ఒక లెక్కా అని ప్రశ్నించారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి విలువల్లేని రాజకీయాలకు ఆమె చిరునామాగా మారిరారని ఆయన దుయ్యబట్టారు. ఇప్పుడు బీజేపీ అధ్యక్షురాలైనా బావ పార్టీ టీడీపీ సేవలో తరిస్తోందని ఆయన విమర్శించారు. ఇలాంటి వారినే మోసగాళ్లకు మోసగాళ్లు అంటారని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇటు సంక్షేమంలో అటు అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో నైతిక విలువలు లేని రాజకీయ పొత్తులు నడుస్తున్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఒకరకంగా, ఆంధ్రాలో మరో రకంగా రాజకీయ పొత్తులు ఉంటున్నాయని, ఎవరికీ అర్థంకాని రీతిలో ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోదని, భవిష్యత్తులో కూడా పొత్తుపెట్టుకోదని చెప్పారు.

## జివిఎంసీలో జగనన్నకు చెబుదాంకు 83వినతులు

7వ పేజీ తరువాయి..

స్వీకరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 83అర్జీలు స్వీకరించడమైనదని తెలిపారు అందులో ముఖ్యముగా ఒకటవ జోన్‌కు 1, రెండవ జోన్‌కు 17, మూడవ జోన్‌కు 15, నాల్గువ జోన్‌కు 2, ఐదవ జోన్‌కు 11, ఆరవ జోన్‌కు 14, ఎనిమిదివ జోన్‌కు 20, జివిఎంసీ ప్రధాన కార్యాలయానికి 3ఫిర్యాతులు అందాయని తెలిపారు. అలాగే రెవెన్యూ విభాగంకు 6, ప్రజారోగ్య విభాగమునకు 4, పట్టణ ప్రణాళిక విభాగ మునకు 45, ఇంజనీరింగ్ విభాగమునకు 19, మొక్కల విభాగానికి 7, యుసిడి విభాగానికి 2 ఫిర్యాదులు వచ్చాయని మేయర్ తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలని వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించనవి లేనివీ అనే వివరాలతో తర్వాత వచ్చే వారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తెలియపరచాలని అధికారులకు మేయర్ ఆదేశించారు. అదనపు కమిషనర్ వై శ్రీనివాస రావు ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు సిసిపి సురేష్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. నరేష్‌కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అంకౌంట్స్ వాసుదేవరావు కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్ఎ అండ్ ఎఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు కృష్ణారావు సత్యనారాయణరాజు, శ్యాంసన్ రాజు, డిపిఓ చంద్రిక అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డా.కిషోర్ బయోలీజిస్ట్ సాంబమూర్తి, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంపై ...

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

ఎన్నో ఎళ్లుగా సాగు చేసుకుంటున్న తమ భూములను జిల్లా కలెక్టర్, ఆర్డీవో కలసి ల్యాండ్ పుల్లింగ్ పేరుతో లాక్కొని దళారి రామారాజుకు కట్టబెడుతున్నారంటూ ఆరోపిస్తూ ముదపాక గ్రామ దళిత రైతులు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంపై దాడికి దిగారు. అధిక సంఖ్యలో దళితులు రైతులు మహిళలు కలెక్టర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒక్కసారిగా పోలీసులు, కలెక్టరేట్ సిబ్బంది ఎలర్ట్ అయ్యారు. జిల్లా కలెక్టర్ ఎ మల్లికార్జున, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ భూములు మా వద్దనుంచి లాక్కోడమే కాకుండా నష్ట ఫరిహారం చెల్లించలేదని, హైకోర్టులో వివాదం వున్నప్పటికి దళారి రామరాజు కు కట్టబెడుతున్నారని వారిపై చర్యలు తీసికోవాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు జిల్లా కలెక్టరేట్ బయట శాంతియుతంగా ఆందోళనలు చేయాలని వారికి సూచించారు ఈనేపథ్యంలో ముదపాక దళిత రైతుల నాయకులు నీలపు రమణ విలేకరుల తో మాట్లాడుతూ ముదపాక గ్రామంలోని దళితుల భూములను జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా దళారి రామరాజుకు ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తో కలిసి రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ముదపాక లబ్దిదారులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు వీరిపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టామని అలాగే హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. జగన్ ఆశయాలకు అనుగుణంగా భూములు ఇవ్వడానికి వీటిపై గ్రామ పంచాయితీకి వచ్చి విచారణ చేసి వ్యవహారంపై సిబిఐ చేత దర్యాప్తు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరో నాయకులు నీలపు రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేద దళితులకు మంచి చేస్తున్నప్పటికికి జిల్లా కలెక్టర మాత్రం ఇందు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ల్యాండ పుల్లింగ్‌లో స్వాధీనం చేసుకున్న భూములకు నష్ట పరిహారం చెల్లించలేదని మండిపడ్డారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముదపాక దళితులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఈనేపథ్యంలో పలువురు రైతులు స్పందించి వారి మనోగతాన్ని తెలిపారు. చెన్న పైడమ్మ మహిళా రైతు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా జీవనాధారంగా ఉన్నటువంటి తోటలను తొలగించి జీవనోపాథి లేకుండా చేశారని వాపోయారు. అనంతరం గోరపల్లి ముసలమ్మ మాట్లాడుతూ జీడి తోట లాగేసుకున్నారని నష్టపరిహారం చెల్లించలేదని దళారి లకు కలెక్టర్, ఆర్డీవో కలిసి నష్టపరిహారం చెల్లిస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు అందడం లేదని అన్నారు. గోరపల్లి దేముడు కనకమ్మ దంపతులు పాల్గొని మూడు ఎకరాలకు పైగా భూమి ఉంది భూములకు పట్టా పాస్ బుక్స్ ఉన్న నష్టపరిహారం ఇవ్వలేదని తెలిపారు. ల్యాండ పూలింగ్ పేరుతో వాటిని లాక్కోవడంతో కుటుంబంతో వీధిన పడ్డాం అని అన్నారు. జగన్ ఆశయాలకు కలెక్టర్ ఆర్డివో తూట్లు పొడుస్తున్నారని వివరించారు.

## కార్పొరేట్‌కు ధీటుగా ..

### రూ.5.16కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చిన హెచ్‌పిసిఎల్ -భాగస్వామ్యమైన హెచ్‌పిసిఎల్ ఈడీ రత్నరాజ్, హెచ్ఆర్ సీజీఎం కిరణ్‌కుమార్ -ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాఎ మల్లికార్జున

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నాడు నేడు పథకం ప్రయివేటు కంపెనీల సీఎస్ఆర్ నిధుల సహకారంతో కేజీహెచ్‌లో ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశామని సేవలను విస్తృతం చేశామని ఆధునిక వైద్య పరికరాలను వసతులను సమకూర్చామని తద్వారా కార్పొరేట్‌కు దీటుగా పేద ప్రజలకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాఎ మల్లికార్జున పేర్కొన్నారు. రూ.5.16కోట్ల సీఎస్ఆర్ నిధులతో హెచ్ పిసిఎల్ సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను ఆక్సిజన్ యంత్రాలను స్ట్రెచర్లను హెచ్‌పిసిఎల్ ఈడీ వి రత్నరాజ్, సీజీఎం కిరణ్‌కుమార్, కేజీహెచ్ సూపరిండెంట్ డాపి అశోక్ కుమార్ ఇతర వైద్యధికారులతో కలిసి స్థానిక కేజీహెచ్ సీఎస్ఆర్ బ్లాక్‌లో ప్రారంభించి అందుబాటులోకి తిసికొచ్చారు. అనంతరం ఒక్కో పరికరం వద్దకు వెళ్లి దాని పనితీరు గురించి ప్రయోజనాల గురించి నిపుణులు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డాఎ మల్లికార్జున మాట్లాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు అనుగుణంగా హెచ్‌పిసిఎల్ కంపెనీ ముందుకు వచ్చి సహకారం అందించటం అభినందనీయమన్నారు. నాడు నేడు పథకం సీఎస్ఆర్ నిధుల సహకారంతో కేజీహెచ్ కు ఇక్కడ సేవలు పొందే ప్రజలకు మేలు జరిగే విధంగా స్థానిక కంపెనీలతో మాట్లాడి సానుకూల నిర్ణయాలు తీసికుంటున్నామని ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టామని గుర్తు చేశారు ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్స్‌లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రజలు సంతోషం వ్యక్తి చేస్తారని పేర్కొన్నారు.

### మా భాగస్వామ్యం సంతోషం...కలెక్టర్ కృషి అభినందనీయం

పేదల ప్రజలకు వైద్య పరమైన సేవలందించే కార్యక్రమంలో బాగస్వామ్యం కావటం సంతోషకరమని ఇలాంటి బృహత్తర కార్యక్రమం కార్యరూపం దాల్చడానికి కలెక్టర చూపిన చొరవ చేసిన కృషి అభినంద నీయమని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి రత్నరాజ్ పేర్కొన్నారు. సీఎస్ఆర్ కింద విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని దానిలో భాగంగా కేజీహెచ్‌కు ఆధునిక వైద్య పరికరాలను అందించామని చెప్పారు. ఇదే చొరవతో భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసరావు ఏపీఎంఎస ఐడీసీ ఈఈ నాయుడు, కేజీహెచ్ సూపరిండెంట్ డాపి అశోక్‌కుమార్, వైద్యాధికారులు ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో ఇండక్షన్ మీట్

7వ పేజీ తరువాయి..

సెంటర్ చైర్మన్ సైంటిస్ట్ పివిఎస్ గణేష్‌కుమార్, విజయనగరం జెఎన్‌టియు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ కె బాబులు పినాం పీపుల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిండి హాజరయ్యారు. ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈనేపథ్యంలో గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ 20సంవత్సరాలు క్రితం ఇదే కళాశాలలో విద్యార్థిగా ఉన్న నేను అదే కాలేజీకి ముఖ్య అతిధిగా రావడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తెలుగు వారికి మంచి మేధాశక్తి కలిగి ఉందని వివిధ దేశాల్లో పని చేసే ప్రతి నలుగురు ఉద్యోగులలో ఒక తెలుగు వాడు ఉన్నాడన్నారు. భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎన్నుకునే రంగం ఏదైనా కానీ కృషి పట్టుదలతో పనిచేయడం ద్వారా అత్యున్నత స్థానాన్ని అందిపుచ్చుకోగలమని డా. ఏపీజే అబ్దుల్ కలాం మాటలను గుర్తు చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడం ద్వారా వాళ్లను అత్యున్నత స్థాయిలో ఉంచడం అనేది అవంతి కళాశాల లక్ష్యమని తెలిపారు. నర్సీపట్నం శాసనసభ్యులు ఉమాశంకర్‌గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నం లాంటి గ్రామీణ ప్రాంతంలో కళాశాల స్థాపించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధించి అత్యున్నత స్థానాల్లో ఉంచి అవంతి శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నర్సీపట్నం ప్రాంతంలో ఒక పరిశ్రమను ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. అనకాపల్లి జిల్లా సూపరిండెంట్ పోలీస్ కె వి మురళీకృష్ణ మాట్లాడుతూ మనజీవితంలో కాలం చాలా విలువైనదని కాలాన్ని మనం గౌరవించాలని కాలాన్ని వృధా చేయకుండా నిరంతరం విజయం కోసం కృషి చేయాలని కోరారు. నేర్చుకోవడం అనేది నిరంతమైన ప్రక్రియ మంచి విషయాలు నేర్చుకోవాలంటే రాగ్గింగ్ పాల్పడి మీ బంగారం భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచించారు.ఎన్ఎస్‌టిఎల్ సైంటిస్ట్ పివిఎస్ గణేష్ మాట్లాడుతూ గతంలో మనం ఇదర దేశాల నుంచి ఆయుధాలను దిగుమతి చేసుకునే వాళ్ళమని కానీ ఇప్పుడు స్వదేశీ పరిజ్ఞానం తో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే ఆయుధాలు తయారు చేస్తున్నామని ఈ మధ్య మన శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3 విజయవంతంగా ప్రయాగించడం మనం ఏ విషయంలోనూ తక్కువ కాదని నిరూపించారు.ఈ కార్యక్రమంలో పిండి శ్రీనివాస్, జెఎన్‌టియు విజయనగరం ఆచార్యులు డా.కె బాబులు, కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహన్‌రావులు పాల్గొన్నారు. అనంతరం ఈకార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిధులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఎం శ్రీనివాసరావు ముఖ్య అతిధులును గౌరవ అతిధులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## గాజువాకలో అశేష జనసందోహం నడుమ సామాజిక సాధికార యాత్ర

### సుపరిపాలన...సామాజికన్యాయం అదే జగనన్న లక్ష్యం : మంత్రి ధర్మాన -బాబు ఏనాడైన వెనుకబడిన వర్గాలకు మేలు చేసాడా...? : సీదిరి అప్పలరాజు -ఢిల్లీకి వెళ్ళి ముఖం చాటేసిన నువ్వు జగన్‌కి భయం రుచిచూపిస్తావా..? : ఎంపి నందిగాం సురేశ్ -భవిష్యత్ తరాలకు బాగుకు జగనే మళ్లీ సి.ఎం.కావాలి : గాజవాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక నవంబర్6,ప్రభాతవార్త



వైయస్ఆర్ సిపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర గాజువాకలో అశేష జనసందోహం మధ్య ఉత్సహంగా సాగింది. బస్సు యాత్రలో వచ్చిన నేతలు ఉత్తేజంతో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మిందిలో నూతనంగా నిర్మించిన ఆరోగ్యకేంద్రాన్ని మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. అనంతరం గాజువాక కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మత్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎం.పీ నందిగాం సురేష్ , మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాదర్ భాషా హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మంత్రి ధర్మాన ప్రసాద్ మాట్లాడుతూ సుపరిపాలన, సామాజిక న్యాయం అదే జగనన్న లక్ష్యం అని అన్నారు. 70ఏళ్ళలో మూడు రాజధానులు తిరిగామని మద్రాస్, కర్నూలు, హైదరాబాద్ లలో తిప్పారని గుర్తుచేసారు. వలస వచ్చిన టిడిపి నేతలే విశాఖ రాజధానిని వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. అమరావతి ధనవంతుల రాజధాని అని ప్రజలది కాదని అన్నారు. విశాఖను పరిపాలనా రాజధాని చేయాలన్న జగన్ నిర్ణయం సరైందని అన్నారు. రాష్ట్రమత్యశాఖమంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్సకారుడు పార్లమెంట్‌లో అడుగుపెట్టాడంటే అందుకు కారణం సి.యం. జగన్ అని అన్నారు. ఎస్సీఎస్టీ, బిసీ, మైనార్టీలకు ఆర్థిక రాజకీయ సామాజిక భరోసాను సి.యం.వైయస్‌జనగ్ కల్పించారని అన్నారు.బడుగు బలహీనవర్గాల వారికి చంద్రబాబు ఏనాడైన మేలు చేసారా అని విమర్శించారు. బాబు చేసింది శూన్యం అని అన్నారు.జనసైనికుల కష్టాన్ని చంద్రబాబుకు పవన్ తాకట్టు పెట్టేస్తున్నాడని అన్నారు. ఎంపి నందిగాం సురేష్ మాట్లాడుతూ డిల్లీకి వెళ్లీ ముఖం చాటేసిన నువ్వు జగన్‌కి భయం సూపిస్తావా అని లోకేష్ ఉద్దేశించి మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితితి లేదని అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో జగన్ ఇచ్చిన హామీలు 98శాతం నెరవేర్చారని అన్నారు. 2014లో చంద్రబాబును నమ్మెద్దు అన్న పవన్ ఇప్పుడు చంద్రబాబు సంకనాకుతున్నాడని ఎద్దేవ చేసారు. పవన్ లోకేష్, చంద్రబాబు, పురందేశ్వరిలు రాష్ట్రానికి పట్టిన శని అని అన్నారు. సోనియాలాంటి వ్యక్తిలను వ్యతిరేకించాలన్నా, ప్రజలను ప్రేమించాలన్నా అది వైయస్ కుటుంబానికే చెల్లుతుందని అన్నారు. మేయర్ హరివెంకట కుమారి మాట్లాడుతూ బీసీ మహిళకు మేయర్ పదవి, మైనార్టీ మహిళలకు కీలక పదవులు ఇచ్చి సామాజిక సాధికారత సాధించిన ఘనత ఒక్క సి.యం.జగన్ కే దక్కుతుందని అన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్‌కు మళ్ళీ సి.యం. జగనే అవ్వవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న గాజువాక హౌస్‌కమిటీ సమస్యను సి.యం. జగన్ త్వరితగతిన పరిష్కరించారని అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజల నుంచి అనూహ్య స్పం దన, అపూర్వ స్వాగతం లభించింది అంటే అది సి.యం. జగన్ సుపరిపాలనే అని అన్నారు. సి.యం. జగన్‌ను 30ఏళ్ళు పాటు ముఖ్యమంత్రిని చేసుకుంటే మన భవిష్యత్తుతరాల భవిత బాగుంటుందని అన్నారు. రానున్న ఎన్నికలలో సి.యం.గా జగన్ గెలుపించుకోవాలని అందుకు వైకా0పా శ్రేణులు సైనికులులా కష్టబ డాలని అన్నారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పలదేవన్‌రెడ్డి ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అవంతిశ్రీనివాసరావు,వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, వరుద కళ్యాణి, వంశీకృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తి రెడ్డి, వార్డుకా ర్పోరేటర్లు, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్లు నాయకులు, కార్తకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మైమరిపించిన 'సాజ్ ఔర్ అవాజ్' హిందీ చిత్రగీతాలు




జగదాంబ, నవంబర్ 6,ప్రభాతవార్త

డాబాగార్డెన్స్‌లోగల అల్లూరి విజ్ఞాన కేం ద్రంలో సోమవారం సాయంత్రం నూతన సంస్థ వ్యవస్థాపకులు విజ్జు ఆధ్వర్యంలో 'సాజ్ ఔర్ అవాజ్' సం స్థ ప్రారంభోత్సవం ను పురస్కరిం చుకుని నిర్వహించిన హిందీ సినీ సంగీత విభావరి అందరిని మైమరిపించింది.ఈ సందర్భంగా గాయనీ, గాయకులు విజ్జు,ఎండి రియాజ్, తాజ్,జమున, ఎంవిఆర్ నాగేశ్వరరావు పలు హిందీ చిత్రాల్లోని గీతాలను మధురంగా ఆలపించి ప్రేక్షకులను మైమరపించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎడిసిపి, గాయకుడు మహమ్మద్‌ఖాన్,మింది ఇబ్రాయిల్, సోషల్‌మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, కొణతాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో చంద్రబాబుకు అధికారం దక్కదు

### పార్టీని నడిపే దమ్ము పవన్ కళ్యాణ్‌కి లేదు -గత ఎన్నికల కన్నా భారీ మెజార్టీతో వైసిపి విజయం టీవీ సాధిస్తుంది : ప్రభుత్వ విప్ ధర్మ శ్రీ



చోడవరం, నవంబర్ 6, ప్రభాతవార్త

భవిష్యత్తులో చంద్రబాబుకు అధికారం దక్కదని, పవన్ కు పార్టీని నడిపి దమ్ము లేదని, అతని కంటే ఈసారి వైఎస్ ఆర్సిపి అత్యధిక మెజార్టీతో గెలుస్తాదని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. పార్టీ పరంగా నవంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆంధ్రకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులకు వివరించేందుకు చోడవరం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలతో సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని, పైగా ఆయన ఇచ్చిన హామీలేవి అమలకు నోచుకోలేదని అన్నారు. అదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు 98% అమలు అయ్యాయని అన్నారు. చంద్రబాబు వివిధ నేరాలలో ఇరుక్కుని జైలుకు వెళ్లాడని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. ఇక చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ పొత్తు కుదుర్చుకుంటాడని జగన్మోహన్ రెడ్డి చాలా కాలం నుంచి చెబుతూ వస్తున్నారని, ఈ పొత్తు అక్రమ సంబంధాన్ని తలపిస్తోందని విమర్శించారు. పవన్ కళ్యాణ్ కు పార్టీని నడిపే దమ్ము లేదని, ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదని అందుకే తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నాడని ఆయన అన్నారు. ప్రజలకు కష్టం వస్తే పవన్ కళ్యాణ్ ఎప్పుడైనా ఆదుకున్నాడా? అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి వచ్చిన, వైసీపీని ఢీకొనలేవని గత ఎన్నికల్లో కన్నా, మరింత అత్యధిక మెజార్టీతో తమ పార్టీ అధికారులకు రాబోతుందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తే పథకాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని హామీ ఇచ్చారు. నవంబరు 9వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఎందుకు ఆంధ్రాకి జగనన్నే కావాలి కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, జడ్పీటీసీలు ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు కచ్చితంగా పాల్గొనాలని చెప్పారు. ప్రతి గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా ప్రాంతాలలో వివిధ పథకాల కింద లబ్ధి చేకూరిన వివరాలను పొందుపరుస్తూ డిస్ప్లే బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు ఆ గ్రామ సచివాలయ పరిధిలో పార్టీ పతాకాన్ని ఏర్పాటు చేసి, దానిని ఆవిష్కరించాలని చెప్పారు. అలాగే ప్రతి వైసిపి కార్యకర్త ఇంటి మీద పార్టీ జెండా ఎగరేయాలని చెప్పారు. ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు గ్రామంలో ప్రముఖ నాయకులను, గ్రామ పెద్దలను పిలిచి, చంద్రబాబు పాలనకు, జగన్మోహన్ రెడ్డి పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరించాలని, అలాగే వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకోవాలని ధర్మశ్రీ సూచించారు. ఆ రాత్రికి పార్టీ ముఖ్య నాయకులందరూ అదే గ్రామంలో బస చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన గురించి ప్రజలకు తెలియజేయాలని, జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి వచ్చే ప్రయోజనాల గురించి వివరించాలని సూచించారు. మరుసటి రోజు ఉదయం వీరంతా అదే గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలపై రూపొందించిన కార్డును వారికి అందజేసి, ఎవరు ఎన్ని హామీలు నెరవేర్చారు అన్న అంశాన్ని వారిని అడిగి వాటిపై టిక్కులు పెట్టించాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలే ఎక్కువగా నెరవేరినందువలన ప్రజల నుంచి ఎక్కువ మార్కులు జగన్మోహన్ రెడ్డికే వస్తాయి. ఆ తర్వాత ఆపు బాబు నీ నాటకం.. జగనన్నే మా నమ్మకం అన్న స్టాంపును సంబంధిత బుక్లెట్లో వేయించి పార్టీ నాయకులు ఆ కార్యక్రమాన్ని ముగించాలని చెప్పారు . గతంలో చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రస్తుతం నడుస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ఏ విధంగా విజయవంతం చేశారో, ఈ కార్యక్రమాన్ని కూడా అంతకుమించి దిగ్విజయం చేయాలని ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. చోడవరం నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్రంలో 84 లక్షల ఎకరాల భూములకు ముఖ్యమంత్రి మోక్షం కలిగించనున్నారని చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఈ ముఖ్యమంత్రి అమలు చేశారని ఇంకా ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువక సత్యారావుతో పాటు నాలుగు మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వరల్డ్ క్రాస్ బోర్డు షూటింగ్ క్రీడాకారుడు...

విశాఖపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 22వ వార్డు మద్దిలపాలెం ప్రాంతతానికి చెందిన పేపకాయల సాయి కౌశిక్ (13) వరల్డ్ క్రాస్ బోర్డు షూటింగ్ ఛాంపియన్షిప్ లో సిల్వర్ పధకాలు సాధించిన మేరకు సోమవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ, ని లాసన్స్ బే కాలనీ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసిన మేరకు కౌశిక్ ను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ఇటీవల ఆగ్రాలో అభినందించారు. ఇటీవల ఆగ్రాలో అక్టోబర్ 26నుంచి నవంబర్ 1 వరకు జరిగిన పదవ ప్రపంచ క్రాస్ బోర్డు ఛాంపియన్షిప్ పోటీలకు గాను ఇండియా తరపున విశాఖకు చెందిన సాయి కౌశిక్ కు క్రాస్ రైఫిల్ కాంపౌండ్ రికార్డు లో రెండు సిల్వర్ మెడల్స్ సాధించడం గత రెండు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో మూడు బంగారు పధకాలతో పాటుగా అంతర్జాతీయ స్థాయిలో ఈ పోటీల్లో పతకాలు

## అలరించిన శివసాయి సంగీత విభావరి

జగదాంబ, నవంబర్ 6,ప్రభాతవార్త



శివసాయి సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అలరించింది. మూడు గంటలపాటు నిర్విరామ సినీ గీతాలతో సంగీత విభావరి సంస్థ వ్యవస్థాపకుడు విఎం గోపాలరావు సారథ్యంలో ఆకట్టుకుంది.గాయని గాయకులు విఎం గోపాలరావు, బంగారురాజు, మహమ్మద్‌ఖాన్, బొమ్మిడి సత్యనారాయణ,రాము, ఎంఎస్ మూర్తి, శ్యామ్‌సుందర్, వికె రత్నం, హేమంత్‌కుమార్, లక్ష్మీస్వరూప, అంబిక, శ్వేత, వాసంతి తదితరులంతా ట్రక్స్‌పై గీతాలు పాడి ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని షోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సన్‌మూర్తి,రమణమూర్తి, వఠ్రే నాంచారయ్య, చింతాప్రభాకర్, కొణతాలరాజు,రంగారావు తదితరులు అంతా ప్రారంభించారు. అనంతరం కళాకారులను అభినందించారు.

## సీఎంఆర్ లో దీపావళి ప్రమిదుల స్టాల్ విక్రయాలు ప్రారంభం

విశాఖసిటీ నవంబర్ 6, ప్రభాతవార్త



సంపూర్ణ సంస్థ పిల్లలు తయారుచేసిన దీపావళి ప్రమిదల స్టాల్ ను జిల్లా కోర్టు సమీపంలో గల సిఎంఆర్ షాపింగ్‌మాల్ లో సోమవారం సీఎంఆర్ మేనేజర్ మాడా చంద్రశేఖర్ ఆజాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ సౌజన్యం తో ఇక్కడ గత 23 ఏళ్లుగా ప్రమిదల స్టాల్ ఏర్పాటు చేస్తున్నాము అని గుర్తు చేసారు. సంస్థ అధినేత రమణ ద్వారా వారికి ఏటా రూ.50 వేల అర్థిక సాయం చేస్తున్నాముఅన్నారు. అనంతరం ఆయన సంస్థ ప్రతినిధులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశామని చెప్పారు. ప్రజలు, వినియోగదారులకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్క ప్రమిదలు కొనుగోలు ద్వారా దివ్యాంగులకు చేయూత ఇవ్వాలని ఆయన కోరారు. సంపూర్ణ దివ్యాంగుల సంస్థ ప్రతినిధులు ఉషారెడ్డి, రాజుమాట్లాడుతూ 23 ఏళ్లుగా ఇక్కడా దీపావళి ప్రమిదల స్టాల్ ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. తమ సంస్థ కు ఏటా రూ50 వేల ఆర్థిక సాయం అందజేస్తున్న సిఎంఆర్‌సంస్థ అధినేత మావూరి వెంకటరమణకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ సంస్థ ప్రతినిధులు, సంపూర్ణ సంస్థ సభ్యులు,దివ్యాంగులు పాల్గొన్నారు.

## నేడు రంగస్థల కోవిదుడు రావూజీ 85వ జయంతి వేడుకలు

జగదాంబ, నవంబర్ 6,ప్రభాతవార్త



రంగస్థల కోవిదుడు రావూజీ 85వ జయంతి వేడుకలను రంగసయి నాటక సంఘం, రంగసాయ నాటకగ్రంధాలయంల ఆధ్వర్యంలో విశాఖ నాటకరంగ దిశా నిర్దేశకులు, రంగస్థల కోవిదులు రావూజీ 85వ జయంతి వేడకలు, 'రావూజీ రంగస్థల పురస్కారాల ప్రదానోత్సవంను ఈనెల 7వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు విశాఖపట్నం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకులు బాదంగీరుసాయి తెలిపారు.ఈ సందర్భంగా రావూజీ రంగస్థల పురస్కారాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్ రంగస్థల విభాగంలో డా.మల్లెల రాజేంద్రప్రసాద్‌తోపాటు డా.మరపట్ల భాస్కరరావు, డా.మీగడ శశిభూషణ్ సావమిలకుఅందచేస్తున న్నట్టు బాదంగీరుసాయి తెలిపారు. విశాఖ నగరంలోని నాటక కళాకారులు, వూజీ అభిమానులు, నాటక రంగ అభిమానులు విచ్చేయాల్సిందిగా ఆయన కోరారు. సంథానకర్తగా నాగనబోయిన నాగేశ్వరరావు (ఎన్ఎస్ఆర్) వ్యవహరిస్తారని బాదంగీరుసాయి తెలిపారు.

## 8న గీత్ సంగీత్ సినీ సంగీత విభావరి

జగదాంబ, నవంబర్ 6,ప్రభాతవార్త

గీత్ సంగీత్ సినీ సంగీత సంస్థ వ్యస్థాపకుడు,గాయకుడు మాజీ ఎడిసిపి మహమ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో 'సామజవరగమనా... పేరిట సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నటు మహమ్మద్‌ఖాన్ తెలిపారు.సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన పలువురు గాయనీ, గాయకులు పాల్గొని సినీ గీతాలు ఆలపిస్తారని మహమ్మద్ ఖాన్ తెలిపారు.

emtpy fileo/p:Layout 1 6/11/23 6:43 AM Page 1



## ఉమ్మడి కార్యాచరణపై టిడిపి, జనాసేన కసరత్తు



వి.ఆర్.పురం, నవంబర్ 6,ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనాసేన రెండు రాజకీయ పార్టీలు కలిసి పోటీచేయనున్నట్లు ఆయా పార్టీల అధినాయకులు రాష్ట్ర స్థాయిలో ప్రకటించిన విషయం విధితమే. దీంతో మం డలాల్లో ఇరు పార్టీల శ్రేణులు ఉమ్మడి కార్యాచరణ రూపొందించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఇందులో భాగంగా సోమవారం వి.ఆర్.పురంలో తొలిసారిగా టిడిపి, జనాసేన ఇరు పార్టీల అధ్యక్షులు ఆచంట శ్రీను, ములకాల సాయికృష్ణల అధ్యక్షతన ఆయా పార్టీల నాయకులు భేటీ అయ్యారు. ముమ్ముందు చేపట్టాల్సిన కార్యక్రమాలు, నిర్వహించాల్సిన పోరాటాలపై సుదీర్ఘంగా చర్చించారు. నాయకులు తీసుకునే నిర్ణయాల పట్ల ఇరు పార్టీల కార్యకర్తలు సమన్వయంతో వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని వారు కార్యకర్తలకు ఉపదేశించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, స్థానిక జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, టిడిపి మండల కార్యదర్శి బురక కన్నారావు, ఉపాధ్యక్షుడు ముత్యాల రాంబాబు, జనసేన పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు ప్రమీల, కెచ్చెల పోషిరెడ్డి, బావుల అంజన్ రావు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, ఐటిడి పి కన్వీనర్ ముత్యాల సిద్దు, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి అచ్చిరాజు, బూత్ కన్వీనర్ రేవు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్ దవాఖానా సీజ్.....

ఎటపాక, నవంబర్ 6, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ పి.ఓ ఆదేశాల మేరకు చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామంలోని జమాల్ ఖాన్ నాటు మందుల తయారీ కేంద్రాన్ని డా.పి.పుల్లయ్య డిప్యూటి డిఎం.అండ్ హెచ్.ఓ చింతూరు తహసీల్దార్ సుబ్బారావు తనిఖీ చేసి అక్కడ దొరికిన చూర్ణలు, పసరమందు గోలీలు తదితర మందులను స్వాధీనం చేసుకొని, వాటిని సీజ్ చేయడం జరుగిందని అన్నారు. అలాగే ఎటపాకలోని జమాల్ ఖాన్ దవాఖానాను ఎటపాక తహశీల్దార్ పృధ్వి నెల్లిపాక ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రత్యుష్ సందర్శించి అక్కడ దొరికిన మందులను స్వాధీనం చేసుకుని వాటిని కూడా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్సీపీ అధ్వర్యంలో నగదు వితరణ



ఎటపాక, నవంబర్ 6, ప్రభాతవార్త

జననేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాద యాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తి అయిన సంద ర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఎటపాక కేంద్రంలోని రాజుపేట గ్రామంలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సీపీ నాయకులు శీలం నాగేశ్వరావు ఆధ్వర్యంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సహకార తో అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సజ్జల వంశీకృష్ణకు ఎటపాక మండల వైఎస్ఆర్సిపి తరఫున 18000 నగదును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉబ్బా సుష్మిత, మండల అధ్యక్షులు తానికొండ వాసు, జేఏసీ కన్వీనర్ గోసు ప్రశాంత్ జిల్లా నాయకులు కురినాల వెంకటేశ్వర్లు, కన్నాయి గూడెం సచివాలయ కన్వీనర్, యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ, గుండాల ఉపసర్పంచ్ శశి కుమార్, శీలం కృష్ణ, రాము, ఎటపాక మండల నాయకులు మోతుకూరి రాంప్రసాద్, బర్ల వెంకటరత్నం, వార్డు మెంబర్ నాగమణి, పెనుబల్లి మంజు, ధనపాల కుమార్, శీలం శ్రీను, సజ్జా సింహాచలం, శీలం శివ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధీర ఫౌండేషన్, అరబిందో ఫార్మా ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ శిబిరం

మాధవధార, నవంబర్ 6, ప్రభాతవార్త



మహిళలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా పురుషులతో సమానంగా ప్రపంచంతో పోటీపడుతున్న తరుణంలో మహిళలు విద్యతోపాటు, ఉపాధి శిక్షణ, ఉద్యోగ రంగాల్లో మంచి నైపుణ్యంతో రాణించాలని మహా సంకల్పంతో అరబిందో ఫార్మసీ ఫౌండేషన్ సహకారంతో దీరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నివాసంలో విజయనగరం పూర్వ లోక్‌సభ సభ్యులు డా.బొత్స ఝాన్సీలక్ష్మీ, అరబిందో ఫార్మసీ ఫౌండేషన్ హెచ్ఆర్ కమలాకర్ రెడ్డి, దీరా ఫౌండేషన్ సిఇఒ చక్రధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా, విజయనగరం జిల్లా, జొన్నవలస గ్రామం కేంద్రంగా ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనలో భాగంగా టైలరింగ్‌లో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత శిక్షణ పొందిన మహిళలు కుట్టిన వస్త్రాలను డా.బొత్స ఝాన్సీలక్ష్మీ పరిశీలించి ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనలో భాగంగా మంచి నైపుణ్యంతో రాణించి మరెన్నో నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని శిక్షణ పూర్తి చేసుకున్న యువతను అభినందించారు.

## వైట్‌హౌస్ ఎగ్జిబిషన్‌కు విషేష్ స్పందన

మాధవధార, నవంబర్ 6, ప్రభాతవార్త



విశాఖ 104 కూడలి ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైట్‌హౌస్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభిస్తుందని స్థానిక నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, పార్క్, లైబ్రరీ, ఎగ్జిబిషన్ హాల్ ఉత్సవాలు అందరినీ ఆలరింప చేశాయి. సాంస్కృతిక, విద్యాపరమైన నేపధ్యంలో జరుగుతాయి. ప్రదర్శనలలో ప్రధాన మ్యూజియంలు, చిన్న గ్యాలరీలు, వివరణాత్మక ప్రదర్శనలు, సహజ చరిత్ర సంగ్రహాలయాలు, చరిత్ర సంగ్రహాలయాలు, వాణిజ్యపరంగా దృష్టి కేంద్రీకరించబడిన ప్రదర్శనలు, వాణిజ్య ప్రదర్శనలు వంటి అనేక రకాలైన కళలు అందరిని ఆలోచింపచేసాయి ఎగ్జిబిషన్ ప్రదర్శన సుమారుగా మరో నెల రోజులు పాటు ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.



## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మాధవధార, నవంబర్ 6, ప్రభాతవార్త

స్కూలు బస్సులపై తనిఖీలు చేసి నిబంధనలను ఉల్లంఘించిన 3 బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. స్కూలు బస్సుల యాజమాన్యం బస్సులకు అన్ని పత్రాలు నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనదని ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## ఉమ్మలాడ గ్రామ పంచాయతీలో అవకతవకలపై స్పందనలో ఫిర్యాదు

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జనసేన పార్టీ నాయకులు



మునగపాక నవంబర్ 6, ప్రభాతవార్త

ఉమ్మలాడ గ్రామంలో పంచాయతీలు జరుగుతున్న అవకతవకలపై జనసేన పార్టీ నాయకులు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు సోమవారం చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొల్లెటి ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ అనారోగ్యం కారణంగా గత సంవత్సరం నుంచి పంచాయతీకి విధులకు హాజరు కాకపోవడం అలాగే ఆవిడ సంతకాలు చేసే పరిస్థితిలో కూడా లేరు అయినప్పటికీ పంచాయతీలో బిల్లులు ఇతర సర్పంచ్ చేయాల్సిన సంతకాలు పంచాయతీ కార్యదర్శి, వైసీపీ పార్టీ చెందిన వ్యక్తి దొంగ సంతకాలు ద్వారా పంచాయతీని నడిపిస్తు న్నారని అనుమానాన్ని వ్యక్తం చేస్తూ ఫిర్యాదుల పేర్కొన్నారు. అలాగే గ్రామంలో మంచినీటి కొరత పూడికలు తీయకపోవడం వంటి సమస్యల వల్ల గత నెల రోజులుగా మంచినీళ్లు కోసం ప్రజల అవసరం పడుతున్నారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తే ప్రజలు వీటన్నిటిని అడుగుతారని ఉద్దేశంతో గ్రామసభ పెట్టకపోవడం చాలా ఘోరమని ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని అన్నారు. ఈ సమస్యలపై స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకొని అలాగే గ్రామంలో మంచినీటి సరఫరా కొరత లేకుండా చూడాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, కార్యదర్శి చంద్రమోహన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పల్లి నరసింహారావు, కార్యదర్శి కరోతి వాసు, మూర్తి పాల్గొన్నారు.

## స్పందించే హృదయం ఆధ్వర్యంలో 26న ఎన్.ఎం.ఎం.ఎస్ నమూనా పరీక్ష

### కరపత్రాలను ఆవిష్కరిస్తున్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు

మునగపాక,నవంబర్ 6, ప్రభాతవార్త



స్పందించే హృదయం సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభ ఉపకార వేతనం ఎన్.ఎం.ఎం.ఎస్ నమూనా పరీక్ష 26న ఉదయం 8 గంటలకు జిల్లాలో 4 కేంద్రాలలో ఉంటుం దని అందులో మునగపాక ఒక కేంద్రంగా నిర్వహించే కరపత్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. సంస్థ సభ్యులు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 22 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు కరణం నాయుడు, జనార్ధన్, భూదేవి పాల్గొన్నారు.

## ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలి



గొలుగొండ, నవంబర్ 6, ప్రభాతవార్త

విజయవాడలో ఈనెల 15న జరుగు ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా చేపట్టిన బైక్ ర్యాలీ బైకు ర్యాలీ గొలుగొండ మండలం చేరుకుంది. మం డల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ఎన్.గదబపాలెం లో సిపిఎం సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. బైక్ ర్యాలీ నిమ్మగెడ్డ, సీతకండి, గైరంపేట, ముంగర్లపాలెం, మీదగా పాకలపాడు, పోలవరం, చీడిగుమ్మల తదితర గ్రామాలలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయాల్సిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేక హెూదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫాక్టరీ, రామాయపట్నం మేజర్ పోర్టు, రాజధాని నిర్మాణం, రాయలసీమ, ఉత్త రాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కేంద్ర విద్యాసంస్థల ఏర్పాటు, కడప ఉక్కు, రైల్వే జోన్ వంటి విభజన హామీలలో ఏ ఒక్కటీ అమలు కాలేదు. రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజెపి అంతటితో ఆగకుండా మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును తెగనమ్మడానికి తయా రైందన్నారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ బిజెపి పాలనలో మొత్తం దేశమే అస్తవ్యస్తంగా తయారైంది. బిజెపి బుల్‌డోజర్ రాజకీయాలతో అన్నద మ్ముల్లా సమైక్యంగా మెలగవలసిన ప్రజలమధ్య విద్వేషాలు రాజేస్తోంది. అయినా వెన్ను చూపని రైతన్నల పోరాట తెగువకు తలొగ్గి చివరికి ఆ చట్టాలను రద్దు చేసింది కాని ఆ సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి రైతన్నలకు ద్రోహం చేస్తోందన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ మొల్లి హేమలత జన్మదిన వేడుక

### ముఖ్య అతిథులుగా హాజరైన టి.డి.పి.నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, టిడిపి శాసనసభ్యులు గంటా శ్రీనివాస్, పెతకంశెట్టి గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు

పీఎం పాలెం, నవంబర్ 6, ప్రభాతవార్త



నన్ను నమ్మిగెలిపించిన వార్డు ప్రజల కోసం అహర్నిశలు సహాయ సహకారాలు అందించడం లోనే అసలైన ఆనం దం పొందుతున్నానని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లిహేమ లత పేర్కొన్నారు. సోమవారం 5వ వార్డు కార్పొరేటర్ హేమలత పుట్టిన రోజు వేడుకలు బొట్టవానిపాలెం పార్టీ కార్యాలయంలో అంబరాన్ని అంటాయి. టి.డి.పి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, టిడిపి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, పెతకంశెట్టి గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు. జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్-లీడర్ గంధం శ్రీనివాస రావు, కార్పొరేటర్లు పిల్ల మంగమ్మ వెంకట్రావు, గొలగాని మంగవేణి పోలరావు, శరగడం రాజశేఖర్, పి.వరాహ నరసింహం, నీలుబాబు, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు,రాపర్తి కన్నా, సేనాపతి వసంత శంకరరావు, గాడు అప్పలనాయుడు, పాసర్ల ప్రసాద్ అతిథులుగా హాజరై టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లిలక్ష్మణరావు గారాలపట్టి కార్పొరేటర్ మొల్లి హేమలతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనసన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వమత వేదపండి తులు ఆశీస్సులు అందించారు. ఈసందర్భంగా మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గ ప్రజలు నేను ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్నప్పుడు, నన్ను సొంత కుటుంబ సభ్యుడిగా ఆదరించారని, మంచి చేసే నాయకుడిని గుర్తుపెట్టుకునే మనస్తత్వం ఉన్న ప్రజలు ఈ నియోజకవర్గంలో ఉన్నారని, రానున్న ఎన్నికలలో వైసీపీకి గుణపాఠం తప్పదని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, జగన్‌పై సీబీఐ11 చార్జిషీట్లు నమోదు చేసిందని, జగన్‌పై ఉన్న ప్రతీ కేసులో సెక్షన్ 420 నమోదైనట్లు చెప్పారు. ఆయన బెయిల్‌పై వచ్చి పదేళ్లకు పైగా అవుతుందని తెలిపారు. జగన్ నమోదైన కేసుల్లో ఆయన 341 వాయిదాలకు వెళ్ల లేదని, ఆర్థిక నేరాలపై అరెస్ట్ అయిన వ్యక్తి ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని ఎద్దేవాచేశారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు మాట్లాడుతూ బాబు పాలనతోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని, వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు. బాబు పాలనతోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని, చంద్రబాబుపై ఒక్క ఆధారం లేకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని, భీమిలి నియోజకవర్గం మళ్లీ టీడీపీ కైవసం చేసుకోవడం ఖాయమని, వైసీపీ నాయకులు చెప్పే మాటలు ప్రజలెవరూ నమ్మే స్థితిలో లేరని అన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో వైసీపీ పార్టీ తరుపున జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే గెలవాలని, ఇసుక దోపిడీ చేసేది జగన్ కానీ కేసులు పెట్టేది బాబు పై అని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాజమండ్రి నుంచి 14గంటలు దారి పొడువునా ప్రజలు నీరాజనాలు పలికారని, జగన్‌పై ఎన్ని కేసులు ఉన్నాయో అన్ని కేసులు బాబుపై పెట్టబోతున్నారని కానీ బాబుపై కక్షతోపెట్టే కేసులు ఒక్కటి కూడా నిలబడదని అన్నారు. జనసేన టీడీపీ కాంబినేషన్ సూపర్ హిట్ కాబోతుందని, కుప్పం సంగతి తరవాత ముందు పులివెందెల చూసుకోండని వెలగపూడి అన్నారు. కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు అందించిన వారికి, తనవెన్నంటిఉండి రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి పనిచేసిన పార్టీ పెద్దలు, యువత, కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారాలు చేసుకుంటున్నానని తెలియజేశారు. స్థానిక సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, వార్డులో ఎటువంటి సమస్యలున్న వెంటనే పరిష్కరిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా ప్రజాసేవలో ఉంటానని ప్రజలకుహామీ ఇచ్చారు. జనసేన నాయకులు నక్కా శ్రీధర్, శ్రీకాంత్ రెడ్డి, బీ.వి. కృష్ణయ్య, ఈ.ఎన్.ఎస్.చంద్రరావు, శాకరి శ్రీను, నాగోతి నర్సి నాయుడు, సంతోష్ నాయుడు, దేవర శివ, ఆకుల శివ, టి.డిపి.వార్డ్ అధ్యక్షులు 5,7,8,98 నాగోతి సత్యనారాయణ (జపాన్), పిల్లా నర్సిం గరావు, శెట్టిపల్లి గోపి, పంచదారల శ్రీనివాస్, విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, బోయి వెంకటరమణ, బోయిరమాదేవి టిడిపి సీనియర్ నాయకులు నమ్మిశ్రీను, ఈగలరవి, అచ్యుతరావు, నాగోతి సూర్యప్రకాష్, లంకా రాజేంద్రప్రసాద్ (పొట్టి ప్రసాద్), ఈయపునాయుడు, కొండపురాజు, బొడ్డేపల్లిరంగా, ఆవాల నీలయ్య, కంబాపు కామరాజు, కరుమూజు గోవింద్, జోగేశ్వరపాత్రో, కొత్తల శ్రీనివాస్, అధిక సంఖ్యలో వార్డు ప్రజలు అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాల్లో గుర్తించిన 1600 మంది కాటరాక్ట్ కేసులు.. ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

పీఎం పాలెం, నవంబర్ 6, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 30వ తారీఖు నుండి 7 నవంబర్ వరకు జరిగిన కంటి వెలుగు శిబిరాల్లో గుర్తించిన సుమారు 1600 మంది కాటరాక్ట్ కేసులు, సుమారు 500 మంది ఇతర రెఫరల్ కేసులను అధిక ప్రాముఖ్యత ప్రాతిపదికన ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో సత్వర వైద్యం అందించేలా వారికి ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ప్రత్యేక ఔట్ పేషెంట్ విభాగాన్ని ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరిం టెండెంట్ డా.పి.విశ్వమిత్ర తెలిపారు. ఈ ప్రత్యేక విభాగంలో రెఫరల్ చేయబడిన రోగులను ప్రత్యేకంగా వైద్యులు తనిఖీ చేసి ఆపరేషన్‌లు అవసరం అయిన వారికి ప్రత్యేక ఆపరేషన్ బ్లాక్‌ను మిగతా స్పెషా లిటీకి సంబంధించిన రోగులు వస్తే ఆధునిక పద్ధతుల్లో గ్లకోమా, రెటీనా, మెల్లకన్ను తదితర రోగులకు ప్రత్యేక స్పెషాలిటీ క్లినిక్స్‌లో వైద్యం అందించ బడును కళ్లద్దాలు అవసరం అయిన వారికి ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయడం జరుగతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలి అని కోరుచున్నామన్నారు.

## జనరంజక పాలన అందిస్తున్న సీఎం జగన్ : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త

సీఎం జగన్ జనరంజక పాలన అందిస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం ప్రజాసంకల్ప పాదయాత్ర ఆరేళ్లు పూర్తి చేసుకున్న సంద ర్భంగా నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గల దివంగత నేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 3648 కిలో మీటర్ల పాదయాత్రలో ఎంతో మంది కష్టాలు చూసి, కష్టాలు విన్నారని, అధికారంలోకి వస్తే ప్రతీ ఒక్కరికి రాజకీ యాలకు అతీతంగా న్యాయం చేస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ఈ నాలుగున్నరేళ్ల కాలంలో పార్టీలు, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పట్టణ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, అయ్యక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ చోటి, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.5లక్షల సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నర్సీపట్నం, నవంబర్ 6, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి 11వ వార్డుకు చెందిన ద్వారపురెడ్డి వెంకటరమణ కుమారుడు ద్వారపురెడ్డి చంద్రమౌళి ప్రమాదశాత్తు విద్యుత్ షాక్కు గురై రెండు చేతులు కోల్పోయాడు. అతని ప్రాణం కాపాడటం కోసం డాక్టర్లు అతని రెండు చేతులు, కాళ్లను మోకాలి వరకు తొలగించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో ఎమ్మెల్యే చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.5 లక్షలను మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం చంద్రమౌళిక తల్లిదండ్రులకు ఈ చెక్కును అందజేశారు. దీనిపై కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గణేష్, సీఎం జగన్ కు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, 11వ వార్డు ఇన్చార్జ్ భేతిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బక్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జులే పార్టీకి కీలకం

### బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ ట్రైనింగ్ ప్రోగ్రాంలో దిశ నిర్దేశం చేసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, నవంబర్ 6, ప్రభాతవార్త

అరకువేలి మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ మం డల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ప్రచారం చేయాలని, దిశా నిర్దేశం చేసారు. వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లో ఇంటింటికి వెళ్ళి ప్రజలకు తెలియజేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 45 రోజులు ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జులు పని చేయాలనీ, ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క ఓటర్ దగ్గర వెళ్లి ఓటర్‌కు వైసీపీ ప్రభుత్వ అరాచకా పాలనను, గ్రామాల్లో ప్రచారం చేయవలసిన బాధ్యత క్లస్టర్, బూత్ ఇంచార్జులదేనన్నారు. అదే విధంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పిలుపు నిచ్చిన మహానాడు, మినీ మేనిపెస్టో గ్రామలో ప్రచారం చేసి ప్రజల్లో మేనిపెస్టో గురించి అవగాహనా కల్పించాల్సిన బాధ్యత మండల నాయకులు తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేయాలనీ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా పని చేసి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే ప్రధాన లక్ష్యమని అరకు టీడీపీ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం, శెట్టి బాబురావు, డుంబ్రి గుడ మండల అధ్యక్షుడు సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, సాగర సుబ్బారావు, పాంగి పాండురంగ స్వామి, సత్యనారాయణ, శశి భూషణ్ నాయుడు, జ్ఞానప్రకాష్, లక్ష్మయ్య, కమిడి సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, లక్ష్మి క్లస్టర్ ఇంచార్జీలు మురళి, జగత్ రాయ్, ప్రసాద్ రవి కుమార్, త్రినాథ్ సూర్యకాంతం, జోగులు, సాయిరాం, రమేష్, యూనిట్ ఇంచార్జీలు వాసుదేవ్, నాగేశ్వరరావు, మహేశ్వరి, కళావతి, అప్పలరాజు, రాజు, ద్రౌపతి, నూక రత్నం, జాక్కయ్య, సుం దరరావు, దోన్ను, శేషు, లెయికొన్ ప్రభాకర్, బాపూజీ, మంధ్యగురు స్వామి, హరి కృష్ణ, రామన్న దొర, వెంకటేష్ బూత్ ఇంచార్జీలు గోపాల్, దన్ను, నాగేశ్వరరావు, లైకొన్, బాబురావు, సౌజన్య విజయ కుమారి, కామేష్, చిరంజీవి ఆరు మండల పరిధిలోని ఉన్న బూత్ ఇంచార్జీలు యూనిట్ ఇంచార్జీలు క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి 30 లక్షలతో అంగన్వాడీ భవనాల నిర్మాణం

### అంగన్వాడీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, నవంబరు 6, ప్రభాతవార్త



అరకు నియోజక వర్గంలో రూ.1 కోటి 30 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంగన్వాడీ భవనాలను అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, ఐటిడిఏ వి.అభి షేక్ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శిలా ఫలకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ అనంతగిరి మండలంలో 3, అరకులోయ మండలంలో 2, హుకుంపేట మండలంలో 3, ముంచంగిపుట్టు మండలంలో 1, పెద బయలు మండలంలో 4 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. లబ్ది దారులకు పోషకాహారం పంపిణీకి ఉపయోగపడతాయని, లబ్దిదారులు అంగన్వాడీ సేవలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సౌకర్యాలు మెరుగు పరుస్తున్నామన్నారు. ఎస్‌సిఏ నిధులతో 35 అంగన్వాడీ భవనాలు నిర్మిస్త న్నామన్నారు. పాడేరు నియోజక వర్గంలో గత నెలలో 12 భవనాలను ప్రారంభించామని అన్నారు. అరకు నియోజక వర్గంలో 13 ప్రారంభించినట్లు చెప్పారు. మిగిలిన 10 భవనాలను త్వరలో ప్రారంభి స్తామని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులకు అరవై రోజులు సమయం ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశిం చడం జరగిందని, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. అంగన్వాడీ కేంద్రా లను తనిఖీ చేసామని, తగిన నాణ్యతలతో నిర్మించారని చెప్పారు. మిగిలిన అంగన్వాడీ కేంద్రాలను త్వర లో ప్రారంభిస్తామని చెప్పరు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇ కె.వేణుగోపాల్, తహశీల్దార్ ఏ.వేణుగోపాల్, అరకువ్యాలీ సిడిపిఓ కె.శారద, ఎంపిపి ఉషారాణి, వైస్ ఎంపిపిలు ఎల్.భీమరాజు, కె.రామన్న, ఎపిటిసి ఆనంద్ కుమర్, గిరిజన సంక్షేమ శాఖ ఎఇ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## రేగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పడకల గదుల పనులు ప్రారంభం

యలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త



యలమంచిలి మండలం రేగుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా రూ.9 లక్షల 70 వేలతో 6 పడకల గదులు పనులను సోమవారం కొబ్బరికాయ కొట్టిఎంపీపీ బొదెపు గోవింద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు సేనాపతి సంధ్యారాణి రాము, సర్పంచ్ రజాన మహాలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, డాక్టర్ ఎం శిరీష, ఏపీఈడబ్ల్యు ఐడిసిడిఇ ప్రసాద్, ఏఈ సాయి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి మున్సిపాలిటీ మండల ముఖ్య నాయకుల సమావేశం



యలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్ఆర్సిపి మున్సిపాలిటీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈనెల తొమ్మిదో తారీఖు నుండి ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి అనే కార్యక్రమం ప్రారంభమవుతుందని దీనిని దిగ్విజయం చేయడం కోసం ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్త బెజవాడ నాగేశ్వరరావు, యలమంచిలి పట్టణ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ఎర్రయ్య దొర మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ మున్సిపాలిటీ పరిధిలోగల కౌన్సిలర్లు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధితునికి వైఎస్సార్ బీమా పథకం అందజేత

యలమంచిలి, నవంబర్ 6, ప్రభాతవార్త



యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలో 7 వార్డు సచివాలయం, 9వ వార్డు ధర్మవరంలో సోమవారం వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా మట్టి ఖర్చుల నిమిత్తం వాలంటీర్ విధులు నిర్వర్తిస్తూ వీసం స్వాతీ మరణించారు. నామిని అయినటువంటి వీసం ప్రవీణ్‌కి రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమం లో యలమంచిలి జడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడనాగేశ్వరరావు, 9వా వర్డ్ కౌన్సిలర్ కొఠారు కొండబాబు అధ్వర్యంలో రూ.10 వేల అందజేశారు. సచివాలయం సంక్షేమ కార్యదర్శి కుమారి, వాలంటీర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ దౌర్జన్యం మంచిది కాదు సిపిఎం



నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

కోర్టులో కేసులు విచారణలో ఉంటుండగా చట్టాలను ఉల్లంఘించి పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి దౌర్జన్యంగా ఔషధ పరిశ్రమ యాజమాన్యం పైపులైను వేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నక్కపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఔషధ పరి శ్రమకు కేవలం సిఆర్ జెడ్, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు మాత్ర మే ఉన్నాయి సముద్రతీరంలో ఉన్న అటవీ భూములలో పైపులైను వేయడానికి నేటికి కూడా పైపులైను వేసుకోవడానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదు అన్నారు. వారు కంపెనీ నుండి సముద్ర తీరం వరకు పైపులైను వేయాలంటే పూర్తిగా ప్రభుత్వ భూములలో వేయాల్సి ఉంది కానీ నేటికి కూడా ప్రభుత్వ ఔషధ పరిశ్రమకి భూములు కేటాయింపులు చేస్తూ ఏ విధమైన జీఓలు, ఆదేశాలు జారీ చేయలేదని తెలిపారు. సిఆర్ జెడ్ వారు పైపులైను వేసుకోవడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని కోరుతూ గౌరవ జాతీయ హరిత ట్రిబ్యునల్ తేదీ 16న అప్పీల్ నెంబర్ 4 ఆఫ్ 2023గా పిటిషన్ వేయడం జరిగింది. ప్రస్తుతం కేసు కోర్టులో విచారణలో ఉంది. కేసు విచారణలో ఉంటుండగా ఈవిధంగా దౌర్జన్యంగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని, పోలీసులను మోహరించి పైపులైను వేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. మాకు న్యాయం పైన చట్టాలపైన గౌరవం ఉందని, న్యాయస్థానం మాకు న్యాయం చేస్తా దని నమ్మకం ఉందని తెలిపారు. సిపిఎం రాజయ్యపేట శాఖ కార్యదర్శి ఎం.మహేష్‌బాబు, జీ.సోమేశ్వర రావు, కె.కాశీ, పి.రమణ, కె.భూలోక, వి.అప్పారావు, సి.హెచ్.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంటకోట, కోరాడలను అభినందించిన ఐజేయూ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

నక్కపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాకు ఏపీయూడబ్ల్యూజే నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పెంటకోట జోగినాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కోరాడ చంద్రరావులను ఐజేయు జాతీయ అధ్య క్షులు శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. విజయవాడలో సోమ వారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లాల వారీగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాలను ఆయనకు రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధనలు పరి చయం చేయగా వారిని అభినందించారు. సంఘపటిష్టతకు జిల్లాల్లో అందరినీ కలుపుకుంటూ పనిచేయా లని సూచించారు. శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు ఉన్నారు.

emtpy file:Layout 1 6/11/23 7:13 AM Page 1



పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులు రాజగోపాలరావు సేవలు మరువలేనివి

రణస్థలం, నవంబరు 6ప్రభాతవార్త



రణస్థలం, లావేరు ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులు రేగులవలస రాజగోపాలరావు సేవలు మరువలేనివని గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గురజాపు రాము, కొత్తకోట సింహాద్రినాయుడు కొనియాడారు. పశుసంవర్థకశాఖ అసిస్టెంట్‌గా పదవీ విరమణ చేసిన రాజగోపాలరావు 26ఆరేళ్ల పాటు నిరుపేద రోగులకు వైద్య సేవలందించిన ఆయన మండల కేంద్రమైన గరికిపాలేంలోని తన స్వగృహం వద్ద సోమవారం ఉదయం మరణించారు. ఈయన మరణం పట్ల గ్రామీణ వైద్యుల సంఘం చింతిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నేడు తెదేపా నేత కలిశెట్టి జన్మదిన వేడుకలు

రణస్థలం, నవంబరు 6 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ సీనియర్ నేత కలిశెట్టి అప్పలనాయుడు జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా జరుగనున్నాయి. ఈ వేడుకలకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు వేల సంఖ్యలో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు చారిత్రాత్మకం : ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో తమ వైసిపి ప్రభుత్వం నెల రోజుల పాటు నిర్వహించిన జగనన ్న ఆరోగ్య సురక్ష శిబిరాలు చారిత్రాత్మకమని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. మండలంలోని మొయిదలోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదల ఆరోగ్యం విషయంలో నిజంగా మంచి ఫలితాలను ఇచ్చాయని ఆయనపేర్కొన్నారు ఎంతో ఖరీదైన వైద్యాన్ని అందించామని, అవసరమైన వారికి వైద్య సలహాలను అందజేసి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని, అలాగే వారిలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం జరిగిందని డాక్టర్ సురేష్‌బాబు వివరించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకునేలా ఉచితంగా మందులు పొందేలా ఏర్పాటు చేయడం పేద ప్రజల ఆరోగ్యం పట్ల జగన్మోహనరెడ్డికి ఉన్న నిబద్ధతను, చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఆయన వివరించారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే క్రమంలో ఆరోగ్యశ్రీని ప్రవేశ పెట్టారని, వారి తనయుడు జగన్మోహనరెడ్డి ఇంకో అడుగు ముందుకేసి ఆరోగ్య శ్రీలో సుమారు 3000 పైచిలుకు రోగాలకు కార్పొరేట్ హాస్పిటల్‌లో పేద వాడికి వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు ఈ జగనన్న ఆరోగ య సురక్ష కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజక వర్గంలో గల నాలుగు మండలాల్లో 31,834 మంది ఓపిలు నమోదు చేసుకుని చికిత్స పొందగా,41,161 మంది టెస్టులు చేయించుకుని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారని చెప్పారు. 5734 మందికి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు అందించి వారికి స్పష్టమైన చూపును ప్రసాదించారని తెలిపారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఏ ఒక్కడి ఆరోగ్యం చూసిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. 108 అంబులెన్స్‌లకు పెట్రోలు చార్జీలు కూడా గత ప్రభుత్వం చెల్లించని దౌర్భాగ్యపరిస్థితి ఉండేదని అన్నారు. టిడిపి హయాంలో కేవలం దోచుకోవడమే తప్ప వారి పరిపాలనలో పేదల సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసిన దాఖలాలే లేవని ఆరోపించారు. టిడిపి నాయకులు, వారి జెండాను మోసే ప్యాకేజీ వీరుడు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం మీద ఎంత బురద జల్లినా అది ఆకాశం మీద ఉమ్మువేసినట్లే అవుతుందని డాక్టర్ సురేష్‌బాబు పేర్కొన్నారు.2024 ఎన్నికల్లో వైసిపి మళ్లీ విజయఢంకా మోగించడం ఖాయమని,మళ్లీ జగన్మోహనరెడ్డి సిఎం అవుతారని అన్నారు.

## దళితులపై దాడులను నియంత్రించలేని వైసిపి ప్రభుత్వం

### టిడిపి ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శ

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను నియంత్రించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శించారు.దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,ఎస్‌సి సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు గంధవరపు హరిబాబు ఆధ్వర్యంలో నెల్లిమర్లలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో స్థానిక రామతీర్ధంలో జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నియోజక వర్ గ ఇన్‌చార్జ్ బంగార్రాజు మాట్లాడుతూ దళితులపై నానాటికీ దాడులు రాష్ట్రంలో ఏదో మూల జరుగుతూనే ఉన్నాయని,వీటిని నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ,పార్టీ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, మహంతి శంకరరావు,జిలా ్ల అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, గంధం హరిబాబు,రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి చీకటి సుహాసిని,కనిగిరి శ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ నాయకులు పొడుగు కృష్ణవేణి,మామిడి వెంకట శివ, బగ్గ రామారావు,పల్లా రాంబాబు,అలుగోలు శ్రీనివాసరావు, దన్నాన గోవింద్, మాత గోపి,సోమాదుల వెంకటరమణ,దేబార్కి దామోదర్, మిరప రాంబాబు, బట్టాన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సును నడపాలి

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త



విజయనగరం - సతివాడ మార్గంలో విద్యార్థుల కోసం ప్రత్యేక ఆర్‌టిసి బస్సును నడపాలని మండలంలోని తంగుడుబిల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు, వార్డు మెంబర్ వాళ్లె నాగేశ్వరరావు, విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రస్తుతం నడుస్తున్న బస్సును సోమవారం నిలుపుదల చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ గ్రామం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు , ఉద్యోగులు నిత్యం ఆర్‌టిసి బస్సుపై విజయనగరానికి రాకపోకలు సాగిస్తుంటారని, అయితే తమ గ్రామం తంగుడుబిల్లి వచ్చే సరికి బస్సు నిండిపోయి ఉండడంతో బస్సును తమ గ్రామబస్‌స్టాప్ వద్ద ఆపడం లేదని వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. బస్సు పాస్‌లు తమకు మంజూరు చేసి, బస్సును ఆపకపోతే తమ పరిస్థితి ఏమిటని వారు బస్సు సిబ్బందిని నిలదీయడంతో బస్సు సిబ్బంది సమస్యను విజయనగరం డిపో మేనేజర్‌కు ఫోన్‌లో తెలియజేశారు. సమస్య పరిష్కారానికి మేనేజర్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ఈ సందర్భంగా చిన్నంనాయుడు, నాగేశ్వరరావు విలేకర్లతో మాట్లాడుతూ సాధారణ ప్రయాణికులతో బస్సు నిండిపోతున్న దృష్ట్యా అదే సమయంలో విదా ్యర్థుల కోసం ఈ రూట్‌లో మరో బస్సును నడపాలని కోరారు. అనంతరం వీరు ఎపిఎస్‌ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ గదల బంగారమ్మను కలిసి వినతి పత్రం అందజేశారు.

## జరజాపుపేటలో మొండివీధిలో బుద్దుడి విగ్రహం ఆవిష్కరణ

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త



నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట మొండివీధిలో ఆ వీధికి చెందిన యువకులు, ఉద్యోగులు గౌతమ బుద్దుడి విగ్రహాన్ని సోమవారం ఉదయం ఆవిష్కరించారు. మొండివీధిలోని ప్రాధమిక పాఠశాల సమీపంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఈ విగ్రహాన్ని అదే వీధికి చెందిన చాపా దియా, దంగుడుబియ్యం చార్విక్ అనే ఇద్దరు చిన్నారుల చేతుల మీదుగా పూలమాలలు వేసి ఆవిష్కరించడం విశేషం. బుద్దుడి చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, బుద్దుడి బోధనలు ప్రతి ఒక్కరు అనుసరించాలని యువకులు పేర్కొన్నారు.

## విధుల్లో చేరిన నూతన ఇఓపిఆర్‌డి సింహాద్రి

నెల్లిమర్ల, నవంబరు 6 ప్రభాతవార్త



మండల ఇఓపిఆర్‌డి గా కె.సింహాద్రి సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీఓ జి.రామారావును మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యాలయ ఏఓ పుష్ప, పంచాయితీ కార్యదర్శులు ఆయనను మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శిగా పనిచేసి పదోన్నతిపై ఇఓపిఆర్‌డిగా వచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు యర్ర రమణ, యడ్ల రమణ, కిరణ్‌కుమార్, రామ్‌జీ, భాస్కరరావు, యశోద, ధరణి తదితరులు పాల్గొన్నారు

## విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

గజపతినగరం, నవంబరు 6 ప్రభాతవార్త



విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 8వ తలపెట్టిన విదా ్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రుద్రప్రసాద్ సూచించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆయన గజపతినగరంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం వల్ల భవిష్యత్తులో పేద, బడుగు,బలహీన వర్గాల వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతాయని అన్నారు. లక్షల కోట్లు విలువ చేసే స్టీల్ ప్లాంటునుకారు చౌకగా కార్పొరేటర్లకు బిజెపి ప్రభుత్వం అమ్మకం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.విభజన హామీల్లో భాగంగా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయకుండా మోసం చేసిందని అన్నారు. బంద్‌లో విద్యార్థులు శత శాతం పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రుద్ర ప్రసాద్‌తో పాటు సంఘం నాయకులు ఎన్.తాతినాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలి

గజపతినగరం, నవంబరు 6 ప్రభాతవార్త




18 ఏళ్ల వయసు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ అరుణకుమారి సూచించారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఓటర్ల నమోదు, ఓటు విలువ అంశాలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటు 18 ఏళ్ల వయసు నిండిన వారి హక్కు అని, ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ వెలకట్టలేనిదని, మంచి పరిపాలకులను ఎన్నుకునే మహత్తర అవకాశం ఈ ఓటు ద్వారా సాధ్యమవుతుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సత్యనారాయణ, అధ్యాపకులు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొ ్గన్నారు.

## జగనన్నపై అభిమానం అమోఘం.....

### తిరుమలకు పాదయాత్ర చేయనున్న ఎంఎల్‌సి రఘురాజు

శృంగవరపుకోట, నవంబరు 6 ప్రభాతవార్త



ఒకరిపై ఒకరికి అభిమానం ఉన్నపుడే స్నేహమయినా బంధమైనా చిరకాలం నిలుస్తుంది. ఆ అభిమానాన్ని బంధాన్ని ఏ రోజైనా ఎప్పుడైనా చాటుకోక తప్పదు. మరి డిసెంబరు 21వ తేదీన వైసిపి పార్టీ అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ఎపు ్పడూ సంపూర్ ్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని నిండు మనసుతో ముఖ్యమంత్రి జగన్‌పై ఉన్న అపార అభిమానాన్ని చాటుకుంటూ ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు తిరుమలకు పాదయాత్ర చేయనున్నారు. గతంలో రాష్ట్రంలో పార్టీ అధినేత జగన్ ప్రజల కోసం పాదయాత్ర చేస్తే ఇప్పుడు ఎంఎల్‌సి రఘురాజు పార్టీ అధినేత జగన్‌కోసం తిరుమలకు పాదయాత్ర చేయడం విశేషం. ఈ నెల 8వ తేదీన మద్యాహ్నం మూడు గంటలకు ఎంఎల్‌సి రఘురాజు స్వగ్రామం అయిన శృంగవరపుకోట మండలం బొడ్డవర నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నారు.రోజుకు 20కిలో మీటర్ల మేర మొత్తం 43 రోజులు పాదయాత్ర కొనసాగుతుంది. డిసెంబరు 21 వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టిన రోజున ఎంఎల్‌సి రఘురాజు పాదయాత్ర తిరుమలలో ముగియనున్నది. ఆ రోజున ఎంఎల్‌సి రఘురాజు శ్రీవారిని దర్శించుకోనున్నార. ఏది ఏమైనా అధినేత ముఖ్యమంత్రి జగన్ కోసం ఎంఎల్‌సి రఘురాజు తిరుమలకు పాదయాత్ర చేయడం పెద్ద సాహసమేనని చెప్పకతప్పదు.

## శ్రీచైతన్య ప్రిన్సిపాల్ నాగభూషణానికి అభినందనల వెల్లువ

బొబ్బిలి, నవంబరు 6, ప్రభాతవార్త



విజయవాడ లోని శ్రీచైతన్య స్కూల్ కానూరు,పోరంకి బ్రాంచిల ఐపిఎల్, ఎంపిఎల్ విభాగం ప్రిన్సిపాల్ నాగభూషణం కు పలువురు అభినందనలతో ముంచెత్తారు.పార్వతీపురం జిల్లాలోని స్వగ్రామానికి వచ్చిన ఆయనకు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులుతో పాటు పలువురు ఉన్నతోద్యోగులు సైతం కలిసి ఆయన కృషిని, ఆయన పనిచేస్తున్న కళాశాల విద్యార్థులు సాధిస్తున్న ఉత్తమ ఫలితాలను పురస్కరించుకుని పూలమాలలతో అభినందించారు. ప్రశంసలుతో ముంచెత్తారు. కెరీర్ గైడెన్స్‌తో పాటు అకడమిక్ విద్యలో విద్యార్థులకు నాగభూషణం అందిస్తున్న ప్లానింగ్‌లో ఆయనకు అపర చాణుక్యుడనే కీరి ్త ప్రతిష్టలు ఉన్నాయి. ఈ సందర్భంగా విద్యార్ల తల్లిదండ్రులు ఆయన ఘనతను గుర్తుచేస్తూ పొగిడారు.

## సంక్షేమానికి చిరునామా సిఎం జగన్

ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమానికి చిరునామాగా నిలిచారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాటి ప్రతిపక్ష నాయకుని హోదాలో చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా లొద్దపుట్టి విజయస్థూపం వద్ద వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు 3648 కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్రతో విజయం సాధించి అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ముని ్సపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పైల దేవదాసురెడ్డి, కడియాల ప్రకాష్, నర్తు నరేంద్రయాదవ్, కారంగి మోహనరావు, తిలక్, బలివాడ ప్రకాశరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులకు స్టడీమెటీరియల్

ఇచ్ఛాపురం, నవంబర్ 6 ప్రభాతవార్త




త్వరలో విడుదల కానున్న ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1, 2 నోటిఫికేషన్‌కు పరీక్షల కోసం సిద్ధపడే జిల్లాలో ఉన్న రెడ్డిక కార్పోరేషన్ సామాజిక వర్గీయులకు స్టడీ మెటీరియల్ అందజేయనున్నట్లు సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. పేరు, తల్లిదండ్రుల పేరు, ఊరు, ఫోన్ నెంబర్‌తో 8790638785 నెంబరుకు వాట్సాఫ్ మెసెజ్ చేయాలని కోరారు. కోచింగ్ సెంటర్‌కు వెళ్లి శిక్షణ తీసుకోవాలనే వారికి కూడా తన పరిచయం ఉన్న శిక్షణ సంస్థలతో మాట్లాడి ఫీజు రాయితీ కల్పిస్తామని చెప్పారు. అలాగే మామిడిపల్లి భగత్‌సింగ్ లైబ్రరీ, చిన్నమామిడిపల్లి మహాసేన గ్రంథాలయం, పాత్రఖండ రాధాకృష్ణ యువజన సంఘం, పెద్దకర్రివానిపాలెం, పలాసపురం గ్రంథాలయాలకు అవసరమైన పుస్తకాలను పోటీ పరీక్షల పుస్తకాలను 19వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

వీరఘట్టం, నవంబర్ 6 ప్రభాతవార్త



నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడు తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. సోమవారం మండలంలోని వండువ గ్రామంలో సిఎం సహాయనిధి నుంచి వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని సంత నర్సిపురం గ్రామానికి చెందిన నల్ల లక్షుమనాయుడు ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందాడు. అతను కుటుంబానికి బాసటగా నిలవాలనే ఉద్దేశ్యంతో సిఎం సహాయనిధికి సిఫార్సు చేయడంతో రెండు లక్షల రూపాయల చెక్కును అతని భార్య సింహాచలంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు తదితరులు ఉన్నారు.

## తమ్మినేని సీతారాంను బర్తరఫ్ చేయాలి

### గవర్నర్‌కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి -ఆముదాలవలసలో 450 ఎకరాల భూమిని స్పీకర్ కుటుంబం దిగమింగిందని ఆరోపణ -ఆముదాలవలసలో సామాజిక బస్సుయాత్రలో నిలదీయండి -ఫిర్యాదు చేసిన బాధితులకు కాకుండా స్పీకర్ కుటుంబానికి వంత పాడిన పోలీసులు

ఆముదాలవలస, నవంబర్ 6 ప్రభాతవార్త



తన భార్య (తమ్మినేని వాణి) కుమారుడు (తమ్మినేని చిరంజీవి నాగ్)తో కలిసి భారీ స్థాయిలో భూ అక్రమాలకు పాల్పడిన శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను గవర్నర్ వెంటనే బర్తరఫ్ చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. ఆముదాలవలసలో మంగళవారం వైసీపీ సామాజిక చైతన్య బస్సుయాత్రను నిర్వహింపోతుందని ఆ యాత్రలో పాల్గొనడానికి ముందే తమ్మినేని సీతారాంను స్పీకర్ స్థానం నుంచి తొలగించాలన్నారు. ఆముదాలవలసలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో వైసీపీ అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నార. ముఖ్యంగా ఆముదాలవలసలో 450 ఎకరాల భూమికి తమ్మినేని సీతారాం కుటుంబం ఎసరు పెట్టిందని రామ్ ఆరోపించారు. ఇక భూముల ఆక్రమణ విషయానికి వస్తే పూరి జగన్నాధస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న బాబూజీ మఠానికి చెందిన 250 ఎకరాల భూమి ఆముదాలవలసలో ఉందన్నారు. అంతే కాకుండా మాజీ ఎమ్మెల్యే బగతకు చెందిన 200 ఎకరాల భూమి కూడా ఆముదాలవలసలోనే ఉందన్నారు. సుమారు 1000 కోట్ల రూపాయలకు పైబడి విలువైన 450 ఎకరాల సువిశాల భూమిని సాక్షాత్తు స్పీకర్ కుటుంబం ఆక్రమించుకుని సొమ్ము చేసుకుందని ఆరోపించారు. ఈ భారీ భూ అక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం సతీమణి వాణి, వారి కుమారుడు కీలకమైన పాత్ర పోషించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును ఏ తప్పు చేకుండానే స్కిల్ స్కాంలో ఇరికించి 53 రోజుల పాటు జైలులో పెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు అధికార పార్టీకి చెందిన సీతారాం సమాధానం చెప్పాలన్నారు. నిజంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మొత్తం వ్యవహారంపై సిబిఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు 11 మంది మఠాధిపతులు మారారని వందల సంవత్సరాల నుంచి తోటవాడ రెవెన్యూ గ్రామానికి చెందిన 121 సర్వే నెంబర్లుతో 199 ఎకరాల భూమి పీఠాధిపతి ఆధీనంలో ఉండేవని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే స్పీకర్ తమ్మినేని సీతారాంను గవర్నర్ బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఆముదాలవలసలో పోలీసులు సైతం బాధితులకు న్యాయం చేయకుండా తమ్మినేని సీతారాం కుటుంబానికి వంత పాడారన్నారు.

### తాము నిజాయితీపరులమని కిల్లి కృపారాణి దంపతులచే చెప్పించాలి...

భూ అక్రమాలకు సంబంధించి తమ్మినేని సీతారాం గాని వారి సామాజిక వర్గానికి చెందిన మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, రామ్మోహన్‌రావు దంపతుల చేత తమ నిజాయితీ ఏమిటో చెప్పించాలన్నారు. విలేకర్ల సమావేశంలో కోన సంజీవరావు, తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నేత జగన్మోహన్‌రెడ్డి

### సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

సంతబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, జనం మెచ్చిన నేత జగన్మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ దశ దిశ మార్చిన ప్రజా సంకల్ప యాత్రకు నేటికి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, అన్ని వర్గాలు సుఖసంతోషాలతో ఉండాలన్నా సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే సాధ్యమని అన్నారు. జై జగన్ జైజై జగన్ అంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోదీ భాస్కర్‌రెడ్డి, మార్పు నాగభూషణరావు, కళింగపట్నం లక్ష్మి అప్పారావు, నాగరాజు, రెయ్యి ఆనందరావు సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎంజీఆర్

పాతపట్నం, నవంబర్ 6 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రానికి చెందిన బెనియ సత్యన్నారాయణ ఇల్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయి సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితుడికి ప్రముఖ సామాజికవేత్త తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు పరామర్శించారు. సర్వం కోల్పోయిన బాధితుడికి ఆర్థిక సహాయంతో పాటు దుప్పట్లు, రైస్ ప్యాకెట్ పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. బాధితుడుతో మాట్లాడుతూ మీకు అన్ని రకాలుగా ఆదుకుంటామనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పైల బాబ్జి, మాజీ సర్పంచ్ చాపల రామారావు, కుంచాల బాలకృష్ణ, అశోక్, బుజ్జి, కేశవ, వేణుగోపాలరావు, తెలుగుదేశం కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

## జగనన్న కాలంలో ప్రజాస్వామ్యానికి పట్టాభిషేకం : ఎమ్మెల్యే శాంతి

పాతపట్నం, నవంబర్ 6 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కాలంలో ప్రజాస్వామ్యానికి పట్టాభిషేకం జరిగిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అభిప్రాయపడ్డారు. సోమవారం పాతపట్నంలో జగన్మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి ఎందుకు అవసరం అనే అంశంపై కార్యకర్తలకు, సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు, వాలంటీర్లుకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ పరిపాలన విధానంలో ఆంధ్రరాష్ట్రం అన్ని విధాలా వెనుకబడిందని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కాలంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం, వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి ఆంధ్రరాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరిచారని అన్నారు. కులమతాలకు, రాజకీయాలకు, వర్గ విబేధాలకు అతీతంగా ప్రజా సంక్షేమ ఫలాలు అందరికీ అందిస్తూ ఆంధ్ర రాష్ట్ర ఖ్యాతిని నలుదిశలా గుర్తింపు తెచ్చిన గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. అందుకు గాను ఈ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి అతని సేవలు అవసరమని ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజల ముందుకు వెళ్లాలని కోరారు.

### వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే...

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్ర ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాతపట్నం వైఎస్సార్ కూడలి వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎంపిపి దొర సావిత్రమ్మ, ఎంఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, వైసీపీ విభాగ వీవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య, ఎం.ఎస్.ఎం డైరెక్టర్ ఎరుకోల వెంకటరమణ, వైసీపీ ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, మండలానికి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# ఆలయాలలో పూజారమ్మలు!



రమ్య, కృష్ణవేణి, రంజిత

పూజారి గారూ.. అర్చన చెయ్యండి అనే మాట ప్రతి గుడిలో వినపడేదే. కాని తమిళనాడులో ఒక మార్పు జరిగింది. పూజ.ఆర్చులుగా స్త్రీలు నియమితులయ్యే ప్రయత్నం మొదలయ్యింది. పూజారమ్మా.. అర్చన చెయ్యి అనే ఇకపై మాట విన పడనుంది. రమ్య, కృష్ణవేణి, రంజిత అనే ముగ్గురు మహిళలు అర్చకత్వం కోర్సును ముగించి త్వరలో పూజారులుగా నియమితం కానున్నారు. మహిళలు పైలెట్లుగా, వ్యోమగాములుగా దిగంతాలను ఏలుతున్నప్పుడు దేవుని అర్చనను ఎందుకు చేయకూడదు అనే ప్రశ్న తమిళనాడు ప్రభుత్వం లేవనెత్తింది. అంతేకాదు దానికి సమాధానం కూడా వెతికింది. జవాబును ప్రజల ముందుకు తెచ్చింది. గతంలో ఛాందస దృష్టితో బహిష్టుకారణాన స్త్రీలను 'అపవిత్రం' అని తలచి గర్భగుడి ప్రవేశానికి, అర్చనకు దూరంగా ఉండేవారు. గ్రామ దేవతల అర్చనలో స్త్రీలు చాలా కాలంగా ఉన్నా అగమ శాస్త్రాలను అనుసరించే దేవాలయాలలో స్త్రీలు అర్చకత్వానికి నిషిద్ధం చేయబడ్డారు. ఇప్పుడు ఆ విధానంలో మార్పును తెచ్చింది తమిళనాడు ప్రభుత్వం. మహిళా అర్చకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వనుంది. అందులో భాగంగా ముగ్గురు మహిళలు ఒక సంవత్సరం కోర్సును ముగించి సహాయక అర్చకులుగా శిక్షణ పొందనున్నారు. ఒక సంవత్సరంపాటు ఆలయాల్లో శిక్షణ పొందాక ప్రధాన అర్చకులుకా నున్నారు.

**అందరూ యోగ్యులే ...** డి.ఎం.కె నేత కరుణానిధి 2007లో అర్చకత్వానికి అన్ని కులాల వాళ్ల యోగ్యులే అనే సమానత్వ దృష్టితో తమిళనాడులో ఆరు అర్చక ట్రెనింగ్ స్కూళ్లను తెరిచారు. అయితే ఆ కార్యక్రమం అంత సజావుగా సాగలేదు. ఇప్పుడు స్టాలిన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని కులాల వాళ్ల అర్చకత్వం కోర్సు చేసి పూజారులుగా నియమితులు కావచ్చన్న విధానాన్ని ప్రోత్సహించింది. దాంతో గత సంవత్సరం నుంచి చాలా మంది ఈ కోర్సుల్లో చేరుతున్నారు. అయితే తిరుచిరాపల్లిలోని అర్చక ట్రెనింగ్ స్కూల్‌లో ముగ్గురు మహిళలు ఈ కోర్సులో చేరడంతో కొత్త శకం మొదలైనట్టయింది. రమ్య, కృష్ణవేణి, రంజిత అనే ముగ్గురు మహిళలే ఒక సంవత్సరం కోర్సులోని థియరీని విజయవంతంగా పూర్తిచేసి ప్రభుత్వ హింధూ ధార్మిక మంత్రిత్వ శాఖ నుంచి తాజాగా సర్టిఫికెట్లు పొందారు. ప్రాక్టికల్స్‌లో భాగంగా ఒక సంవత్సరం పాటు వివిధ ఆలయాల్లో సహాయక అర్చకులుగా పనిచేసి తదుపరి అర్చకులుగా నియమితులవుతారు. కోర్సు చదివిన కాలంలో వీరికి 3000 రూపాల స్టయిపెండ్ లభించింది.

**దేవుడు కూడా బిడ్డడే ....** దేవుడు కూడా చంటిబిడ్డలంటివాడే. గర్భగుడిలో దేవుణ్ణి అతి జాగ్రత్తగా ధూపదీపాలతో, నైవేద్యాలతో చూసుకోవాలి. స్త్రీలుగా మాకు అది చేతనవును' అంది రమ్య. కడలూరుకు చెందిన ఈ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ఉద్యోగం మాని మరీ అర్చకత్వం కోర్సులో చేరింది. మరో మహిళ కృష్ణవేణి ఇంటర్ వరకూ చదివి ఈకోర్సు చేసింది. మూడో మహిళ రంజిత బి.ఎస్సీ చదివింది. మా బ్యాచ్‌లో మొత్తం 22 మంది ఉంటే మే ముగ్గురమే మహిళ లం. కాని గత నెలలో మొదలైన ఈ మార్పును మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తాయో లేదో ఇప్పటికైతే సమాచారం లేదు. కాని స్త్రీలు దైవాన్ని కొలిచేందుకు ముందుకు వస్తే ఇకపై వారిని ఆపడం అంత సులువు కాకపోవచ్చు. ❑

# వర్ణాన్ని సరి చేయొచ్చు...

సూర్యరశ్మి ప్రభావంతో పిగ్మెంటేషన్, మొటిమల కారణంగా మచ్చలు వంటివన్నీ ముఖం కళ తప్పేలా చేసేవే! ప్రత్యేక సందర్భాల్లో మేకప్‌తో మాయ చేద్దామన్నా అవేమో అన్నిసార్లూ దాగవు. అలాంటప్పుడు ఈ కలర్ కరెక్టర్స్‌ను తెచ్చుకోండి. వాటన్నింటినీ దాచేస్తాయి వీటినెలా ఉపయోగించాలంటే...



నుదురు, గడ్డంపై ఎండవల్ల టాన్, కంటి కింద వలయాలు, పెదవుల చుట్టూ పిగ్మెంటేషన్ ముఖచర్మం అంతా ఒకేలా కాకుండా ప్యాచ్‌ల్లా కనిపించేలా చేస్తాయి. మేకప్ వేసినా కూడా పూర్తిగా దాగవు. అప్పుడు కన్సీలర్‌కు కలర్ కరెక్టర్‌ను కలిపి అప్లై చేసి చూడండి. చర్మమంతా ఒకే వర్ణంలో మెరుస్తుంది. అయితే ఆయా ప్రాంతంలో ఉన్న రంగుకు తగ్గ కలర్ కరెక్టర్‌ను ఎంచుకోవడం ముఖ్యం. ఆకుపచ్చ, పసుపు, నీలం, ఊదా వర్ణాల్లో ఆర్గానిక్ కలర్ కరెక్టర్స్ ఇప్పుడు మార్కెట్‌లో లభ్యమవుతు న్నాయి. అయితే ఏ రకమైన మచ్చ వద్ద ఏ రంగు సరిపడుతుందో ముందుగా తెలుసుకోవాలి.

రంగుకు తగ్గట్లుగా... కంటికింద వలయాలకు.. ముందు చర్మరంగుకు తగిన కన్సీలర్‌ను ఎంచుకోవాలి. దీనికి సమపాళ్లలో పీచ్ కలర్ కరెక్టర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్రష్‌తో కంటి కింద చర్మంలో కలిసేలా పూయాలి ఆ చెక్కిళ్ల వద్ద కమిలిన తాలూకూ ఎరుపుదనాన్ని కనిపించకుండా చేయాలంటే.. ఆకుపచ్చ కరెక్టర్‌ను కన్సీలర్‌కు కలిపి వేస్తే చాలు. ఎరుపుదనం మాయమవుతుంది. మొటిమలు తగ్గేటప్పుడు లేత నారింజ రంగులో మచ్చల్లా కనిపిస్తాయి. వీటికి నీలం వర్ణం కరెక్టర్ అయితే సరిపోతుంది. ఎండ కారణంగా నుదురు, గడ్డంపై చర్మం లేత పసుపుగా మారుతుంది. ఊదారంగు కరెక్టర్ ప్రయత్నించండి. రంగుల్లో అసమానతలు ఉండవు. చివరగా లైట్‌గా ఫౌండేషన్, పౌడర్ అద్దితే చాలు. ముఖమంతా ఒకేలా కనిపిస్తుంది. మచ్చల్లేకుండా మెరిసిపోతుంది. ❑

# అవిసె గింజలతో జుట్టు సిల్కీగా..

**స్ట్రెయిట్‌గా.. ఈ ప్యాక్ ట్రై చేయండి...**

బ్యూటీ టిప్స్.... రెండు టీస్పూన్ల కొబ్బరి నూనెలో టీ స్పూను పసుపు, టేబుల్ స్పూను పెరుగు, టేబుల్ స్పూను శనగపిండి, రెండు టీ స్పూన్ల ఒమాటో రసం, రెండు టీస్పూన్ల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ, చేతులకు రాసి ఐదునిమిషాలు రుద్దాలి. తరువాత నీటితో కడిగితే ట్యాన్ మొత్తం పోతుంది.



**స్ట్రెయింట్‌గా .. సిల్కీగా....** గ్లాసు నీటిలో రెండు టీస్పూన్ల అవిసె గింజలు, రెండు టీ స్పూన్ల బియ్యప్పిండి వేసి పదినిమిషాలు మరగించాలి. తరవుఆత వడగట్టి.. పేస్టులాంటి పదార్థాన్ని తీసుకోవాలి. దీనిలో టేబుల్‌స్పూను కొబ్బరి నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి చివర్లవరకు పట్టించాలి. గంట తరవుఆత కడిగేయాలి. ఈ ప్యాక్ జుట్టుని స్ట్రెయిట్‌గా, సిల్కీగా మారుస్తుంది. ❑

# కరాచీలో శ్రీ ఆంజనేయస్వామి



శ్రీరామభక్తుడు ఆంజనేయస్వామి స్వయంభువుగా వెలసిన ప్రముఖమైన క్షేత్రం పాకిస్థాన్ లోని కరాచీలో ఉంది. ఇక్కడి శ్రీ పంచముఖి హనుమాన్ మందిరం యుగయుగాల నుంచి పూజలందు కుంటోంది. వనవాసంలో శ్రీరాముడు సీతాసమేతంగా లక్షణుడితో కలిసి ఇక్కడ విడిది చేసినట్టు స్థానిక స్థల పురాణం చెబుతోంది. పాక్ లోని హిందువులు ప్రతి ఏటా ఈ క్షేత్రాన్ని దర్శించుకుంటారు. పురావస్తుశాఖ అధ్యయనం లో ఆ ఆలయం 1500 ఏళ్ల క్రితం నిర్మించి నట్టు వెల్లడయింది. శ్రీ ఆంజనేయుడు స్వయంభువుగా ఇక్కడ వెలసినట్టు తెలుస్తోంది. పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం హనుమ, నరసింహ, హయగ్రీవ, గరుడ ముఖాలతో దర్శనమిస్తుంది. ఎనిమిది అడుగుల ఎత్తు ఉండే ఈ విగ్రహం భక్తులకు అభయమిస్తుంది. ఈ ఆలయంలో మూల విరాట్ ఉన్న ప్రాంగణం లో 21 ప్రదక్షిణలు చేస్తే కోరుకున్న కోరికలు నెరువేరుతాయన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. కొన్ని సంవత్సరాల క్రితమే ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టారు. ఆలయ ప్రాంగణ తవ్వకాల్లో పురాతనమైన అనేక విగ్రహాలు బయటపడ్డాయి. వీటిని



ఆలయప్రాంగణంలో ప్రతిష్టించారు. పాక్‌లోని కరాచీలో హిందువులకు శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయం పవిత్రమైన ప్రదేశం. ❑

# అమ్మ కంగారు పడకుండా !



తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు, నెలలు నిండకుండానే జన్మించిన చిన్నఆరుల ఆరోగ్య సంరక్షణకోసం కంగారూ కేర్‌ని పాటించమంటున్నారు వైద్యులు. తల్లి కంగారూ తన బిడ్డను శరీరానికి హత్తుకున్నట్లే తల్లులు కూడా నవజాత శిశువుల్ని గుండెలపై పొదువుకోవడమే దీని ఉద్దేశం. మరి దీని వల్ల ప్రయోజనాలేంగటి అంటరా ?

- నెలలు నిండకుండా పుట్టిన చిన్నారుల్లో శరీర ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తుంటాయి. ఫలితంగా జీవక్రియల పనితీరు తగ్గి.. రోగనిరోధక శక్తి క్షీణిస్తుంది. ఈ ఇబ్బందులన్నింటికీ కంగరాఊ కేర్‌తో చెక్ పెట్టేయొచ్చు. ఈ విధానంలో ఆ బిడ్డ.. తల్లి గర్భంలో పొందిన వెచ్చదనాన్ని ఆస్వాదించడంతో క్రమంగా ఆరోగ్యం మెరుగుపడుతుంది.
- పసిపిల్లల్లో శ్వాస సమస్యల నివారణకూ కంగారూ పద్ధతి తోడ్పడుతుంది. గుండె కొట్టుకునే వేగమూ అదుపులోకి వస్తుంది. శిశువు మెదడు అభివృద్ధి చెందుతుంది. ఇది వారు యుక్త వయసు కొచ్చేసరికి జ్ఞాపకశక్తిని రెట్టింపు చేస్తుంది కూడా.
- కంగారూ పద్ధతితో అమ్మ గుండెలపై చేరిన శిశువుల్లో స్పర్శ జ్ఞానం త్వరగా వృద్ధి చెందుతుంది. తల్లీబిడ్డల మధ్య అన్యోన్యబంధం ఇనుమడిస్తుంది కూడా. గాఢంగా నిద్రపోతారు. చక్కగా పాలు తాగడానికి అలవాటు పడి వేగంగా బరువూ పెరుగుతారు. ❑

# ప్రధాన ఆకర్షణగా..

చీరల్ని ఇష్టపడని మగువలుండరు.కానీ, ఉద్యోగినుల విషయంలో మాత్రం ఇవి వేడుకలకు ధరించే దుస్తుల జాబితాలో చేరిపోయాయి. కార్యాలయాలకు కట్టుకుని వెళ్లమంటే.. సర్దుకునే సమయం ఉండదు. మేం క్యారీ చేయలేం' అంటూ రకరకాల సమాధానాలు చెప్పేస్తుంటారు. కానీ సరైన ఎంపిక ఉంటే కాన్ఫరెన్సులూ, కార్పొరేట్ మీటింగుల్లోనూ ప్రధాన ఆక్షరణగా నిలవొచ్చు.

**నారచీరలు..**



క్షేత్రస్థాయిలో పనిచేసే వాళ్లు నేసిన నార చీరలకు ప్రాధాన్యమిస్తే చాలు. సౌకర్యంగా ఉంటుంది.చెమట పడుతుందన్న బయమూ ఉండదు. నలుగురిలోకి వెళ్లేటప్పుడు ప్రత్యేకంగా, హుందాగా కనిపించొచ్చు.



**టస్సర్..** వేడి, తేమ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పనిచేస్తున్నవారు టెస్సర్ చీరలను ఎంచుకుంటే మంచిది. ఇది పట్టుకి మరోరూపం కాన్ఫరెన్సులు, కార్పొరేట్ ఈవెంట్లకు కట్టుకుని వెళితే ఆకర్షణీయంగా కనిపిస్తారు.

**జార్జెట్...**



తేల్గిగా, సౌరర్యంగా ఉండటమేకాదు. ఆహ్లాదకరమైన రగుల్లో ఆకట్టుకుంటాయి. జార్జెట్ చీరలు. ఇవి ఆఫీస్‌కి వెళ్లేటప్పుడు కట్టుకంటే సింపుల్‌గా, స్టైలిస్‌గా కనిపించేలా చేస్తాయి. ❑

# 'మెడిటరేనియన్' బెస్ట్ డైట్

నవతరం జీవనశైలికి తగ్గట్టుగా వారి ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయి. ఆర్యోగ్యం మీద స్పృహ పెరుగుతున్న కొద్ది కొత్త కొత్త డైట్ ప్లాన్స్ మెనూలో చేరుతున్నాయి. కేటో వెగానిజం.. ఇలా అనేకానేక డైట్‌ప్లాన్స్ పాటిస్తున్నారు.అయితే వీన్నింటికన్నా మధ్యధరా ప్రాంతంలో తీసుకునే' మెడిటేరనియన్' డైట్ చాలా మంచి దంటున్నారు పరిశోధకులు. ప్రాసెస్ట్ ఫుడ్ లేకుండా.. చేపలు, తృణధాన్యాలతో ఆరోగ్యకరమైన ఫ్యాట్స్‌ను అందించే 'మెడిటేరనియన్' డైడ్2020లో మంచిదని ఆహార నిపుణులు పరిశోధనలో తేలింది. ప్రముఖ న్యూట్రిషనిస్టు మధుమేహ నిపుణుల నేతృత్వంలో ఇటీవల ఒక అంతర్జాతీయ సంస్థ చేసిన సర్వేలో ఈ డైట్ వరుసగా మూడోసారి అగ్రస్థానంలో నిలవడం విశేషం. ఈ విషయాన్ని ఒక అతర్జాతీయ నివేదికలో పేర్కొ న్నారు. మెడిటేరనియన్ డైట్ ఫాలో అవ్వడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చన్నారు.

**డైట్‌లో ఏముంటుంది? ...** మధ్యధరా సముద్ర తీర ప్రాంతాల నుంచి ఈ డైట్ కాన్సెప్ట్ వెలుగుచూసింది. మధ్యధరా ప్రాంతాల్లో ఎక్కువగా నట్స్ పండిస్తారు. వీటిని ఎక్కువగా తినడం వల్లే ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండటమేగాక వారి జీవనకాలం ఎక్కువగా ఉంటోందని పరిశోదనలో తేలింది. 'మెడిటేరనియన్' డైట్ అనేది సాంప్రదాయక వంటకాలతో కూడుకుని ఉంటుంది. ఇందులో ఎక్కవగా సీఫుడ్ అంటే చేపల వంటివి.తాజా ఉత్పత్తులు, తృణధాన్యలతో పాటు తాజా కూరగాయలు. పండ్లు ఉంటాయి. ఈ డైట్ భాగంగా ప్రతీ రోజూ కూరగాయలు. పండ్లు, తృణధాన్యాలు తీసుకోవాలి. వారాంతంలో మాత్రమే నాన్‌వెజ్ (చేపలు, కోడి మాంసం, గుడ్లు) తీసుకోవాలి. డెయిరీ ఉత్పత్తులను తగ్గించాలి. రెడ్‌మీట్, చక్కెర విషయంలో కాస్త జాగ్రత్తగా



ఉండాలి. ఈ డైట్ తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్లు. ఫైబర్ సరైన మోతాదులో లభిస్తాయి. మొక్క ఆధారిత (కూరగాయలు) ఆహారంలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కవగా ఉంటుంది కాబట్టి పలు కేన్సర్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ డైట్‌ను ఫాలో అవ్వడం వల్ల గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండొచ్చంటున్నారు పరిశోధకులు. ❑

# ఓపిక తగ్గుతోంటే..



వాతావరణ మార్పులు ఒక కారణమైతే.. వేళకి తినకపోవడం, పనంటూ ఉరుకులు పరుగులు.. లాంటివన్నీ మనకు నీరసం తెప్పించేవే? అందుకే పని అలా పూర్తవ గానే ఒంట్లో సత్తువంతా ఆవిరై పోయినట్లుగా కూర్చుండి పోతాం. దీనికి చెక్ పెట్టాలంటే..

- ఇంట్లో వాళ్లకి బాగోకపోతే దగ్గరఉండి సపర్యలు చేస్తాం. మన విషయానికొచ్చేసరికి ఒక ట్యాబ్లెట్ వేసుకొని తిరిగి పనిలో పడతాం. తగినంత విశ్రాంతి లేకపోతే శరీరం మాత్రం ఎలా కోలుకుంటుంది? ఇలాంటప్పుడూ అన్నీ దగ్గరుండి చేయాలన్న తాపత్రయం వద్దు. ఇంకాస్త నీరసపడిపోతారు. చిన్నచిన్న పనులు వరకూ సరే! మిగతావి ఇంట్లోవాళ్లకి అప్పజెప్పండి.
- పిల్లలు మిగిల్చారనో, అప్పటికప్పుడు ఆకలికి చెక్ చెపొప్పచ్చని చల్లగా మారినవి. టీ బిస్కెట్లను తీసుంటున్నారా? ఇవి నీరసాన్ని పెంచేవే. సమయం లేదనుకున్నప్పుడు పల్లీలు. నట్స్, పండ్లు వంటివి తీసుకోండి. వృథా అవుతాయని మీ పొట్టలో మాత్రం వేయొద్దు.
- రోజూ మీ ఆహారంలో పప్పుధాన్యాలు, గింజలను తప్పనిసరి చేసుకోండి. తగినంత ప్రొటీన్ అందితేనే శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. తేలికపాటి వ్యాయామాల్నీ దినచర్యలో తప్పక భాగం చేసుకోవాలి. విటమిన్ ఇ కణాలపై ఒత్తిడి కలగకుండా చూసుకుంటుంది. ఇది ఎక్కువగా ఉండే గుమ్మడి విత్తనాలు. బాదం వంటివాటిని ఎక్కువగా తినాలి.
- చివరగా.. పనంతా పూర్తయ్యాక తప్పదు కాబట్టి నిద్ర ఆన్నట్లుగా కాక ఒక సమయాన్ని నిర్దేశించుకోండి. పని పూర్తయినా కాకపోయినా ఆ సమయానికి పడుకునేలా చూసుకోండి. నిద్రలేమి కూడా వీరసానికి కారణమే. సమయం ఉంటే పగలైనా చిన్న కునుకు తీయండి. దీంతోపాటు తగినంత నీరూ తీసుకుంటే నీరసానికి చెక్ పెట్టేయడం సులువే. ❑

# పనీర్ గ్రేవీ

**కావలసినవి:** పనీర్- రెండొందల గ్రా. ఉల్లిపాయలు, టమాటాలు-నాలుగు చొప్పునఅల్లం, వెల్లుల్లి ముద్ద -చెంచావేరుశనగలు-మూడు చెంచాలు(వేయించి పొడి చేయాలి)పచ్చిమిర్చి ముక్కలు-చెంచాజీలకర్ర, ధనియాలపొడి- చెంచా చొప్పున కొబ్బరిపాలు-కప్పు ఉప్పు, కారం- రుచికితగినంత పసుపు-చిటికెడునూనె-మూడు చెంచాలుకొత్తిమీర తరుగు-కొద్దిగా



**తయారుచేసే విధానం:** రెండు ఉల్లిపాయల్ని తరిగి మిక్సీలో మెత్తగా చేయాలి. మిగతా రెండింటినీ సన్నగా తరగాలి. టమాటాలను కడిగి ప్యూరీ తయారుచేయాలి. ఇప్పుడు మందపాటి అడుగున్న పాత్రలో నీళ్ల పోసి పొయ్యిమీద పెట్టాలి. అందులో ఉప్పు, పనీర్‌ముక్కలు వేసి ఉడికించాలి. చల్లారాక నీళ్ల వంపి పక్కనపెట్టాలి. బాణలిలో నూనె వేడిచేసి జీలకర్ర ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. ఆ తరువాత ఉల్లిపాయ, అల్లంవెల్లుల్లి మిశ్రమం చేర్చాలి. రెండు నిమిషాలయ్యాక టమాట గుజ్జు కలపాలి. నూనె పైకి తేలాక ధనియాలపొడి, శనగపొడి, కొబ్బరిపాలు, పచ్చిమిర్చి ముక్కలు, అరకప్పు నీళ్ల వేసి మూతపెట్టాలి. గ్రేవీ తయారయ్యాక ఉడికించిన పనీర్ ముక్కలు వేయాలి. ఐదునిమషాలయ్యాక కొత్తిమీర చల్లి దించేస్తే సరిపోతుంది. ❑

# మల్టీ స్పెషాలిటీ కుక్కర్



మల్టీ-ఫంక్షనల్ మేకర్స్ ఇప్పుదుర సర్వసాధారణం. వినియోగించడమూ తెలిసే! అలాంటి ఈ పరికరం కుకర్‌లానే కాదు.. స్టీమర్‌గానూ పని చేస్తుంది. పైగా ఎక్కువ మోతాదులో వండిపెట్టగలదు. ఇందులో రకరకాల రైస్ ఐటమ్స్‌తో పాటు.. సూప్స్, చికెన్ క్రేస్, మటన్ కుర్మా ఇలా చాలానే చేసుకోవచ్చు. గుడ్లు, కూరగాయలు, కందెలు, దుంపలు వంటివీ ఉడికించుకోవచ్చు. ఇది సుమారుగా మూడు లీటర్ల సామర్థ్యంతో దాదాపు 5 కేజీలపైనే బియ్యాన్ని ఉడికించగలదు. ఈ కుకర్ ఆపరేటింగ్ ప్యానెల్‌తో లేటెస్ట్ మైక్రో స్విచ్ అమర్చి ఉండటంతో కుకింగ్ చాలా ఈజీ. వంట పూర్తయిన తర్వాత 6 గంటల పాటు వేడిగా ఉంచే.. ఆటోమేటిక్ వార్నింగ్ ఆప్షన్ ఉంటుంది. ❑

emtpy file:Layout 1 6/11/23 7:15 AM Page 1



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పాతపట్నం, నవంబర్ 4 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము దాలమ్మ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఆమె నివాసం పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న సిరిపురం తేజేశ్వరరావు తక్షణమే ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులను పరామర్శించారు. తక్షణ సాయం కింది బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తులు పక్కనే ఉన్న కొళాయి నీటితో మంటలు ఆర్పి వేశారని స్థానికులు సిరిపురం తేజేశ్వరరావుతో చెప్పారు. ఇంట్లోని బట్టలు, బియ్యం, వంట సామాగ్రి, విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయని బాధితులు వాపోయారు. ఈ సందర్భంగా సరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా అనేక సమస్యలున్నాయని, వాటిల్లో అగ్నిమాపక కేంద్రం ఒకటని పేర్కొన్నారు. అగ్నిమాపక కేంద్రం సాధన కోసం తన వంతుగా పోరాడుతానని పేర్కొన్నారు. సంఘటనా స్థలంలో సర్పంచ్ యవ్వారి ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నందిగామ సింహాద్రి, తెప్ప శ్యామ్ వార్డు మెంబర్, పిట్ట సవరయ్య, పైల భాస్కరరావు, పడాల తిరుపతిరావు, గ్రామస్తులు ఉన్నారు.

## మండలస్థాయి ఆటల పోటీలకు ఆహ్వానం

సంతబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో జిల్లా పాఠశాలల క్రీడా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 తేదీల్లో బాల బాలికలకు సీనియర్స్ జూనియర్స్ విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు సంతబొమ్మాళి మండల క్రీడా సమన్వయకర్త పంగ తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7న బాలురకు, 8న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు జోనల్ స్థాయి పోటీలకు అర్హత పొందుతారన్నారు. హెచ్ఎంలు, పీఈటీలు విద్యార్థులను ప్రోత్సహించి క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.

## సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేయండి

### -ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, నవంబర్ 6 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక సాధికార విప్లవం నడుస్తుందని బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఏకమై సామాజిక సాధికార విజయ శంఖారావం పూరించారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడవ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు సామాజిక సాధికార యాత్ర ప్రారంభమవుతుందని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలు విజయవంతం చేయాలని స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వైఎస్సార్ విగ్రహం నుంచి ర్యాలీ ప్రారంభించి బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పిస్తారన్నారు. అనంతరం ఆముదాలవలస ప్రధాన రహదారి మీదుగా సభా ప్రాంగణానికి చేరుకుని అశేష జనవాహిని మధ్య మంత్రులు ఉపన్యాసిస్తారని ఆయన తెలియజేశారు. ఇంత వరకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో సామాజిక సాధికార ఆత్మ గౌరవ యాత్రలు సాగుతున్నాయన్నారు. మన జిల్లాలో ఆమదాలవలసలో మంగళవారం జరుగుతుందన్నారు. ఈ సామాజిక సాధికార యాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పెద్దఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తమ మద్ధతు తెలియజేయాలన్నారు. ఈ యాత్ర బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి యాత్ర అని తెలిపారు. గత ప్రభుత్వాలు అణగారిన వర్గాలను అణగదొక్కరన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక రాజ్యాధికారంలో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు ప్రభుత్వంలో భాగస్వాములు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల శ్యామలరావు, విజయ్, సనపల మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా చేపపిల్లల పంపిణీ

బూర్జ, నవంబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని గిరిజన గ్రామాల్లో ఉన్న చెరువుల్లో చేపపిల్లల పెంపకం కోసం ఉచితంగా గిరిజనులకు చేపపిల్లలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా సీతంపేట సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్ర సహాయ నిధులతో సమకూర్చిన చేప పిల్లలను వైకుంఠపురం పంచాయతీ పరిధిలో ఉన్న అల్లిపిల్లి గూడలో గిరిజనులకు అందజేశారు. వీటిని స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి సత్యన్నారాయణ చేతుల మీదుగా పెంపకం కోసం సోమవారం చెరువులో వేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఎపిడి రాధాకుమారి, ఎన్ఆర్ఈజీఎస్ ఎపిఓ రాజ్‌కుమార్, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్, ఐటిడిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై విద్యార్థులకు బస్సుల్లో అవగాహన



బూర్జ, నవంబర్ 6 ప్రభాతవార్త

విద్యార్థులు ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో ఓటు నమోదుపై విద్యార్థులకు బూర్జ తహశీల్దార్ సనపల రమణారావు సోమ వారం అవగాహన కల్పించారు. శ్రీకాకుళం, ఆముదాలవలస, పాలకొండ వంటి పట్టణ ప్రాం తాల్లో ఉన్న కళాశాలలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే విద్యార్థులతో తహశీల్దార్ మమేకమయ్యారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు నమోదు చేసుకుని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. మీ గ్రామాల్లో బి.ఎల్.ఓలను నియమించమని వారికి వయసు ధృవీకరణ సర్టిఫికేట్‌కు ఫోటో జత చేసి అందజేయాలన్నారు.

## జలుమూరులో బిఎల్ఓలు, బిఎల్ఎలతో సమీక్ష సమావేశం

జలుమూరు, నవంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో జాతీయ ఎన్నికల కమీషన్ ఆదేశాలు, సూచనలు మేరకు అర్హులందరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మార్వో బి.సత్యం, బిఎల్ఓలు, బిఎల్ఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నకిలీ ఓట్లుతోపాటు మరణించిన వారి ఓట్లు తొలగించాలన్నారు. కొత్తగా ఓటు కావాలన్నా, ఉన్న ఓట్లు తొలగించాలన్నా ముందు బిఎల్ఓల నుంచే ప్రతిపాదనలు రావాలని సూచించారు. తప్పులు లేని ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. ఓటు నమోదులో ఎంఎల్ఓలు ప్రత్యేక బాధ్యతను తీసుకోవాలన్నారు.

## ప్రభుత్వ భూమిని అమ్మకానికి చూపిన తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి

రాజాం, నవంబర్ 6 ప్రభాతవార్త



బూరాడ గ్రామంలో దళితవాడలో ఉన్న 67వ సర్వే నెంబరులో గల సుమారు 5 సెంట్లు ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తికి దారావత్తు చేస్తూ రేగిడి మండలం పూర్వపు తహశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని గ్రహించిన సమతా సైనిక దళ్ ఇన్‌చార్జ్ తేగల మోహనరావు, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికు సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారని తెలిపారు. తక్షణమే గ్రామంలో విచారణ జరిపి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## శోభనాపురంలో బ్రహ్మాస్త్రం తయారీ విధానంపై రైతులకు అవగాహన

కొత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త



కొత్తూరు మండలానికి చెందిన శోభనాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం వనరుల కేంద్రం (ఎన్‌పిఎం షాప్) వద్ద మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం బ్రహ్మాస్త్రం తయారీ విధానంపై పలువురు రైతులకు అవగాహన కల్పించారు. బ్రహ్మాస్త్రం తయారీకి అవసరమైన వేపాకులు 3 కేజీలు, బొప్పాయి ఆకులు 2 కేజీలు, ఉమ్మెత్త ఆకులు 2 కేజీలు, సీతాఫలం ఆకులు 2 కేజీలు, జామ ఆకులు 2 కేజీలు, ఆముదం ఆకులు తీసుకుని మెత్తగా రుబ్బి 15 లీటర్ల ఆవు మూత్రంలో వేసి 2 నుంచి 3 పొంగులు వచ్చే విధంగా బాగా మరిగించాలని రైతులకు సూచించారు. తర్వాత ఈ కషాయాన్ని 24 గంటలు చల్లారనివ్వాలన్నారు. అనంతరం ఒక ట్యాంక్ నీటిలో అరలీటర్ కషాయం కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కషాయం 6 నెలలు కాలం నిల్వ సామర్థ్యం కలిగి ఉంటుందని రైతులకు వివరించారు. అలాగే పంటలపై గొంగళి పురుగులు, పెద్దపై లార్వా పురుగుల నివారణ కోసం ఈ కషాయం వాడాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ వి.చిన్నమ్మి, గోవిందరావు, ఎఫ్ఎ భాస్కరరావు, ఐసిఆర్‌పిలు శ్రీనివాసరావు, సుధ, ఎన్‌పిఎం షాప్ యజమాని జీవమ్మ, రైతులు తదితరులు హాజరయ్యారు.

## మారుమూల గిరిజన పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



కొత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మారుమూల గిరిజన గ్రామమైన గొట్టిపల్లి పంచాయతీలో రాష్ట్ర తెదేపా కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో సోమవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులు తిరిగి ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని కలమట ప్రజలకు వివరించారు. అలాగే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మిని మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు యువతకు మహిళలకు ఇచ్చిన హామీలను ప్రతి వీధికి వెళ్లి హామీలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. తదుపరి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్యనేతలు, కొత్తూరు మండల క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, గ్రామస్తులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అపరాల పంటపై అవగాహన



కొత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని పారాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ కుంచాల రత్నం ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ మాట్లాడుతూ ఖరీఫ్ పంట కోత అనంతరం అపరాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు అలాగే పప్పు ధాన్యాలు మొదలగు వాటిని సాగు చేయడం వల్ల భూమిలో కార్బన్ శాతం పెరుగుతుందని రైతులకు తెలియజేశారు. అనంతరం యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ రైతులకు ప్రతి రైతు తన పొలంలో పంట కోత అనంతరం పొలం ఖాళీగా ఉంచకుండా అన్ని రకాల విత్తనాలు సాగు చేయడం భూమి సారవంతంగా మారడంతో పాటు పశువుల దాణాగా కూడా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంచాల రత్నం మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ చిన్నమ్మి ఐసిఆర్‌పి భూదేవి, రమణమ్మ, శ్రీలత, ముఖలింగం, మాధవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారుల తీరుపై విరుచుకుపడ్డ సభ్యులు

సంతకవిటి, నవంబర్ 6 ప్రభాతవార్త

మడ్డువలస జలాశయం పథకం కింద పని చేస్తున్న ఇరిగేషన్ అధికారులు తీరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు విరుచుకుపడ్డారు. సోమవారం ఎంపీపీ సిరిపురం మంజు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారుల తీరుపై పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మడ్డువలస నారాయణపురం కుడి కాలువ పరిధిలో పని చేస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతుల పంట పొలాలకు సక్రమంగా నీరు అందడం లేదని ఆ కారణంగా ఈ ఏడాది ఖరీఫ్ పంటలు పూర్తిగా పోయాయని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా మండలంలోని నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి సైతం ఎప్పుడు హాజరు కావడం లేదని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. నారాయణపురం కుడికాలువ పరిధిలో ఏఏ అధికారులు ఎవరు పని చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని సభ్యులు వాపోయారు. మడ్డవలస కాలువ ద్వారా సిరిపురం మండల కమిటీ అప్పలగ్రహారం బలరాంపేట, జిఎంపురం తదితర గ్రామాలకు చెందిన పంట పొలాలకు సాగునీరు అందక పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని ఆయా గ్రామాలకు చెందిన సభ్యులు విరుచుకుపడ్డారు. అలాగే గృహనిర్మాణ శాఖ పనితీరుపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. లోపాలు జరుగుతున్నట్లు పలువురు ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురం జగన్మోహన్‌రావు మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ అధికారులు తీరుపై సభ్యులు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. పలు శాఖల పనితీరుపై ఎమ్మెల్యే కంబాల జోగులు సమక్షంలో తూతూ మంత్రంగా చర్చ జరిపి సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రవికుమార్, తహశీల్దార్ రాజారావు, ఆర్‌డబ్ల్యూసీ జేఈఈ సంతోష్‌కుమార్, ఎపిఎం సీతారాం, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ

సంతకవిటి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది. దివ్యాంగుల పట్ల ప్రజలు చిన్నచూపు చూడవద్దని స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు మంజూరు చేసిన ట్రైసైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు పట్ల అందరూ సోదర భావంతో మంచి మనసుతో మెలగాలని వారికి అన్ని విధాల వికలాంగులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయని అన్నారు.

## తక్కువ పెట్టుబడి అధిక లాభం

సారవకోట, నవంబర్ 6 ప్రభాతవార్త

కూరగాయల సాగుపై దృష్టి సారించి తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి కెసిహెచ్ వెంకటరావు తొగిరి గ్రామంలో సోమవారం ఏటిఎం మోడల్ 0.10 సెంట్లు విస్తీర్ణంలో వి.ప్రకాష్ కూరగాయలు పండించే విధానాన్ని సూచించారు. అధికంగా లాభాలు పొందుటకు ఈ మోడల్ ఉపయోగించాలని డిజైన్ చేసి విత్తనాలు నాటే విధానాన్ని చూపించారు. ముల్లంగి, బీట్‌రూట్, క్యారెట్, చిక్కుడు, బీర, తోటకూర, గోంగూర, పాలకూర, మెంతుకూర మొదలైన ఎపిఎన్ఎఫ్‌సి అంగిరి ఐసిఆర్‌పి పి.మోహనరావు బుడితి క్లస్టర్ సహాయకులు డివిజన్ మాస్టర్ శిక్షణ సహాయకులు టి.రమణ సిబ్బంది పాల్గొని రైతులకు విధానాన్ని ప్రదర్శించారు. రైతు శాస్త్రవేత్తలు బి.ఈశ్వరమ్మ, ఎం.రోహిణీలు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

25 Glorious years

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే

కోటబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబునాయుడు తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యమని మండలం దంత గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త చల్ల సింహాచలం అన్నారు. సోమవారం ఆ గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గూర్చి ఇంటింటికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అర్హత కలిగిన ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 20లక్షల మంది యువతకు ఉపాధి, నెలకు 3వేలు అర్హత కలిగిన వారికి నిరుద్యోగ భృతి, ప్రతిరైతుకు ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సహాయం తదితర సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అనంతరం ప్రమాణపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు నక్క కృష్ణారావు, సిమ్మ వెంకటరావు, వెలమల రాము, కింజరాపు చిన్నారావు, చింతు రమణారావు తదితరులు ఉండగా కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, ఎం.రామ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు కోరాడ గోవిందరావు, అచ్చయ్యరెడ్డి తదితరులు కార్యక్రమం నిర్వహించగా కొత్తపేటలో మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, మక్క సూరి, ఆర్.బాబూరావు, ధర్మాన నాగరాజు, కింజరాపు యువసేన సభ్యులు కార్యక్రమంలో పాల్గొనగా హరిశ్చంద్రపురంలో హనుమంతు అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అలాగే కిష్టిపురం, రేగులపాడు, నీలంపేట, మంచాలపేట తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.



## అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

కోటబొమ్మాళి, నవంబర్ 6 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనల మేరకు ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డిలు అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర సోమవారంతో ఆరేళ్లు పూర్తయినందున స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద నున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా సచివాలయ వ్యవస్థ తీసుకు వచ్చి ప్రజలకు సేవలు మరింత చేరువ చేశారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర రంగాలకు పెద్దపీట వేసి వినూత్న మార్పులు తీసుకు రావడం జరిగిందన్నారు. పల్లె ముందుకే నాణ్యమైన వైద్యం నాడునేడు కార్యక్రమం ద్వారా విద్యావ్యవస్థలో నూతన మార్పులు తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణ రావు, మండల విప్, బొడ్డు అప్పన్న, కాళ్ల సంజీవరావు, బలగ సూర్యారావు, దుబ్బ సింహాచలం, ఇర్రి చిరంజీవి, దండాసి సింహాచలం, బోయిన కృష్ణారావు, దుర్గారావు, పాల్గొన్నవారిలో ఉన్నారు.

## గూనభద్ర ఆర్అండ్ఆర్ పాఠశాల సిబ్బంది పనితీరు భేష్

కొత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త



మండలంలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖాధికారులు 1 మరియు 2 ఆధ్వర్యంలో సోమవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ప్రధానంగా పాఠశాలలో విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తున్నారని ఇరువురు ఎంఈఓలు ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం. ముఖ్యంగా ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులు మంచి నైపుణ్యాలను కలిగి ఉన్నారని పాఠశాల సిబ్బందికి కితాబిచ్చారు. పాఠశాలలో కూడా టిఎల్ఎం చాలా ఆకట్టుకునే విధంగా ఉందన్నారు. పాధ్యాయులందరూ మంచి బోధన నైపుణ్యాలను కలిగి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు. తనిఖీలో పాఠశాల ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే పాఠశాల రికార్డ్స్ అన్నీ తనిఖీ చేయడం జరిగింది. పుస్తక నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. పాఠశాల తనిఖీలో మండల విద్యాశాఖాధికారులు గోవింద్, శ్రీనివాసరావు, ఫ్యానెల్ టీం గోవింద్, సిఆర్ఎంటిలు సంతోషి, రామారావు, సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్రకు 6 సంవత్సరాలు

టెక్కలి, నవంబర్ 6 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి నేటికి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసిన టెక్కలి నియోజకవర్గ నాయకులు.నందిగాం మండలంలో కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో, టెక్కలి మండలంలో సంపతిరావు రాఘవరావు ఆధ్వర్యంలో, కోటబొమ్మాళిలో పిఎసిఎస్ చైర్మన్ బాడాన మురళి ఆధ్వర్యంలో, సంతబొమ్మాళి మండలంలో ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా నియోజకవర్గానికి చెందిన నందిగాం మండలం జెడ్పీటీసీ సభ్యులు పేరాడ భార్గవి, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి, టెక్కలి పిఎసిఎస్ అధ్యక్షులు సత్తారు సత్యం, నందిగాం పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి గోవింద్, నందిగాం ఎంపీపీ నడుపూరి శ్రీరామ్మూర్తి, సంతబొమ్మాళి ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, టెక్కలి ఎంపీపీ ప్రతినిధి అట్ల రాహుల్‌కుమార్, టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది హరి, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు ఫల్గుణ, కోటబొమ్మాళి జెసిఎస్ కన్వీనర్ నాగు, సంతబొమ్మాళి జెసిఎస్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, తదితరులు ఆయా మండలాల్లో పాల్గొనడం జరిగింది. వీరితో పాటు టెక్కలి నియోజకవర్గంలో నాలుగు మండలాల నాయకులు, మండలస్థాయి నాయకులు పార్టీ శ్రేణులు, పార్టీ వివిధ హోదాల్లో గల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పరామర్శ

పాతపట్నం, నవంబర్ 6 ప్రభాతవార్త



మండలం తీమర గ్రామంలో ఇటీవల లండ అప్పలనాయుడు, షన్ముఖరావు తల్లి అమ్మన్న స్వర్గస్తులైనందున వారి కుటుంబ సభ్యులను, గంగుపేటలో ఇటీవల మరణించిన గంగు వైకుంఠ రావు కుటుంబ సభ్యులను, అతని సోదరుడు న్యాయవాది కామేశ్వరరావును పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు సలాన మోహనరావు.

## దళితులపై అనేక కోణాల్లో దాడులు జరుపుతున్నారు

టెక్కలి, నవంబర్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు దళితులపై జరుగుతున్న అన్యాయాలపై మరియు 2019లో దళితుల ఓట్లుతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక కోణాల్లో దాడులు జరుపుతున్నారు. ప్రభుత్వం నేరస్తులను ప్రోత్సహిస్తుంది. దళిత మహిళలపై అత్యాచారాలు హత్యలు ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నిస్తే వారికి శిరోముండనం, ప్రశ్నిస్తే పోలీస్ కేసులు, లాకప్‌డెత్‌లు. ఈ రాష్ట్రంలో దళిత హక్కులకు భంగం కలిగిస్తూ ఆర్థిక మూలాలపై దెబ్బతీస్తూ నిరంకుశ పరిపాలన సాగిస్తూ 70 సంవత్సరాల వెనకటి రోజులకు నడుస్తుంది ఈ ప్రభుత్వం. కనుక టెక్కలి నియోజకవర్గం దళితుల తరపున అంబేద్కర్ జంక్షన్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తదుపరి టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్‌కుమార్‌కు దళితులపై జరిగిన అన్యాయాలపై వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్ట పురుషోత్తం, రాష్ట్ర ఎస్సీన సెల్ కార్యదర్శి బసవల అప్పలస్వామి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి రెయ్యి ప్రీతీష్చ oద్ర, టెక్కలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పేర మురళి, కోళ్ల లవకుమార్, కోళ్ల కామేష్, పోలాకి షన్ముఖరావు, దల్లి ప్రసాద్‌రెడ్డి, బుడంకాయల అభిలాష్, దాసరి వాసు, లైశెట్టి దుర్గారావు, నర్సింగమూర్తి, టెక్కలి నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# బంగ్లాదేశ్ చేతిలో చిత్తుగా ఓడిన లంక

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఇటీవల ఇండియాతో తలపడి చిత్తుగా ఓడిన లంక బంగ్లాతో జరిగిన మ్యాచ్‌లో కూడా పరాజయం పాలైంది. బాంగ్లాదేవ్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. లంక నిర్దేశించిన 280 పరుగుల లక్ష్యాన్ని బంగ్లా ఏడు వికెట్లు కోల్పోయి మరో తొమ్మిది ఓవర్లు మిగిలి ఉండగానే ఛేదించింది. బంగ్లాదేశ్‌కు ఏడు వికెట్లతో 282 పరుగులు చేయగా, శ్రీలంక 10 వికెట్లతో 279 పరుగులు చేసింది. ఢిల్లీ వేదికగా బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా సోమవారం 38వ లీగ్ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత శ్రీలంక బ్యాటింగ్ చేసింది. అయితే లంక నిర్దేశించిన లక్ష్యానినఇంకా తొమ్మిది ఓవర్లు మిగిలి ఉండగానే బంగ్లాదేశ విజయం కైవసం చేసుకుంది. ఆ జట్టులో నజ్ముల్ హోసెస్ శాంతో 101 బంతుల్లో 90, 12 ఫోర్లు చేసి తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. సారధి షకిబ్ అల్ హసన్ 65 బంతుల్లో 90, 12 ఫోర్లు, 2 సిక్సర్లతో ధాటిగా ఆడి బంగ్లాకు ఎట్టకేలకు ఈ టోర్నీలో రెండో విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. లక్ష్య సాధణలో బంగ్లాదేశ్ మధుశంక వేసిన మూడో ఓవర్లోనే ఓపెనర్ తాంజిద్ హసన్ (9) వికెట్‌ను కోల్పోయింది. 22 బంతుల్లో రెండు భారీ సిక్సర్లు, రెండు సిక్సర్ల సాయంతో 23 పరుగులు చేసిన లిటన్ దాస్ కూగ మధుశంక వేసిన ఏడో ఓవర్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. 41 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన బంగ్లాదేశ్‌ను కెప్టెన్ షకిబ్, శాంతోలు ఆదుకున్నారు. 49 బంతుల్లో శాంతో అర్ధ సెంచరీ పూర్తవగా, షకిబ్ 47 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. రజిత వేసిన 30వ ఓవర్లో 6, 4, 4 బాది 80లోకి వచ్చాడు. కానీ మాథ్యూస్ వేసిన 32వ ఓవర్లో షకిబ్ అసలంకకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. మాథ్యూస్ తన మరుసటి ఓవర్లో శాంతోను కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. మహ్మాదుల్లా (22) ఉన్నతంత సేపూ మెరుపులు మెరిపించాడు. చమీర వేసిన 37వ ఓవర్లో మూడు ఫోర్లన కొట్టిన అతడు తీక్షణ వేసిన 39వ ఓవర్లో మూడో బంతికి బౌల్డ్ అయ్యాడు. ఆఖర్లో తౌహిద్ హృదయ్ 15 నాటౌట్‌తో లాంఛనాన్ని పూర్తి చేశాడు. కాగా తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన లంక తొలి ఓవర్లలోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ కుశాల్‌పెరీరా (4)ను షోరిపుల్ ఇస్లాం ఔట్ చేసి లంకకు తొలి షాకిచ్చాడు. రెండో వికెట్‌కు నిస్సంక, కెప్టెన్ కుశాల్‌మెండిస్ (19)తో కలిసి 61 పరుగులు జోడించాడు. కానీ ఆరు పరుగుల వ్యవధిలో లంక రెండు వికెట్లు కోల్పోయింది. మెండిస్‌ను షకిబ్ ఔట్ చేయగా, నిస్సంకను తాంజిబ్ హసన్ సకిబ్ బౌల్డ్ చేశాడు. అనంతరం సమరవిక్రమ, అసలంకలు కలిసి నాలుగో వికెట్‌కు 63 పరుగులు జోడించారు. లంక మిడిలార్డర్ బ్యాటర్ చరిత్ అసలంక సెంచరీతో పాటు, సుదీర సమరవిక్రమ, ఓపెనర్ పతుమ్ నిస్సంక రాణించడంతో బాంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక పోరాడే లక్ష్యాన్ని నిలిపింది. అసలంక 105 బంతుల్లో 108, 6 ఫోర్లు, 5 సిక్సర్లను చేసి సెంచరీతో మెరిశాడు. అసలంకతో పాటు, సుదీర సమరవిక్రమ 42 బంతుల్లో 41, 4 ఫోర్లు, ఓపెనర్ పతుమ్ నిస్సంక 36 బంతుల్లో 41, 8 ఫోర్లు చేసి రాణించడంతో లంకేయులు 49.3 ఓవర్లలో 279 పరుగులకు ఆలౌట్ అయి ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే లక్ష్యాన్ని నిలిపారు. సమరవిక్రమను 25వ ఓవర్లో రెండో బంతికి షకిబ్ ఔట్ చేశాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోయినా అసలంక ధనంజయ డిసిల్వ 36 బంతుల్లో 34, 4 ఫోర్లు, 1 సిక్సర్‌తో కలిసి లంక ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 78 పరుగులు జత చేశారు. ధనంజయ నిష్క్రమించాక వచ్చిన మహేశ్ తీక్షణ 31 బంతుల్లో 22, 3 ఫోర్లుతో ఎక్కువసేపు క్రీజులో నిలవ లేదు. అసలంక షోరిపుల్ ఇస్లాం వేసిన 48వ ఓవర్లో 5వ బంతికి 2 పరుగులు తీసి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తాంజిమ్ వేసిన మరుసటి ఓవర్లో అసలంక ఓ భారీ సిక్సర్ బాదినా నాలుగో బంతికి భారీ షాట్ కొట్టబోయి లిటన్ దాస్ చేతికి చిక్కాడు.

# వాణిజ్యం

# ఉద్యోగాల తొలగింపును రద్దు చేసిన 'జీఎం'

**ముంబై, నవంబరు 6:** అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ భయాలు, అనిశ్చితి వాతావరణంలో కంపెనీలు తమ ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ముఖ్యంగా ఉద్యోగుల జీత భత్యాలు కంపెనీలకు భారంగా మారుతున్నాయి. ఫలితంగా ఉద్యోగాలు తొలగిస్తున్నాయి. కానీ అందుకు భిన్నంగా జనరల్ మోటార్స్ సంస్థ 1245 ఉద్యోగాల తొలగింపును రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. బ్రెజిల్ దేశంలోని సావో పాలో రాష్ట్రంలో ఉన్న సావో జోస్ డోస్ క్యాంపస్, సావో కేటానో డో సుల్, మోగి దాస్ క్రూజెస్ లోని ఫ్యాక్టరీలో జనరల్ మోటార్స్ 1,245 ఉద్యోగుల తొలగింపును రద్దు చేయనున్నట్లు అక్కడి కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న యూనియన్ ఇటీవల తెలిపింది. ముందుగా కంపెనీ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే అందుకు విరుద్ధంగా కార్మికులు బ్రెజిలియన్ లేబర్ కోర్టును ఆశ్రయించారు. దాంతో ఉద్యోగుల తొలింపును కొనసాగించడానికి అనుమతి కోసం సంస్థ కూడా కోర్టుకెళ్లింది. ఇరుపక్షాల వాదనలు విచారించిన కోర్టు, కంపెనీ అభ్యర్థనను తిరస్కరించింది. దాంతో మరుసటి రోజు జనరల్ మోటార్స్ ఈ ప్రకటన చేసింది. జనరల్ మోటార్స్ అమెరికాకు చెందిన వాహన తయారీ సంస్థ. కంపెనీ ప్రధాన కార్యాలయం అమెరికాలోని మిచిగాన్‌లో ఉంది. జనరల్ మోటార్స్ చెవ్రొలెట్, జిఎంసి, కాడిలాక్, బ్యూక్‌తో సహా పలు ప్రసిద్ధ ఆటోమొబైల్ బ్రాండ్‌లను తయారు చేస్తుంది. 2022 నాటికి జనరల్ మోటార్స్‌లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,67,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2016లో కంపెనీ ఉద్యోగులు 2,25,000 మంది ఉండేవారు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఇటీవలి భారీ దిద్దుబాటు నుంచి మార్కెట్లు క్రమంగా పుంజుకుంటున్నాయని నిపుణులు తెలిపారు. మరోవైపు వడ్డీరేట్ల పెంపు నిలిపివేత, సానుకూల కార్పొరేట్ ఫలితాలు మార్కెట్ల సెంటిమెంట్‌ను పెంచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల ఫలితాలూ మార్కెట్లకు కలిసొచ్చాయి. ఉదయం సెన్సెక్స 64,835.23 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభం కాగా, ఇంట్రాడేలో 64,992.54 పాయింట్ల వద్ద గరిష్టాన్ని, 64,617.48 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 594.91 పాయింట్లు పెరిగి 64,958.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 181.15 పాయింట్లు పెరిగి 19.411.75 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.21 వద్ద నిలిచింది.



ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేషనరీ ఉత్పత్తుల సంస్థ సెల్లో వరల్డ్ షేర్లు సోమవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర రూ.648తో పోలిస్తే 28 శాతం లాభంతో రూ.831 వద్ద షేరు లిస్ట్ అయింది. చివరికి 22.18 శాతం లాభంతో రూ.791.70 వద్ద నిలిచింది. సెప్టెంబరు త్రైమాసికంలో బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఏకీకృత నికర లాభం 56శాతం తగ్గి రూ.27 కోట్లకు చేరింది. నికర విక్రయాలు 3.76శాతం తగ్గి రూ.1,107 కోట్లకు చేరాయి. కంపెనీ షేరు విలువ 1.84 శాతం పెరిగి రూ.1,062 పాయింట్ల వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎక్సైడ్ ఇండస్ట్రీస్ పన్నుల తర్వాత లాభం 12.11 శాతం పెరిగి రూ.270 కోట్లకుచేరింది. కార్యకలాపాల ఆదాయం రూ.3,841 కోట్ల నుంచి రూ.4,371 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు సోమవారం 5.04 శాతం పెరిగి రూ.269 వద్ద నిలిచింది.

# 'అలాస్కా'తో ఎయిరిండియా డీల్



**ముంబై, నవంబరు 6:** దేశీయ దిగ్గజం 'టాటా' యాజమాన్యంలోని 'ఎయిరిండియా' 'అలాస్కా ఎయిర్‌లైన్స్'తె ఇంటర్‌లైన్ భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఎయిరిండియా న్యూయార్క్ జెఎఫ్‌కె, నెవార్క్-న్యూజెర్సీ, వాషింగ్టన్ డిసి, చికాగో, శాన్ ఫ్రాన్సిస్కో, వాంకోవర్ గేట్‌వేల నుంచి అమెరికా, మెక్సికో, కెనడాలోని 32 గమ్యస్థానాలకు చేరుకోవడానికి సిద్ధమైంది. ద్వైపాక్షిక ఇంటర్‌లైనింగ్ ద్వారా రెండు విమానయాన సంస్థలు ఒక నెట్‌వర్క్‌లో టిక్కెట్‌లను విక్రయించనున్నాయి. అంతేకాకుండా రెండు ఎయిర్‌లైన్స్ స్పెషల్ ప్రోరేట్ ఒప్పందాన్ని కూడా నమోదు చేసుకోవడం వల్ల అలస్కాఎయిర్‌లైన్స్ కవర్ చేసే మార్గాలలో ఎయిరిండియాను అనుమతిస్తుందని ఎయిర్‌లైన్ ప్రతినిధి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎయిరిండియా చీఫ్ కమర్షియల్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ 'నిపున్ అగర్వాల్' మాట్లాడుతూ, అలాస్కా ఎయిర్‌తో ఏర్పరచుకున్న ఒప్పందం అమెరికా, కెనడాలో విస్తృతసేవలను అందించడానికి మాత్రమే కాకుండా నెట్‌వర్క్ విస్తరణకు అనుకూలంగా ఉంటుందని వెల్లడించారు.

# రివర్స్‌గేర్‌లో వాహన విక్రయాలు: ఫాడా

**న్యూఢిల్లీ, నవంబరు 6:** అక్టోబరు నెలలో వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన తగ్గాయి. క్రితం యేడాది ఇదే నెలలో 22,95,099 యూనిట్లు అమ్ముడుపోగా, ఈ సారి ఈ సంఖ్య 7.73శాతం తగ్గి 21,17,596 యూనిట్లుగా నమోదయ్యాయి. ద్విచక్ర వాహన విక్రయాల్లో తగ్గుదల వల్లే మొత్తం అమ్మకాలపై ప్రభావం చూపినట్లు 'ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య (ఫాడా)' వెల్లడించింది. ద్విచక్ర వాహన విక్రయాలు అక్టోబర్‌లో యేడాది క్రితంతో పోలిస్తే 17,25,043 యూనిట్ల నుంచి 12.60 శాతం తగ్గి 15,07,0756 యూనిట్లకు చేరాయి. ప్రయాణికుల వాహన విక్రయాల్లో 1.35 శాతం తగ్గుదల నమోదైంది. క్రితం యేడాది 3,58,884 యూనిట్ల విక్రయాలు జరగ్గా ఈ సారి ఆ సంఖ్య 3,53,990 యూనిట్లుగా నమోదయ్యాయి. త్రిచక్ర వాహన విక్ర యాలు మాత్రం అక్టోబరు నెలలో వార్షిక ప్రాతిపదికన 45.63 శాతం పెరిగి 1,04,711 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల రిటైల్ విక్రయాలు కూడా 6.15 శాతం పెరిగి 58,823 యూనిట్ల నుంచి 62,440 యూనిట్లకు ఎగబాకాయి. వాణిజ్య వాహన రిటైల్ విక్రయాలు అక్టోబరు యూనిట్ల నుంచి 10.26 శాతం పెరిగి 88,699 యూనిట్లకు చేరాయి. మరోవపు నవరాత్రి సమయంలో రిటైల్ విక్రయాల్లో 18శాతం వృద్ధి నమోదైనట్లు ఫాడా తెలిపింది. ఒకర్క ట్రాక్టర్లు మినహా అన్ని వాహన విభాగాల్లో విక్రయాలు పుంజుకున్నాయని పేర్కొంది. నవరాత్రి సమయంలో ద్విచక్ర వాహన విక్రయాల్లో 22శాతం, త్రిచక్ర విక్రయాల్లో 43శాతం, ప్యాసెంజర్ వాహన విక్రయాల్లో 7శాతం వృద్ధి నమోదైనట్లు వెల్లడించింది.



# ప్రొటీయన్ ఈగవ్ టెక్ ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఇ-గవర్నెన్స్ సేవలు అందించే 'ప్రొటీయన్ ఈగవ్ టెక్నాలజీ' ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. ఈ నెల 8వ తేదీ వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు., రూ.490 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఈ కంపెనీ ఐపిఒకి వచ్చింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.143 కోట్లు సమీకరించింది. ఈ ఐపిఒలో ఒక్కో షేరు ధర శ్రేణిని రూ.752-792గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 18 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఈ లెక్కన గరిష్ట ధర వద్ద రూ.14,256 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ప్రొటీయన్ ఈగవ్ పబ్లిక్‌ఇష్యూలో ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. పూర్తిగా 'ఆఫర్ ఫర్ సేల్' ప్రాతిపదికన జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఐపిఒ ద్వారా సమకూరిన నిధులు, షేర్లను విక్రయించనున్న ప్రమోటర్లు, వాటాదారులకు చెందనున్నాయి. మొత్తం 61.91 లక్షల ఈక్విటీ షేర్లను ఒఎఫ్‌ఎస్‌ద్వారా విక్రయిస్తున్నారు. తొలుత 1.28 కోట్ల షేర్లు విక్రయించాలనుకున్నారు. కానీ తర్వాత ప్రణాళికల్లో మార్పులు చేశారు. కంపెనీలో అర్హత గల ఉద్యోగుల కోసం 1.5 లక్షల షేర్లను ప్రత్యేకంగా రిజర్వ్ చేశారు. వారికి ఒక్కోషేరుపై రూ.75 డిస్కౌంట్ లభించనుంది. అలాగే 'క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూష నల్ ఇన్వెస్టర్ల' కోసం గరిష్టంగా 50శాతం, రిటైల్‌ఇన్వెస్టర్లకు 35శాతం, నాన్ ఇన్‌స్టిట్యూష నల్ ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించా రు. ప్రొటీయన్ ఈగవ్ టెక్నాలజీస్ భారత్‌లోని కీలక ఐటి ఆధారిత సొల్యూషన్ కంపెనీలలోఒకటి. ఇది క్లిష్టమైన గ్రీన్‌ఫీల్డ్ టెక్నాలజీ సొల్యూషన్‌లను రూపొందించడం,అభివృద్ధి చేయడం, అమలుచేయడంలో నిమగ్నమై ఉంది. ఈ కంపెనీ ప్రభుత్వ సమన్వయంతో పనిచేస్తోంది. డిజిటల్ పబ్లిక్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రూపొందించడంలో, వినూత్న పౌర-కేంద్రీకృత ఇ-గవర్నెన్స్ పరాష్కారాలను అభివృద్ధి చేయడంలో ఈ కంపెనీకి విస్తృతమైన అనుభవం ఉంది. 1995లో డిపాజిటరీ ప్రారంభమైన ఈ కంపెనీ, భారత్ కేపిటల్‌మార్కెట్ అభివృద్ధికి కీలకజాతీయ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఈక్విరస్ కేపిటల్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, నొమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇ సూచీల్లో ఈషేర్లు ఈ నెల17న లిస్టకానున్నాయి.




# విల్మర్‌తో జాయింట్ వెంచర్‌కు అదానీ గుడ్‌బై!

**న్యూఢిల్లీ, నవంబరు 6:** సింగపూర్‌కు చెందిన 'విల్మర్ ఇంటర్నేషనల్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన జాయింట్ వెంచర్ నుంచి నిష్క్రమించే యోచనలో అదానీ గ్రూప్ ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు తమ వాటాను విక్రయించేందుకు అపలు అంతర్జాతీయ స్థాయి ఎఫ్ఎంసిజి కంపెనీలతో అదానీ గ్రూప్ చర్చలు జరుతున్నట్లు తెలిసింది. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న విల్మర్ ఇంటర్నేషనల్‌తో కలిసి అదానీ గ్రూప్ 'అదానీ విల్మర్ లిమిటెడ్' పేరిట జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. దీంట్లో ఇరు సంస్థకు 43.97 శాతం వాటాలున్నాయి. తమ వాటాల విక్రయం వల్ల 2.5-3 బిలియన్ డాలర్లు సమీకరించాలని అదానీగ్రూప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. ఈ నెలాఖరు వరకు ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. పోర్టుల నుంచి ఇంధనం వరకు వివిధ రంగాల్లోకి అదానీ గ్రూప్ విస్తరించి ఉన్న విషయం విదితమే. అయితే ఎఫ్ఎంసిజి నుంచి వైదొలగి కేవలం ఇన్‌ఫ్రా వంటి కీలక రంగాలపై దృష్టి కేంద్రీకరించే యోచనలో అదానీ గ్రూప్‌ఉన్నట్లు తెలిసింది. అదానీ విల్మర్ నుంచి నిష్క్రమించడం వల్ల వచ్చే నిధులను ఈ గ్రూప్ ఇతర వ్యాపారాల్లో ఇన్వెస్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. భారత వంట నూనెల మార్కెట్‌లో అదానీ విల్మర్‌కు గణనీయ వాటా ఉన్న విషయం విదితమే. ఫార్చ్యూన్‌బ్రాండ్ పేరిట వంట నూనెలు సహా ప్యాకేజ్డ్ వంట సరకులను ఈ కంపెనీ విక్రయిస్తోంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ రూ.55,262 కోట్ల ఆదాయంపై రూ.607 కోట్ల నికరలాభాలను నమోదుచేసింది. అదానీ విల్మర్ షేరు విలువ సోమవారం 0.98శాతం నష్టపోయి రూ.314.30 వద్ద కొనసాగించింది.






SIVA SANKAR MOTORS: Vizag: 9619337539
TRISTAR AUTO AGENCIES: Vizag: 7506025013, Anakapalle, Gajuwaka: 8291095621.
JASPER INDUSTRIES: Maddilapalem: 8879155906, Madhurawada: 9167365769.
Service: Industrial Estate, Marripalem
Terms and conditions apply. *Benefits up to differs from model to model and is inclusive of consumer offer, offer valid till 30 NOV'23, exchange bonus and maximum corporate offer. ^Warranty cover for 3 years/ 1 Lakh km, whichever ends earlier. Images and illustrations are indicative and for information purposes only. All features/specifications are not available in all variants and may vary for different variants. Specifications/features are subject to change without prior information. Colours may vary due to printing limitations. Local taxes and octroi extra. *Lower EMI would only be if existing car is traded for new car and is the value given by our channel partner if agreed by the customer is used as a downpayment for new car purchase, thereby reducing the loan amount and hence EMI. *Fair Value is a value as determined by our channel partner through a free & fair assessment of existing car given for evaluation. The price offered is dependent on multiple factors such as condition of existing car, age, mileage, color, market dynamics, statutory taxes etc. | Punch Pure Petrol ex showroom New Delhi. 12041810

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.